ఆదివారం
గత వారం జిల్లాలో బిజినెస్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM


9-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 309, పేజీలు : 10+4 వెల : 6.50



ప్రజల ఆశీర్వాదంతోనే అద్భుతాలు: ప్రధాని మోడీ 2లో

ఎనిమిదో గ్రామాన్ని దత్తత తీసుకొన్న పిఎం 5లో


# మెరిసిన 'కమలం'



| గుజరాత్ (మొత్తం: 182) | |
|---|---|
| బిజెపి | 156 |
| కాంగ్రెస్ | 17 |
| ఆప్ | 5 |
| ఇతరులు | 4 |

## గుజరాత్‌లో వరుసగా ఏడోసారి అధికారం

తాజా ఎన్నికల్లో మరింత బలం పెరిగిన బిజెపి

**17 స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్**

5 సీట్లతో ఖాతా తెరిచిన ఆప్

**గాంధీనగర్, డిసెంబర్ 8:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో కమలనాథులు విజయఢంకా మ్రోగించారు. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా ఏడో సారి విజయం సాధించడం ద్వారా రికార్డు సృష్టించారు. గుజరాత్ అసెంబ్లీలో అత్యధిక స్థానాల్లో గెలుపొందడం ద్వారా 37 ఏళ్ల మరో రికార్డును బద్దలుకొట్టారు. తాజా ఎన్నికల్లో మొత్తం 182 స్థానాలకు 156 సీట్లు కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారు. గతంలో కాంగ్రెస్ 1985లో అప్పటి ఆ పార్టీ నేత మాధవ్‌సిన్హ్ సోలంకీ ≫2

# విరిసిన 'హస్తం'



గురువారం సిమ్లాలో కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు

| హిమాచల్ ప్రదేశ్ (మొత్తం: 68) | |
|---|---|
| కాంగ్రెస్ | 40 |
| బిజెపి | 25 |
| ఆప్ | 0 |
| ఇతరులు | 3 |

## హిమాచల్‌లో ఈ సారి కాంగ్రెస్ వైపు ఓటర్లు మొగ్గు

సగంపైగా సీట్లతో అధికారం 'హస్త'గతం

**పార్టీని ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన రాహుల్**

**సిమ్లా, డిసెంబర్ 8:** ఐదేళ్లకోసారి హిమాచల్‌ప్రదేశ్ ఓటర్లు మార్పు కోరుకుంటారన్న సంప్రదాయం మరోసారి నిజమైంది. అక్కడ అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా హిమాచల్ ఓటర్లు తీర్పు ఇచ్చారు. మొత్తం 68 స్థానాలున్న అసెంబ్లీలో 40 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ ఆ రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టనుంది. 25 స్థానాల్లో బిజెపిగెలుపొందింది. ఆప్ అక్కడ ఖాతా తెరవ ≫2

## గుజరాత్‌లో బిజెపికి 52.5%

హిమాచల్‌లో కాంగ్రెస్‌కు 43.90 % ఓట్లు 2లో

## మెయిన్‌పురి ఉప ఎన్నికలో డింపుల్ గెలుపు 5లో

టిఆర్ఎస్ టు బిఆర్ఎస్



# ఇక బిఆర్ఎస్

**టిఆర్ఎస్ పేరు మార్పును ఆమోదించిన కేంద్ర ఎన్నికల సంఘం**

సిఎం కెసిఆర్‌కు ఇసి నుంచి అందిన లేఖ

నేటి మధ్యాహ్నం 1.20కి బిఆర్ఎస్ ఆవిర్భావం

కొత్త పతాకం ఆవిష్కరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించాలన్న తెలంగాణ సిఎం కెసిఆర్ కార్యాచరణలో తొలి అడుగు పడింది. టిఆర్ఎస్ పేరు మార్పునకు కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పేరు భారత్ రాష్ట్ర సమితి పార్టీగా మారింది. తెలంగాణ పరిధి నుంచి జాతీయ పార్టీగా రూపాంతరం చెందింది. ఉద్యమ పార్టీ నుంచి ప్రాంతీయ పార్టీ అధినేతగా మొదలైన కెసిఆర్ ప్రస్థానం జాతీయ పార్టీ అధ్యక్షుడి స్థాయికి చేరారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరును భారత రాష్ట్ర సమితిగా మార్పునకు ఆమోదిస్తూ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు గురువారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం అధికారికంగా లేఖ రాసింది.దీంతో ≫2

## రామచంద్ర భారతికి బెయిల్..

# రిమాండ్‌కు నందకుమార్

విడుదల కాగానే చంచల్‌గూడ జైలు వద్ద అదుపులోకి

పోలీసుల విచారణ అనంతరం నాంపల్లి కోర్టుకు తరలింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఓ కేసులో రామచంద్ర భారతికి నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.10వేల నగదుచొప్పున రెండు పూచీకత్తులను సమర్పించాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. నందకుమార్‌కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. దీంతో నందకుమార్‌ను చంచల్‌గూడ జైలుకు పోలీసులు తరలించారు. ≫2






గురువారం హైదరాబాద్‌లో బిజెపి నాయకుల సంబురాలు



గురువారం గాంధీనగర్‌లో విజయానంతరం గుజరాత్ సిఎం భూపేంద్ర పటేల్ తదితరులు

# మెరిసిన 'కమలం'

≫ నేతృత్వంలో 149 సీట్లతో విజయం సాధించడం ఓ రికార్డు. కాగా, ఇప్పుడా రికార్డును బిజెపి బ్రేక్ చేసింది. తాజా ఎన్నికల్లో కాంగ్రెస్ 17 స్థానాలకే పరిమితం కాగా, 5 సీట్లు సాధించిన ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్‌లో కొత్తగా ఖాతా తెరిచినట్టయింది. మరో నాలుగు స్థానాల్లో స్వతంత్రులు గెలుపొందారు. గుజరాత్‌లో గత ఆరు ఎన్నికల్లోనూ బిజెపి వరుస విజయాలు సాధిస్తూ వచ్చింది. 1995లో తొలిసారి గుజరాత్‌లో 121 సీట్లు గెలుచుకొని బిజెపి అధికారం చేపట్టింది. 2001 అక్టోబర్‌లో గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ మొదటిసారి అధికారం చేపట్టారు. ఆ తర్వాత 2002లో జరిగిన ఎన్నికల్లో 127 స్థానాలతో తిరిగి అధికారం నిలబెట్టుకున్నారు. ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలోనూ విజయం సాధిస్తూ..తాను ప్రధాని పదవి చేపట్టే వరకూ ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగారు.

తాజా ఎన్నికల్లో 156 స్థానాలను గెలుచుకున్న బిజెపి రెండు రికార్డులను సాధించింది. అందులో మొదటి రికార్డు అత్యధిక స్థానాల్లో విజయం సాధించి అధికారం చేపట్టడం. కాగా, రెండో రికార్డు ..ఏడుసార్లు వరుసగా అధికారాన్ని కైవసం చేసుకోవడం. వరుసగా ఏడుసార్లు ఓ రాష్ట్రంలో అధికారం చేపట్టిన రెండోపార్టీగా బిజెపి రికార్డు సృష్టించింది. గతంలో ఈ రికార్డు పశ్చిమబెంగాల్‌లో సిపిఐ(ఎం) పేరుతో నమోదైంది. 1977 నుంచి 2011 వరకు 34 ఏళ్లపాటు బెంగాల్‌ను సిపిఐ(ఎం) పాలించింది.

**మోడీ ఇమేజ్‌తో..**

ప్రధాని నరేంద్రమోడీకి జాతీయంగానేగాక, అంతర్జాతీయంగానూ ఉన్న ఇమేజ్ ఈసారి ఎన్నికల్లో బిజెపి అత్యధిక స్థానాలు గెలవడానికి కారణమైందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌ను కోలుకోకుండా చేయడంలో మోడీ అనుసరించిన వ్యూహం ఫలించిందని విశ్లేషకులు చెబుతున్నారు. 2014లో ప్రధాని పదవిని చేపట్టడం ద్వారా తాను జాతీయ రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ తన సొంత రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నది అందరూ అంగీకరించేదే. అయితే, 2017 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురైంది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ 77 సీట్లలో గెలుపొందగా, బిజెపి 99 సీట్లు గెలుచుకొని మెజార్టీ మార్క్‌కన్నా కొన్ని సీట్లు మాత్రమే అధికంగా సాధించి అధికారం నిలబెట్టుకుంది. ఆ సమయంలో పటీదార్ల రిజర్వేషన్ ఉద్యమం కారణంగా ఆ వర్గానికి చెందినవారు బిజెపికి దూరం కావడమే కారణమని గ్రహించారు. దాంతో, ఆ వర్గానికి చెందిన భూపేంద్ర పాటిల్‌కు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టడం ద్వారా తిరిగి వారిని తమవైపు ఆకర్షించగలిగారు. అంతేగాక, పటీదార్ ఉద్యమానికి నాయకత్వం వహించిన హార్దిక్ పటేల్‌ను కాంగ్రెస్ నుంచి తమవైపు లాక్కున్నారు. హార్దిక్ ఈ ఎన్నికల్లో బిజెపి తరఫున పోటీ చేసి గెలుపొందారు కూడా.. మరోవైపు తానే అంతా అన్నట్టుగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ చురుగ్గా పాల్గొన్నారు. దాదాపు 20 రోజులపాటు అక్కడే మకాం వేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కేంద్రంలో అధికారం చేపట్టిన తర్వాత ప్రధాని మోడీ తన సొంత రాష్ట్రానికి అధికంగా పెట్టుబడులు వచ్చేలా పక్షపాత ధోరణితో వ్యవహరించారన్న విమర్శలు కూడా ప్రాంతీయ పార్టీల నుంచి వచ్చాయి. వాస్తవాలు చూసినా ఆ విమర్శలు నిజమనిపించేలా ఉండటం గమనార్హం. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన తర్వాత విద్యుత్, పెట్రోకెమికల్, డిజిటల్ సాంకేతికత, తదితర రంగాల్లో రూ.లక్షల కోట్ల పెట్టుబడులు గుజరాత్‌కు వెళ్లాయి. ఒక్క రిలయన్స్ సంస్థే దాదాపు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు ఆ సంస్థ అధినేత ముకేశ్ అంబానీ ఇటీవల చెప్పడం ఓ ఉదాహరణ. రూ.22 వేల కోట్ల పెట్టుబడులతో సైన్యానికి ఎయిర్‌క్రాఫ్ట్‌లు తయారు చేసే ప్రాజెక్ట్ కోసం గుజరాత్ ప్రభుత్వంతో టాటా ఎయిర్‌బస్ ఇటీవల ఓ ఒప్పందం చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఢిల్లీ..ముంబయి ఎక్స్‌ప్రెస్ హైవేను అహ్మదాబాద్, వడోదర, సూరత్ మీదుగా నిర్మిస్తున్నారు. రూ.98 వేల కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఢిల్లీ నుంచి ముంబయికి 12 గంటల్లోనే ప్రయాణించే వెసులుబాటు ఉంటుంది.

## గుజరాత్‌లో 11 లేదా 12న కొలువుదీరనున్న కొత్త ప్రభుత్వం

**గాంధీనగర్, డిసెంబరు8:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో భారతీయ జనతాపార్టీ చారిత్రాత్మక విజయాన్ని అందుకునే దిశగా సాగుతోంది. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ చూడని ఫలితాలను సాధించబోతోంది. మొత్తం 182 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో 150కి పైగా నియోజకవర్గాల్లో విజయం సాధించనుందని ఫలితాల ట్రెండ్స్ చెబుతున్నాయి. గతంలో 2002లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 127 స్థానాలను గెలుచుకుంది. ఇప్పటివరకు ఇదే రికార్డు. తాజా ఎన్నికల్లో ఆ రికార్డు చెరిగిపోతుందని ఎన్నికల విశ్లేషకులు చెబుతున్నారు. మొత్తం 182 స్థానాలున్న గుజరాత్ అసెంబ్లీలో 92 స్థానాల్లో గెలుపొందిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. ప్రస్తుతం బిజెపి 97 స్థానాల్లో విజయకేతనం ఎగరవేసింది. మరో 58 చోట్ల పార్టీ అభ్యర్థులు ముందంజలో కొనసాగుతున్నారు. కాగా, రాష్ట్రంలో ఈ నెల 11 లేదా 12 కొత్త ప్రభుత్వం కొలువుదీరనుందని సమాచారం. ఈ రెండు తేదీల్లో ఏదో ఒక రోజు ముఖ్యమంత్రిగా భూపేంద్ర పటేల్ ప్రమాణ స్వీకారం చేస్తారని బిజెపి వర్గాలు తెలిపాయి. మరోవైపు, ఈ నెల 15న ప్రధాని నరేంద్రమోడ ఈ రాష్ట్రంలో పర్యటించనున్నారు. అయినప్పటికీ ప్రధాని పర్యటనకు ముందే ప్రభుత్వం ఏర్పాటవుతుందని బిజెపి వర్గాలు తెలిపాయి.

```
SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:08/12/22

DAY - SINGAM SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 435726
2nd Prize Rs.7000/- 32183
3rd Prize Rs.3500/-
01619 20864 21868 28466 40751
41780 53245 53478 85441 90317
4th Prize Rs.200/-
0026 1904 2248 3564 3952 4353 5818
7085 9555 9957
5th Prize Rs.100/-
0226 0324 0934 3166 3642 3894 6115
7242 7653 8975
6th Prize Rs.50/-
0058 1642 3254 4419 5870 7572 8554
0085 1712 3337 4423 6041 7602 8957
0117 1764 3530 4427 6061 7761 9041
0274 1900 3583 4837 6093 7861 9290
0397 1948 3653 4921 6153 7976 9342
0457 2166 3711 4969 6450 7997 9468
0468 2171 3810 5008 6481 8006 9737
0495 2195 3811 5165 6528 8138 9799
0713 2398 4108 5194 6575 8181 9834
0835 2449 4120 5276 6644 8322 9956
0930 2524 4172 5461 6894 8346
1036 2528 4188 5491 7100 8371
1063 2598 4191 5648 7162 8393
1392 2768 4221 5728 7230 8505
1427 3236 4307 5744 7488 8540

DAY - KUIL SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 636752
2nd Prize Rs.7000/- 06909
3rd Prize Rs.3500/-
04055 06413 16243 41490 48234
69686 83771 85802 97176 98029
4th Prize Rs.200/-
0078 2018 2540 2716 4280 6439 7423
9386 9396 9487
5th Prize Rs.100/-
2820 5111 5598 5928 6549 6587 6652
6680 7932 9158
6th Prize Rs.50/-
0042 1131 2994 4667 6245 7913 9047
0075 1451 3192 4668 6312 8090 9151
0089 1637 3745 4789 6419 8274 9266
0141 1709 3884 4957 6424 8309 9548
0214 1925 3939 4999 6483 8311 9664
0296 2036 4037 5002 6938 8421 9712
0313 2097 4151 5447 7246 8424 9903
0318 2212 4163 5535 7314 8435 9939
0344 2379 4185 5602 7339 8610 9950
0385 2526 4225 5610 7364 8730 9984
0555 2582 4237 5739 7656 8806
0595 2743 4431 5796 7820 8816
0650 2799 4460 5880 7841 8906
0727 2884 4483 6030 7850 8993
1001 2935 4493 6113 7856 9033
```

```
ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:08/12/22

DAY - ROSA SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 914785
2nd Prize Rs.7000/- 26421
3rd Prize Rs.3500/-
01959 15707 19763 26375 32635
50563 51745 53216 72002 75660
4th Prize Rs.200/-
0886 1828 3072 4356 6578 8210 8262
8984 9489 9559
5th Prize Rs.100/-
0527 0817 0825 1392 2007 2898 3033
3726 4041 4343
6th Prize Rs.50/-
0243 1428 2859 4423 6255 7702 9181
0250 1493 2971 4454 6317 7994 9189
0487 1705 3188 4538 6321 8102 9268
0514 1786 3326 4934 6411 8317 9271
0550 1853 3472 5033 6683 8336 9426
0595 1976 3529 5179 6730 8352 9464
0635 2023 3535 5216 6746 8519 9530
0647 2225 3553 5385 6802 8532 9599
0814 2316 3625 5624 6905 8603 9696
0852 2378 3904 5776 6994 8731 9903
0878 2479 3906 5821 7297 8798
0931 2694 3968 5893 7306 8895
1195 2744 4082 6049 7470 8976
1222 2810 4338 6165 7534 8987
1257 2827 4347 6222 7564 9038

DAY - DEER SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 962319
2nd Prize Rs.7000/- 11223
3rd Prize Rs.3500/-
10822 11526 11796 38589 53551
54711 57121 60829 68878 94120
4th Prize Rs.200/-
0210 0869 1361 1710 2429 2814 2837
4577 6987 7843
5th Prize Rs.100/-
1240 1322 1854 2051 4470 4484 5208
6553 8149 9138
6th Prize Rs.50/-
0228 2023 3507 4561 6669 7987 9330
0274 2227 3756 4623 6942 8073 9482
0319 2367 3826 4796 7085 8152 9485
0442 2482 3842 5111 7113 8175 9603
0631 2629 3884 5181 7145 8206 9662
0746 2717 3901 5214 7167 8271 9697
0753 2870 4116 5496 7182 8446 9733
0854 2879 4117 5943 7201 8519 9793
0891 3124 4143 5964 7237 8562 9891
0948 3168 4146 5974 7293 8672 9925
1035 3193 4249 6078 7406 8764
1281 3230 4314 6102 7569 8792
1729 3364 4475 6253 7690 8984
1807 3440 4513 6393 7976 9137
2002 3467 4556 6569 7977 9265
```

```
THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:08/12/22

DAY - THANGAM SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 547638
2nd Prize Rs.7000/- 60307
3rd Prize Rs.3500/-
00137 09632 16507 23277 30905
45990 62554 69172 87124 91396
4th Prize Rs.200/-
0808 1200 1392 2099 2657 2666 2849
3549 4070 9596
5th Prize Rs.100/-
1219 2510 2780 4178 4642 4760 4774
5602 7132 7943
6th Prize Rs.50/-
0389 2023 2968 4385 5912 7229 8985
0468 2036 2997 4520 5933 7394 9677
0587 2201 3063 4654 6034 7479 9683
0588 2255 3178 4688 6083 7486 9707
0607 2294 3237 4777 6351 7642 9720
0615 2471 3278 4825 6479 7675 9754
0725 2535 3291 4950 6543 7817 9772
1021 2539 3350 5057 6744 7863 9887
1039 2550 3401 5100 6814 8042 9889
1100 2597 3536 5441 6878 8167 9924
1329 2659 3649 5541 6917 8436
1367 2684 3802 5669 7093 8474
1577 2726 3931 5790 7107 8611
1768 2854 4143 5792 7140 8720
1817 2946 4261 5906 7168 8974

DAY - VAIRAM SERIES  Dr No:23
1st Prize Rs.50000/- 169671
2nd Prize Rs.7000/- 39830
3rd Prize Rs.3500/-
03139 05443 08681 14855 20188
25344 28634 38269 41248 45664
4th Prize Rs.200/-
0405 2119 2212 3024 3569 3653 6733
7172 7359 7911
5th Prize Rs.100/-
0431 0593 1423 3255 4961 5288 6466
6985 9883 9956
6th Prize Rs.50/-
0153 1954 3007 4819 5646 7387 9450
0227 2089 3155 4822 5845 7474 9465
0261 2115 3199 4947 5893 7709 9485
0262 2121 3459 5024 6061 7817 9504
0296 2276 3472 5027 6103 7870 9669
0425 2360 3501 5148 6120 7996 9689
0531 2391 3541 5152 6197 8292 9801
0583 2448 3557 5155 6433 8530 9902
0865 2494 3972 5164 6518 8733 9928
0866 2540 4238 5224 6545 8754 9972
1542 2682 4411 5267 6619 8879
1629 2732 4440 5352 6887 8896
1718 2749 4606 5368 6951 9115
1719 2840 4686 5598 7275 9123
1930 2868 4795 5610 7308 9318
```

```
NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:08/12/22

DAY - NALLANERAM SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 429537
2nd Prize Rs.7000/- 75245
3rd Prize Rs.3500/-
06907 07773 33539 37639 39264
47769 55037 68817 75246 94948
4th Prize Rs.200/-
0265 0541 1578 1582 2975 3303 3462
6270 9176 9311
5th Prize Rs.100/-
0254 1674 1676 4143 4418 6540 7852
8763 9149 9407
6th Prize Rs.50/-
0110 1105 2215 4371 5907 7153 8688
0128 1116 2355 4417 5975 7387 9108
0182 1144 2865 4433 6262 7573 9137
0270 1243 3361 4617 6273 7787 9205
0315 1253 3404 5014 6308 7804 9273
0458 1343 3479 5036 6508 7835 9279
0476 1358 3536 5141 6552 7890 9581
0497 1429 3805 5151 6567 7986 9710
0513 1463 3843 5276 6784 8038 9732
0717 1535 4082 5309 6816 8126 9969
0824 1639 4109 5421 6849 8155
0935 1772 4153 5637 6932 8310
0959 1849 4218 5674 6934 8391
0999 1998 4279 5691 7043 8412
1003 2034 4343 5809 7118 8653

DAY - MANI SERIES  Dr No:23
1st Prize Rs.50000/- 154196
2nd Prize Rs.7000/- 69155
3rd Prize Rs.3500/-
02024 04046 18184 26738 36079
40632 55955 86477 96612 99315
4th Prize Rs.200/-
1019 1121 1188 2370 4392 6324 6476
6944 8139 9878
5th Prize Rs.100/-
0755 1107 5338 6781 7080 7621 7980
8152 8515 8887
6th Prize Rs.50/-
0176 2280 4253 5024 6719 8163 8800
0188 2291 4291 5277 6735 8167 8844
0269 2300 4309 5286 6760 8274 8928
0517 2383 4527 5315 6837 8298 9044
0599 2453 4590 5579 7040 8336 9143
0658 2649 4683 5622 7090 8352 9161
0884 3006 4693 5682 7179 8421 9205
1003 3069 4701 5771 7182 8490 9245
1045 3325 4756 5826 7258 8507 9741
1125 3814 4769 6051 7350 8512 9798
1605 3969 4794 6283 7385 8623
1717 3974 4803 6286 7828 8662
1878 3999 4806 6401 7899 8726
2046 4055 4957 6412 7969 8766
2114 4142 4990 6433 8013 8780
```

```
KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:08/12/22

DAY - KUMARAN SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 437240
2nd Prize Rs.7000/- 24993
3rd Prize Rs.3500/-
17176 19654 46013 51929 65681
71147 79543 85734 94589 98617
4th Prize Rs.200/-
0930 0943 1465 1502 4355 4548 6545
7437 9662 9842
5th Prize Rs.100/-
0560 1739 3350 3882 4142 4300 4862
7198 8094 8837
6th Prize Rs.50/-
0006 1782 3507 5065 6752 8318 9205
0035 1814 3563 5067 6940 8381 9224
0180 1882 3781 5294 6951 8399 9337
0253 1899 3798 5426 6976 8490 9387
0353 1924 3799 5655 7063 8493 9478
0601 2041 3826 5702 7139 8620 9584
0952 2756 3918 5711 7207 8759 9661
1037 2829 4089 5720 7233 8823 9710
1151 2896 4327 6142 7369 8836 9737
1308 3116 4363 6191 7557 8888 9748
1341 3356 4704 6264 7588 8951
1357 3363 4775 6389 7939 8973
1646 3380 4919 6644 8006 8985
1697 3428 5004 6667 8059 8990
1705 3506 5044 6684 8076 9118

DAY - VISHNU SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 746769
2nd Prize Rs.7000/- 82317
3rd Prize Rs.3500/-
18100 18173 29848 30751 32413
43552 51174 62617 71164 94466
4th Prize Rs.200/-
0640 0824 0898 3095 5803 6656 7601
8237 9866 9881
5th Prize Rs.100/-
0237 0439 2472 3248 3713 7111 7541
7543 8166 9751
6th Prize Rs.50/-
0078 0826 2639 4413 5986 7180 8669
0149 1025 2650 4532 6011 7215 8765
0186 1319 2719 4972 6149 7243 8869
0275 1468 2791 4984 6259 7247 8877
0279 1615 2924 5058 6343 7354 9282
0530 1675 3103 5109 6408 7468 9292
0584 1735 3370 5120 6452 7505 9637
0600 1821 3427 5250 6567 7555 9673
0636 1950 3663 5416 6596 7569 9686
0677 1981 3685 5564 6601 7628 9784
0684 2116 3867 5579 6738 7998
0728 2144 3979 5615 6742 8159
0735 2158 4082 5720 6964 8426
0754 2400 4098 5852 7004 8497
0787 2570 4164 5962 7116 8543
```

```
SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:08/12/22

SWARNALAXMI SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 952284
2nd Prize Rs.7000/- 63444
3rd Prize Rs.3500/-
17622 28217 39741 41440 52537
63110 74312 85662 96225 96725
4th Prize Rs.200/-
0096 2864 3859 4450 4784 5548 6455
7299 7639 8404
5th Prize Rs.100/-
0305 4750 5828 6121 6474 6675 6951
7651 8283 9030
6th Prize Rs.50/-
0138 1620 2576 4369 6074 7360 8693
0504 1692 2609 4761 6253 7365 8757
0626 1902 2653 5034 6418 7441 8886
0652 1947 2767 5102 6443 7533 9038
0874 1989 2833 5105 6459 7645 9153
1030 2038 2904 5237 6668 7673 9318
1032 2098 2907 5281 6700 7717 9481
1101 2159 3003 5343 6701 7758 9657
1115 2203 3289 5490 6829 8225 9965
1131 2259 3309 5575 6845 8258 9997
1183 2350 3436 5584 6895 8290
1292 2352 3693 5696 6918 8351
1412 2368 3986 5743 6943 8527
1436 2432 4142 5774 7251 8555
1617 2470 4203 5899 7342 8685

DAY - LION SERIES  Dr No:23
1st Prize Rs.50000/- 527749
2nd Prize Rs.7000/- 51981
3rd Prize Rs.3500/-
16415 27177 38533 49397 51431
62848 73110 73914 84337 95409
4th Prize Rs.200/-
0904 0936 1679 2076 2728 3488 4361
6769 7377 9044
5th Prize Rs.100/-
0725 2066 2299 2925 3730 4440 6103
7184 9275 9595
6th Prize Rs.50/-
0015 1575 3123 4000 5774 7369 9115
0211 1616 3147 4407 5878 7384 9116
0354 1620 3190 4527 5915 7549 9124
0366 1668 3600 4602 6286 7560 9388
0630 1673 3621 4755 6338 8011 9616
0693 1731 3636 4832 6429 8139 9725
0695 1757 3684 4883 6431 8161 9831
0740 1852 3703 4974 6553 8227 9938
1000 1985 3824 5004 6738 8688 9946
1002 2210 3874 5019 6869 8909 9953
1092 2460 3889 5196 6954 8959
1143 2530 3895 5423 6985 9010
1240 2903 3896 5483 7015 9015
1252 2906 3907 5650 7088 9110
1505 3077 3990 5678 7306 9113
```



గురువారం సిమ్లాలో కాంగ్రెస్ కార్యకర్తల సంబురాలు

# విరిసిన 'హస్తం'

≫ లేకపోయింది. ఇతరులు మూడు స్థానాల్లో గెలిచారు.

**హిమాచల్ ఓటర్లకు రాహుల్ కృతజ్ఞతలు**

తమ పార్టీకి మెజార్టీ సీట్లు కట్టబెట్టినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హిమాచల్‌ప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంకితభావంతో పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేశారని రాహుల్ కొనియాడారు. ప్రజలకు పార్టీ చేసిన వాగ్దానాలను త్వరలోనే నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. మరోవైపు గుజరాత్ ఫలితాలపైనా రాహుల్ స్పందించారు. ఆ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామన్నారు. పార్టీని పునర్వ్యవస్థీకరించేందుకు కృషి చేస్తామన్నారు.తమ పార్టీ ఓటమి పట్ల హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ స్పందించారు. ఈ ఎన్నికల్లో కేవలం ఒక్క శాతం కంటే తక్కువ ఓట్ల తేడాతో తాము అధికారానికి దూరమయ్యామని ఠాకూర్ అన్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ అతి తక్కువ ఓట్లతో విజయం సాధించిందన్నారు. ఏదేమైనా తాను ఎన్నికల ఫలితాలను గౌరవిస్తానన్నారు. కాంగ్రెస్ త్వరలో తమ ముఖ్యమంత్రిని ఎన్నుకొని రాష్ట్రాభివృద్ధికి పని చేస్తుందని ఆశిస్తున్నట్లు ఠాకూర్ పేర్కొన్నారు.

# ఇక బిఆర్‌ఎస్

≫ టిఆర్‌ఎస్ అధికారికంగా బిఆర్‌ఎస్‌గా మారినట్లయింది. టిఆర్‌ఎస్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చుతూ కెసిఆర్ అక్టోబర్‌లో దసరా పండుగ రోజున చేసిన తీర్మానాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజే కేంద్ర ఎన్నికల సంఘానికి టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మారుస్తూ చేసిన తీర్మాన ప్రతిని, ఇతర వివరాలను ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఆ పార్టీ నేతలు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్,మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి అందించారు. తర్వాత కేంద్ర ఈసీ టిఆర్‌ఎస్ స్థానంలో కొత్తగా బిఆర్‌ఎస్ పేరు ప్రతిపాదనలపై అభ్యంతరాలను స్వీకరించేందుకు సమయం విధించింది. కాగా, బిఆర్‌ఎస్ పార్టీ పేరు తనదేనంటూ ఓ యువకుడు ఎన్నికల సంఘానికి లేఖ రాసిన విషయం వెల్లడైంది. వరంగల్ జిల్లా నర్సింపేట నియోజకవర్గానికి చెందిన బానోతు ప్రేమ్‌గాంధీ అనే యువకుడు బిఆర్‌ఎస్ పేరును తనకే కేటాయించాలని కోరాడు. తాను బిఆర్‌ఎస్ పేరును కోరుతూ సెప్టెంబర్ 5నే దరఖాస్తు చేసుకున్నానని వెల్లడించాడు. మొదట వచ్చిన వారికి మొదట ప్రాతిపదికన తనకే కేటాయించాలని విజ్ఞప్తి చేశాడు. కెసిఆర్ దసరా (అక్టోబర్ 5) రోజు పార్టీ ప్రకటన చేసిన అధిరాలను కూడా ప్రేమ్‌గాంధీ ఈసీకి సమర్పించాడు. ఇలాంటి అభ్యంతరాలను ఇటీవలే పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 6వ తేదీతో ఆ ప్రక్రియను ముగించింది. తాజాగా గురువారం టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చుతూ అధికారికంగా క్లియరెన్స్ ఇచ్చేసింది.

ఈసీ అనుమతించిన నేపథ్యంలో డిసెంబర్ 9(శుక్రవారం) మధ్యాహ్నం 1.20 నిమిషాలకు దివ్య ముహూర్త సమయాన 'భారత రాష్ట్ర సమితి' ఆవిర్భావం కార్యక్రమం నిర్వహించాలని, అందుకు సంబంధించిన అధికారిక కార్యక్రమాలు ప్రారంభించాలని,టిఆర్‌ఎస్ అధినేత సిఎం కెసిఆర్ నిర్ణయించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటి గంట 20 నిమిషాలకు,తనకు అందిన అధికారిక లేఖకు సమాధానం(రిప్లై)గా సంతకం చేసి ఎన్నికల సంఘానికి అధికారికంగా పంపిస్తారు. అనంతరం కొత్త పార్టీ పతాకావిష్కరణ కార్యక్రమం ఉంటుంది. సిఎం కెసిఆర్ బిఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తారు. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్‌లో రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు,డిసిసిబి అధ్యక్షులు డీసీఎంఎస్ అధ్యక్షులతో పాటు పార్టీ ముఖ్యులు అందరూ శుక్రవారం మధ్యాహ్నంలోపు తెలంగాణ భవన్‌కు చేరుకోవాలని పార్టీ అధినేత సిఎం కెసిఆర్ ఆదేశించారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లిన రాజ్యసభ,లోక్‌సభ టిఆర్‌ఎస్ సభ్యులందరూ హైదరాబాద్‌కు వస్తున్నారు. జిల్లాల రైతు బంధు సమితి అధ్యక్షులను కూడా ఆహ్వానించారు.

# రిమాండ్‌కు నందకుమార్

≫ అంతకు ముందు... మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో నిందితులు రామచంద్రభారతి,నందకుమార్ గురువారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అలా విడుదల అయ్యారో లేదో జైలు బయటే ఇద్దరిని బంజారాహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదుల ఆధారంగా వారిద్దరిని మళ్లీ అదుపులోకి తీసుకున్నారు. నకిలీ ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ కేసులో రామచంద్ర భారతిని, చీటింగ్ కేసులో నందకుమార్‌ను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. రామచంద్ర భారతిపై 420, 468, 471 మోటార్ వెహికల్ చట్టం 42, ఇన్‌కమ్ టాక్స్ చట్టం,ఫేక్ పాన్‌కార్డు కలిగి ఉన్నారనే కేసులో అదుపులోకి తీసుకున్నారు. అలాగే నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబుకు చెందిన స్థలంపై ఎలాంటి హక్కు లేకున్నా నందకుమార్ సబ్‌లీజుతో బాంబే గార్మెంట్స్ పేరుతో స్టోర్స్ ఏర్పాటు చేశారు. రూ.13.50 లక్షలతో పాటు భారీగా పెట్టుబడి పెట్టి మోసపోయామంటూ మియాపూర్‌కు చెందిన బాధితులు గత నెల 15న బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.రామచంద్ర భారతితో పాటు నందకుమార్‌లను చంచల్‌గూడ జైలు వద్దే అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించి, ఈ ఇద్దరికి షౌకత్‌నగర్ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఇద్దరు నిందితులను పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు.

# సిట్ పిటిషన్‌పై వాడి వేడి ఇరు పక్షాల వాదనలు

### నేటికి విచారణను వాయిదా వేసిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్8:** మొయినాబాద్ ఫాంహౌస్ కేసులో సిట్ క్రిమినల్ రివజన్ పిటిషన్‌పై హైకోర్టులో గురువారంనాడు విచారణ సాగింది. ఏ4 బిఎల్ సంతోష్, ఏ5 తుషార్,ఏ6 జగ్గుస్వామి,ఏ7 శ్రీనివాస్‌లను ఎఫ్ఐఆర్ జాబితాలో చేరుస్తూ దాఖలైన మెమోను ఏసీబీ కోర్టు రిజక్ట్ చేయడంతో సిట్ హైకోర్టును ఆశ్రయించింది. ఏసీబీ కోర్టు తన పరిధి దాటి వ్యవహరించిందని అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ వాదనలు వినిపించారు. ఏసీబీ కోర్టు మెమో కొట్టి వేయడంతో హైకోర్టుకు వచ్చామని, మెమోను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఏసీబీ కోర్టు తీర్పుపైనే తాము హైకోర్టుకు వచ్చామని,ఇందులో ప్రతిపాదిత నిందితుల తరఫు వాదనలు వినాల్సిన అవసరం లేదని హైకోర్టుకు వివరించారు. సిట్ నమోదు చేసిన కేసులో తమ క్లయింట్స్ భాగస్వాములు కాబట్టి, తమ వాదనలు కూడా వినాలని ప్రతిపాదిత తరఫు నిందితుల న్యాయవాదులు హైకోర్టు సీనియర్ కౌన్సిల్ రాంచంద్రరావు,ఎల్.రవిచందర్‌లు హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. సిట్ తరఫు అడ్వకేట్ జనరల్ ఏసీబీ కోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను చదవి వినిపించారు. మెమో రిజక్ట్ తీర్పు కాపీ, క్వాష్ పిటీషన్‌కి రాసే తీర్పు కాపీలా ఉందని కోర్టుకు ఏజీ బిఎస్ ప్రసాద్ తెలిపారు. కేసులో ఏ7గా ఉన్న శ్రీనివాస్ తరఫు వాదనలు రాంచంద్రరావు వినిపించారు. సిట్ జారీ చేసిన 41ఏ సిఆర్‌పీసీ నోటీసుకు శ్రీనివాస్ ఇప్పటికే రెండు రోజులు సిట్ విచారణకు హాజరు అయ్యారని,అయినా సరే సిట్ పోలీసులు శ్రీనివాస్‌ను వేధిస్తున్నారని,అతడిని అక్రమంగా నిందితుల జాబితాలో చేర్చారని హైకోర్టు దృష్టికి రామచంద్రరావు తీసుకొచ్చారు. ప్రాథమిక దర్యాప్తు పూర్తి కాకుండానే ఏసీబీ కోర్టులో ఉద్దేశ పూర్వకంగా సిట్ అధికారులు మెమో దాఖలు చేసినట్లు కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో ఏ1 రామచంద్ర భారతి తరఫున హైకోర్టు సీనియర్ కౌన్సిల్ ఎల్.రవిచందర్ వాదనలు వినిపించారు. అవినీతి నిరోధక చట్టం 8 కింద కేసు పెట్టడం చట్ట విరుద్ధమని,మెయినాబాద్ పోలీసుల పరిధిలోని రాని సెక్షన్లను పేర్కొన్నట్లు కోర్టుకు తెలిపారు. అలాగే, రూ.100 కోట్లు డీల్ జరిగిందని ఆరోపిస్తున్నప్పుడు ఆ డబ్బును బహిర్గతం చేయాలి కదా? అని సిట్ తరఫు న్యాయవాదులను ప్రశ్నించారు. ఒక ఫోటో,వాట్సాప్ చాటింగ్‌లో పేర్లు ఉన్నంత మాత్రాన నిందితుల జాబితాలో పేర్లను ఎలా చేర్చుతారంటూ వాదనలు వినిపించారు. ఇప్పటికే ఆరెస్ట్ అయిన రామచంద్ర భారతి కోర్టు తీర్పుతో బెయిల్‌పై బయటకు వచ్చారని, అయినా ఆయనపై అక్రమ కేసులు బనాయించి... ఆరెస్ట్ చేశారని హైకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఫాంహౌస్‌లో కేసులో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డిపైనే ఎన్నికల ఉల్లంఘణ కేసులతో పాటు 80కి పైగా కేసులు ఉన్నాయని, ఆ డేటా తమ వద్ద ఉందని కోర్టుకు తెలిపారు. ప్రముఖులతో ఫోటోలు ఉన్నంత మాత్రాన వాళ్లందరికీ కేసులతో సంబంధం ఉండదని వాదించారు. తాను ఇటీవలే ఒక ఎమ్మెల్యే తరఫున కేసు వాదించానని, ఆ కేసు గెలవడంతో సదరు ఎమ్మెల్యే తనతో ఫోటో దిగారని, ఆ ఫోటోతో తనపై కూడా పీడీ యాక్ట్ నమోదు చేస్తారా? అని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు తీర్పును ఈనెల 9వ తేదీకి(శుక్రవారం నాటికి) వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

9-12-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తె జ్యేష్ఠ

పాడ్యమి ఉ.09-14; మృగశిర మ.01-34

వర్జ్యం రా.10-47 ల 2-32

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** స్త్రీలకు శుభ యోగం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. చిరు వ్యాపారులకు ఆశాజనకంగా ఉంటుంది.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. వ్యాపారులకు సామాన్యం.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు.

**కుంభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. సహోద్యోగులతో సఖ్యత ఏర్పడుతుంది.

**మీనం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## ప్రజల ఆశీర్వాదంతోనే అద్భుతాలు: మోడీ

**న్యూఢిల్లీ:** గుజరాత్ ప్రజలు బిజెపివైపే ఉన్నారని మరోసారి నిరూపించారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రజల ఆశీర్వాదం వల్లే మరోసారి గెలిచామన్నారు. అభివృద్ధి చెందిన భారత్ పట్ల ప్రజల బలమైన ఆకాంక్షను గుజరాత్ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని ప్రధాని అన్నారు. దేశం ముందు సవాల్ ఎదురైనప్పుడెల్లా ప్రజలు బిజెపిపైనే విశ్వాసముంచుతారన్న స్పష్టమైన సందేశాన్నిచ్చారని ప్రధాని అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్,బీహార్‌లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ పార్టీ గెలుపు భవిష్యత్ విజయాలకు సంకేతమన్నారు. ప్రజల ఆశీర్వాదం ఉంటే అద్భుతాలు జరుగుతాయన్నారు. ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ రీపోలింగ్ జరగలేదని ప్రధాని గుర్తు చేశారు. ఎన్నికల్లో భాగస్వాములైన కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. హిమాచల్‌లో ఒక్కశాతంకన్నా తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు. గతంలో ఇలాఎన్నడూ జరగలేదన్నారు. గుజరాత్‌లో రికార్డు స్థాయి విజయం సాధించిన నేపథ్యంలో ప్రధాని మోడీ గురువారం ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. పార్టీ నిర్వహించిన విజయోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఆయన పార్టీశ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని మోడీతోపాటు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షాలను పార్టీ కార్యకర్తలు భారీ పూలమాలలతో సత్కరించారు.

## గుజరాత్‌లో బిజెపికి 52.5%

### హిమాచల్‌లో కాంగ్రెస్‌కు 43.90 శాతం ఓట్లు

**న్యూఢిల్లీ:** రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు పూర్తిగా వెల్లడికావడంతో పార్టీలకు వచ్చిన ఓట్ల శాతంలో స్పష్టత వచ్చింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 182 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. అక్కడ బిజెపి 156 సీట్లలో, కాంగ్రెస్ 17 సీట్లలో, ఆమ్ ఆద్మీ పార్టీ 5 సీట్లలో గెలుపొందగా, ఇతరులు4సీట్లలో గెలుపొందారు. బిజెపికి 52.5%, కాంగ్రెస్‌కు 27.3%, ఆప్‌నకు 12.9 శాతం ఓట్లు పోలయ్యాయని కేంద్ర ఎన్నికల సంఘం తెలిపింది.

హిమాచల్‌ప్రదేశ్‌లో మొత్తం 68 స్థానాల ఫలితాలు వెల్లడయ్యాయి. ఇక్కడ కాంగ్రెస్ 40 స్థానాల్లో, బిజెపి 25 స్థానాల్లో, స్వతంత్రులు 3 స్థానాల్లో గెలుపొందారు.కాంగ్రెస్‌కు 43.90%, బిజెపికి 43%ఓట్లు పోలయ్యాయి. ఈ రాష్ట్రంలో ఆప్‌కు 1.10% ఓట్లు మాత్రమే పోలయ్యాయి.

# నరేంద్ర రికార్డును బ్రేక్ చేసిన భూపేంద్ర

## గుజరాత్ విజయంపై ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గుజరాత్‌లో భారీ మెజార్టీని తెచ్చిపెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఎంతో నమ్మకం విశ్వాసం ఉందని ప్రకటించారని ఆయన అన్నారు. ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గుజరాత్ ఎన్నికల విజయం సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. వరుసగా ఏడోసారి గుజరాత్‌లో విజయం సాధించడంపై తమ పార్టీ పట్ల, తమ పట్ల ప్రజలకున్న అచంచల విశ్వాసమేనని ఆయన అన్నారు. తాను ఎన్నికల ప్రచారంలోనే చెప్పినట్లు గుజరాత్ ప్రజలు బిజెపి రికార్డు బ్రేక్ చేసారని, 2002లో 127 సీట్లు సాధించామని అందుకు ధీటుగా ఇపుడు 156 స్థానాలు గెలిచి నాటి రికార్డును బ్రేక్ చేసామన్నారు. ఎన్నికల ప్రచారంలో తాను చెప్పినట్లుగా నరేంద్ర రికార్డును భూపేంద్ర బ్రేక్ చేసారని కొనియాడారు. ఇందుకోసం నరేంద్ర అవిశ్రాంతంగా పనిచేసి ప్రజల మనసులు గెలుచుకోగలిగారని అన్నారు. కేంద్రమంత్రి బిజెపి ముఖ్యవ్యూహకర్త అమిత్‌షా మాట్లాడుతూ భూపేంద్ర పటేల్ గుజరాత్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అన్నారు. సోమవారమే ఆయన పదవీప్రమాణం చేస్తారన్నారు.

# కరీంనగర్‌లో వివాహా కార్యక్రమానికి సిఎం కెసిఆర్ హాజరు

## ● ఘనస్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, అధికారులు



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్‌లో మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ కూతురు వివాహానికి సీఎం కేసిఆర్ హాజరయ్యారు. గురువారం ఎర్రవెల్లి అగ్రీకల్చర్ ఫామ్ హౌజ్ నుంచి హెలిక్యాప్టర్ ద్వారా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ హెలిప్యాడ్ వద్దకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ లు సంతోష్ కుమార్, కౌశిక్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఐజి నాగిరెడ్డి, సీపీ సత్యనారాయణలు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. సీఎం అక్కడినుంచి కరీంనగర్‌లోని వి-కన్వేన్షన్ బొమ్మకల్‌లో జరుగుతున్న మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటికి వెళ్లి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లాలో జరుగుతున్న రాజకీయా పరిణామాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి, కరీంనగర్ నుంచి హైదరాబాద్ ప్రగతిభవన్‌కు హెలిక్యాప్టర్ ద్వారా తిరుగు పయనమయ్యారు.

### కూతురు పెళ్లిలో సర్ధార్‌కు గిఫ్ట్ ఇచ్చిన సిఎం

కరీంనగర్ మాజీ మేయర్ సర్ధార్ రవీందర్‌సింగ్ కూతురు పెళ్లికి వచ్చిన, ముఖ్యమంత్రి కేసిఆర్ ఊహించని రీతిలో సర్ధార్‌కు గిఫ్ట్ ఇచ్చారు. రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ ఉద్యమంలో రవీందర్ సింగ్ కీలక పాత్ర పోషించారు. గతంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా రవీందర్ సింగ్ పని చేశారు. ప్రస్తుతం నగరపాలక సంస్థలో కార్పొరేటర్‌గా ఆయన కొనసాగుతున్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సర్ధార్ రవీందర్ సింగ్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# స్పెయిన్‌లో రెండు రైళ్లు ఢీ

## 155 మందికి గాయాలు

**మాడ్రిడ్, డిసెంబరు 8:** స్పెయిన్‌లో భారీ రైలు ప్రమాదం తప్పింది. బార్సిలోనా సమీపంలోని కేటలోనియా రైల్వే స్టేషన్‌లో ఆగి ఉన్న ప్రయాణికుల రైలును వెనకనుంచి వచ్చిన మరో రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో 155మంది గాయపడ్డారు. వారిలో 39మందికి తీవ్ర గాయాలు కాగా, ఆస్పత్రికి తరలించినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ప్రమాద సమయంలో రైలు వేగం తక్కువగా ఉండటంతో భారీ ప్రమాదం తప్పిందని అధికారులు పేర్కొన్నారు. ప్రమాదస్థలాన్ని పరిశీలించిన స్పెయిన్ రవాణాశాఖమంత్రి రాకెల్ సాంషెజ్..ఘటనపై పూర్తి దర్యాప్తునకు ఆదేశించారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం జరగకపోవడం ఉపశమనం కలిగించే విషయమని సాంషెజ్ అన్నారు. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా చర్యలు చేపడ్తామని హామీ ఇచ్చారు.

# రైల్వేల్లో భారీగా తగ్గిన డీజిల్ వాడకం

## గతేడాది 50 శాతం తగ్గింది : రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8 :** రైల్వే లైన్ల విద్యుదీకరణతో రైళ్లలో డీజిల్ వినియోగం భారీగా తగ్గుతోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2019..20తో పోలిస్తే 2020..21 ఆర్థిక సంవత్సరంలో 50 శాతంమేర డీజిల్ వినియోగం తగ్గినట్లు రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభకు ఇచ్చిన లిఃతపూర్వక సమాధానంలో ఆయన ఆ వివరాలను వెల్లడించారు. 2018..19లో రైల్వేల డీజిల్ వినియోగం 26,41,142 కిలోలీటర్లుండగా, అందుకోసం అయిన ఖర్చు రూ.18587.14 కోట్లు. 2019..20లో రైల్వేల డీజిల్ వినియోగం 10.44 శాతం తగ్గింది. ఆ ఏడాది అయిన ఖర్చు రూ.16377.60 కోట్లు. 2020..21లో రైల్వేల డీజిల్ వినియోగం 11,75,901 కిలోలీటర్లుండగా, అందుకోసం అయిన ఖర్చు రూ.11438.70 కోట్లు. అంతకుముందు ఏడాదికన్నా ఇది 50.29 శాతం తక్కువ అని కేంద్రమంత్రి పేర్కొన్నారు. విద్యుదీకరణ ప్రాజెక్టులు పూర్తి కావడమనేది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర మంత్రిత్వ శాఖల విభాగాలు ఇచ్చే అనుమతులపై ఆధారపడి ఉంటుందని కేంద్రమంత్రి వైష్ణవ్ తెలిపారు. అందువల్ల నిర్దిష్ట సమయంలో పూర్తి చేస్తామని రైల్వేశాఖ చెప్పడం సాధ్యం కాదని ఆయన పేర్కొన్నారు.

# జర్నలిస్టులు మానసిక ఒత్తిడికి లోనుకాకూడదు


**విజయవాడ,డిసంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** వృత్తిలోను వ్యూహాత్మకత, నిపుణ తను పాత్రికేయులు అలవర్చుకోవాలని పలు వక్తలు ఉద్బోధించారు. వత్తిడి లేకుండా వృత్తిని నిర్వహించాలన్నారు. వేగంగా సమాచారాన్ని తెలుసుకోవడం ఎంత ముఖ్య మో, అందుకు అనుగుణంగా మంచి ప్రణాళికతో అడుగులు వేయడం మంచి దన్నారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సి.రాఘవాచారి ఏపీ ప్రెస్ అకాడమీ ఆధ్వ ర్యంలో జర్నలిస్టుల్లో మానసిక వత్తిడిని తగ్గించే పరిష్కారాల మార్గాలపై పత్యేక అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయ నతో పాటుగా ప్రభుత్వ సలహాదారులు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. పాత్రికేయులకు పలు సూచనలు చేసారు. ప్రెస్ అకాడమీ ప్రధాన కార్యదర్శి కొల్లిపర బాలగంగాధర్ తిలక్ సభలో ప్రెస్ అకాడమీ ద్వారా పాత్రికేయులకు లభించే సదుపాయాలు, ఇతర అవకాశాలను వివరించారు. సభలో ప్రఖ్యాత మానసిక వైద్యనిపుణుడు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డి విలేకరులకు వత్తిడి నుంచి విముక్తి తదితరంశాలపై మార్గదర్శనం చేసారు. వర్తమాన వ్యవస్థలో మీడియా పాత్ర కీలకమైందన్నారు. ఎవ్వరు సమా చారాన్ని ముందు అందిస్తారనే పోటీ వాతావరణం ఉందన్నారు. నిజానికి చక్కటి అవగాహనతో వ్యవహరిస్తే ఈ సమస్య ఉండదన్నారు.




మానసిక వత్తిడి,పరిష్కారమార్గాలపై ప్రెస్ అకాడమీ నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న అకాడెమీ చైర్మన్ కొమ్మినేని

# బాబ్రీ మసీదు కూల్చివేత కేసులో సుప్రీంకోర్టుకు వెళ్తాం

## ● ఎఐఎంపిఎల్‌బి



**న్యూఢిల్లీ, డిసెంబరు 8 :** బాబ్రీ మసీదు కూల్చివేత నిందితులను నిర్దోషులుగా ప్రకటించిన సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని అఖిలభారత ముస్లిం పర్సనల్ లా బోర్డు(ఎఐఎంపిఎల్‌బి) ప్రకటించింది. 1992, డిసెంబర్‌లో బాబ్రీ మసీదును కూల్చివేసిన కేసులో 32మంది నిందితులను నిర్దోషులుగా పేర్కొంటూ సిబిఐ కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఎఐఎంపిఎల్‌బి వర్గాలు తెలిపాయి. బాబ్రీ మసీదు కేసులో బిజెపి అగ్రనేత, మాజీ ఉపప్రధాని ఎల్‌కె అద్వానీసహా 32మందిని నిర్దోషులుగా ప్రకటిస్తూ సిబిఐ న్యాయస్థానం 2020 సెప్టెంబర్ 21న తీర్పు వెల్లడించింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ అయోధ్యకు చెందిన హాజీ మెహబూబ్, సయ్యద్ అఖ్లాక్‌లు 2021 జనవరి 8న అలహాబాద్ హైకోర్టులో రివ్యూ పిటిషన్ వేశారు. అయితే, ఆ ఇద్దరూ బాధితులు కానందున సవాల్ చేసే హక్కు వారికి లేదని హైకోర్టు ఈ ఏడాది నవంబర్ 9న ఆ పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ నేపథ్యంలో సిబిఐ కోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ఎఐఎంపిఎల్‌బి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సయ్యద్ ఖురేషీ రసూల్ తెలిపారు.

# 18 డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** టీఎస్‌పీఎస్సీ మరో నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఖాళీగా ఉన్న 18 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు టిఎస్‌పీఎస్సీ ప్రకటించింది. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఈనెల 16 నుంచి జనవరి 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకు నేందుకు అవకాశం కల్పించారు. తదితర వివరాల కోసం వెబ్‌సైట్‌ను లాగిన్ అవ్వాలి. గ్రూప్-4 నోటిఫికేషన్((9,168 ఉద్యోగాలు), మెడికల్ ఎడ్యుకేషన్‌లో 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడగా, బుధవారం పాలిటెక్నిక్ కాలేజీల్లో 247 లెక్చరర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడిన విషయం తెలిసిందే. మరోవైపు రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రక్రియ కొనసాగుతోంది. ఈ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా గురువారం నుంచి తెలంగాణ వ్యాప్తంగా 11 కేంద్రాల్లో ఫిజికల్ ఈవెంట్స్ ప్రారంభమయ్యాయి.

## పోలీస్‌ల భర్తీకి ప్రారంభమైన పిఎంటి పరీక్షలు

తెలంగాణ పోలీసు విభాగంలో ఎస్ఐ, కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి మూడవ అంకం గురువారం నుంచి అయ్యాయి. నాలుగున్నర లక్షల మంది అభ్యర్థులు పాల్గొంటున్న ఈ పరీక్షలో ముందుగా పురుషులకు 1600 మీటర్లు, మహిళలకు 800 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి తదుపరి మూడు విభాగాల్లో క్రీడాంశాల పోటీలు వుంటాయి. 25 రోజుల పాటు జరగనున్న పిఎంటి, పిఈటి పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ, సంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్‌లలో ఆయా జిల్లాలు, కమిషనరేట్ల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం ఏడు గంటలకే తమకు కేటాయించిన ప్రాంతాలకు చేరుకున్నారు. పరుగు పందెంలో ఎక్కడా గోల్‌మాల్ జరగకుండా అన్ని జాగ్రత్తలు చేబట్టారు. పరుగు పందెం జరిగే ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఆయా జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు పరుగును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు తదుపరి జరిగే క్రీడాంశాల పోటీలకు అర్హత సాధిస్తారు. క్రీడాంశాల పోటీలలో మొదట అభ్యర్థుల ఎత్తును కొలుస్తారు. ఇందులో ఎవరైనా ఒక సెంటీమీటర్ ఎత్తు తక్కువగా వుంటే మరోసారి కొలిచే ఏర్పాటు వుంటుంది. అర్హత ప్రమాణాల ప్రకారం ఎత్తు కలిగిన అభ్యర్థులకు తదుపరి క్రీడాంశాల్లో భాగంగా లాంగ్ జంప్, షాట్ పుట్ పోటీలు నిర్వహిస్తారు.

# జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి

## ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్,డిసెంబర్ 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జగనన్న రాజ్యంతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమౌతుందని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి అన్నారు. గురువారం ఆయన శ్రీకాళహస్తి మండలంలోని మారుమూల గ్రామాలైన యార్లపూడి సచివాలయ పరిధిలోని యార్లపూడి, బత్తరపల్లి, రాజుగుంట, రేపల్లి పరిసరాల్లో విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం ప్రకటించిన 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాల్లో భాగంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆయనకు వైకాపా నాయకుడు రామచంద్రారెడ్డి భారీఎత్తున స్వాగతం ఏర్పాటు చేసారు. ఇంటింటి వద్ద మహిళలు హారతులిస్తూ స్వాగతం పలికారు. ప్రజలు పూల వర్షంతో ముంచెత్తారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని దీర్ఘ కాలం తెలుగుదేశం పార్టీ ఒకే కుటుంబం పరిపాలించింది. శ్రీకాళహస్తి మండలం అభివృద్ధిగురించి పట్టించు కున్నారా? అని ప్రశిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో వేలాది మందికి పక్కాగృ హాలు, సంక్షేమ పథకాలతో పాటు నిరుద్యోగులకు ఉపాధి కోసం పరిశ్రమలు, విద్యాసంస్థలు, విమా నాశ్రయం అభివృద్ధి, కేంద్ర విద్యాసంస్థలు వచ్చాయన్నారు. పరిశ్రమల స్థాపనతో మండలంలోని వేలాది మంది నిరోద్యోగులకు ఉద్యోగవకాశాలు కల్పించారని జనానికి వివరిస్తు న్నారు. వికృతమాల సమీపంలో విమానాశ్రయం వద్ద ఏర్పాటుచేసిన డిక్సన్ పరిశ్రమతో నేడు ఎందరు నిరుద్యోగులు జీవనోపాధి కల్గి ఉన్నారని ప్రశ్నించారు. మీ సమస్యలుంటే నా దృష్టికి తీసుకురమ్మని ఎంఎల్ఏ పిలుపునిస్తూ తన మొబైల్ నెంబర్‌ను అందిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి మాయగాళ్ళు వస్తారు. మభ్యపెడతారు. ఎన్నికలు ముగిసిన తరువాత హైదరా బాదుకు బయలుదేరుతారు. ఎప్పుడూ మీకుఅందు బాటులో ఉంటే నాయకుడు కావాలా? చుట్టపు చూపుగా వచ్చేనాయకులు కావాలో తెల్చుకోవాల్సి న ఎన్నికలు త్వరలో రాబోతున్నాయని చైతన్య పరుస్తున్నారు.

**నిరుపేదలపై సిఎంకు ప్రత్యేక గుర్తింపు:** శ్రీకాళహస్తి మండలంలో నిరుపేదల కోసం సుమారు 25వేల మందికి ఇంటి నివేశన స్థలాలతో పాటు పక్కాగృ హాలు ఒకే చోట కాలనీకి శంకుస్థాపన చేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి చొరవను ప్రజలు గుర్తించాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంపై సిఎంకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఇక శ్రీకాళహ స్తీశ్వ రాలయానికి అనుబంధంగా ఉన్న ఆలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి వెంకటరత్నమ్మ, రాఘవరెడ్డి, నరేష్, మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఎంపిడిఓ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాళహస్తి మండలంలో పర్యటిస్తున్న ఎంఎల్ఏ మధుసూధన్‌రెడ్డి

# వైఎస్సార్సీలోకి పీలేరు టిడిపి మాజీ ఎంఎల్ఏ శ్రీనాథ్‌రెడ్డి

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజ కవర్గం మాజీ ఎంఎల్ఏ,టీడీపీ నాయకుడు జీవీ శ్రీనాథ్‌రెడ్డి వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం సీఎం జగన్ కార్యాలయంలో ఆయన సమక్షంలో జీవీ శ్రీనాథ్‌రెడ్డి అధికారపార్టీలో చేసారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సీఎం జగన్. మాటలకన్నా కార్యచరణే కీలకమనే రీతిలో గత మూడేళ్ళుకుపైగా సీఎం జగన్‌ను గమనించి. ఆయన పార్టీ వైపుకు ఆకర్షితుడైనట్లు జీవీ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల్లో తాను కుడా బాధ్యతయుతమైన కార్యకర్త భాగస్వామ్యం పంచుకుంటానని సీఎం జగన్‌కు శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. తమ పనితీరు చూసి ఆకర్షితులైన శ్రీనాథ్‌రెడ్డికి సీఎం జగన్ స్వాగతం పలికారు. ఇది మంచి పరిణామని, అందరు సంఘటితంగా పని చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీకి మరింత ఘనవిజయం సాధించే దిశలో కార్యోన్ముఖులు కావాలని సీఎం జగన్ పేర్కొన్నారు. శ్రీనాథ్‌రెడ్డితో పాటు పీలేరు నియోజకవరానికి చెందిన టీడీపీ నేతలు జీవీ రాకేష్‌రెడ్డిడ, ఎం,వెంకట కృష్ణారెడ్డి, వి.ఉమాకాంత్‌రెడ్డి, బి. నరేంద్రరెడ్డి, జి.నరేష్‌కుమార్ రెడ్డి వైకాంగ్రెస్ చేరారు. సీఎం జగన్ చేతులమీదుగా వైకాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకున్నారు.



పీలేరు టిడిపి మాజీ ఎంఎల్ఏ శ్రీనాథ్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కండువా కప్పుతున్న సీఎం జగన్

ఈ కార్యక్రమంలో రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎంఎల్ఏ చింతల రామచంద్రారెడ్డి, మైనార్టీస్ కమిషన్ చైర్మన్ ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.



# రాజకీయాలకు దూరంగా ఉన్నా!

## కొవిడ్‌తో ఆర్థిక అభివృద్ధి కుంటుపడింది: వెంకటరెడ్డి

**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** గత రెండేళ్లలో కోవిడ్ కారణంగా దేశ ఆర్థిక అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగసమస్య తీవ్రమైందని, ఈ నేపథ్యంలో ప్రజల అభివృద్ధికి అందరూ పార్టీలకతీతంగా కృషి చేయాలని తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. కొవిడ్‌తో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రజలు కూడా ఈ సమస్యల నుంచి బయటపడటానికి అభివృద్ధికి సహకరించాలని అన్నారు. అన్ని పార్టీలు కలసి రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధి దిశగా పయనిం చేందుకు అన్ని విధాలా సహాయసహకారాలందించాలని తెలిపారు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నానని, కుటుంబసభ్యులతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజలకు మంచి జరిగే విధంగా తనవంతు ప్రయత్నాలు చేస్తానన్నారు. గుజరాత్ ఎన్నికలపై కూడా ఆయన వ్యాఖ్యానించారు. శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం తెలంగాణ నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుటుంబంతో దర్శించుకున్నారు. తెలుగురాష్ట్రాల ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నానన్నారు.

# జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనం చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు: అచ్చెన్నాయుడు

**మంగళగిరి, డిసెంబరు 8, ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎన్టీఆర్ విగ్ర హం తొలగింపు జగన్‌రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని టిడిపి రాష్ట్ర నాయకులు కింజ రపు అచ్చెన్నాయుడు విమర్శించారు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడిన ఎన్టీఆర్‌కు జగన్‌రెడ్డి అధికారంలోనికి వచ్చాక ఎన్నో అవమానాలు జరిగాయన్నారు. రాష్ట్రం లోని అనేకచోట్ల ఎన్టీఆర్ విగ్రహాలను తొలగిస్తూ, ధ్వంసం చేస్తూ వైసీపీ గుండాలు వికృతానందం పొందుతున్నారని విమర్శిం చారు. జగన్మోహన రెడ్డి ప్రభుత్వ అవినీతి, అరాచకాలపై ప్రజలు ఆగ్రహించిన ప్రతిసారీ వారి దృష్టి మళ్లించేందుకు ఇలాంటి దిగజారుడు పనులకు పాల్పడుతు న్నారని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. ప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇలాంటి ఘట నలకు కారణం. గతంలోనూ ఎన్టీఆర్ విగ్రహానికి దుండగులు నిప్పుపెట్టారు. విగ్రహా లను ధ్వంసం చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# సిఎంఒ అధికారులకు శాఖలు కేటాయింపు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్న ఐఎస్ అధికారులకు శాఖలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఐఎస్ అధికారుల బదిలీలు ఇటీవల జరిగిన నేప థ్యంలో పలువురు సీనియర్ అధికారులను సీఎంవోకు కేటాయించారు. సీఎంవో నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఒకరిని నియమించారు. మరొకరు కేంద్ర సర్వీ సులకు వెళ్ళారు. సీఎంవోకు బదిలీపై వచ్చిన అధికారులకు తాజాగా వివిధ శాఖలను కేటాయంచారు. ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శిగా నియమితులైన పూనం మాల కొండయ్యకు సాధారణ పరిపాలనశాఖతో పాటుగా విద్యా, వైద్యం, ఆరోగ్యం వ్యవ సాయం పరిశ్రమలతో పాటు మొత్తం 10శాఖలకు చెందిన అంశాలను కేటాయిం చారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా పూనం మాలకొం డయ్య పర్యవేక్షిస్తారు. సీఎం కార్యదర్శి ధనుంజయ్‌రెడ్డికి ఆర్థిక, హోం, జలవనరుల శాఖలతో సహా 7అంశాలను పర్యవేక్షిస్తారు. సీఎంవోలో అదనపు కార్యదర్శిగా ఉన్న రేవు ముత్యాలరాజు రెవెన్యూ, రవాణా, పర్యాటక తదితరంశాలను పర్యవేక్షించను న్నారు. జాయింట్ సెక్రటరీ హోదాలో ఉన్న నారాయణ్ భరత్‌గుప్తా పంచాయ తీరాజ్, సచివాలయాలు, ఐటీ, గృహనిర్మాణం తదితరంశాలను పర్యవేక్షిస్తారని తన ఉత్తర్వుల్లో వెల్లడించింది.

## సిఎం కెసిఆర్ పాలనతో పన్ను పరిపాలనపై ఒక నమూనా మార్పు జరిగింది

### జార్ఖండ్ వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** వాణిజ్య పన్నుల శాఖ విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక నమూనా మార్పు జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్ తెలిపారు. గురువారం జార్ఖండ్ వాణిజ్య పన్నుల శాఖ సీనియర్ అధికారుల బిఆర్‌కెఆర్ భవన్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌తో భేటి అయ్యారు. ఈ సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా అమలు చేయబడిన ఉత్తమవిధానాలను సిఎస్ విధానాలను వివరించారు. సిఎం కెసిఆర్ మార్గదర్శకంతో పన్ను పరిపాలనలో ఒక నమూనా మార్పు జరిగిందన్నారు. కంప్యూటరైజేషన్‌పై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. నోటీసులు, ప్రోసీడింగ్‌ల మాన్యువల్ ఆధారిత ముసాయిదా తీసివేయబడిందన్నారు. భౌతిక లక్ష్యాలు విధి, ఆధారిత లక్ష్యాలతో భర్తీ చేయబడ్డాయన్నారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా రాష్ట్ర ఆధాయం 2014లో రూ.23వేల కోట్ల నుంచి గత యేడాది రూ.65వేల కోట్లకుచేరుకుందన్నారు. దాదాపు మూడురెట్లు పన్ను చెల్లింపుదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ సమవేశంలో కమర్షియల్ టాక్స్ కమిషనర్ నీతుప్రసాద్, అదనపు కమిషనర్లు సాయికిషోర్, కాశి, జార్ఖండ్ వాణిజ్య పనుల్న శాఖ కార్యదర్శి ఆరాధన పట్నాయక్, కమిషనర్ సంతోష్‌కుమార్‌లతో పాటు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

దేవాదాయ - ధర్మాదాయ శాఖ, తెలంగాణ ప్రభుత్వం
శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)
కేశవాపురం-జగన్నాధపురం గ్రా॥, పాల్వంచ మం॥, భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా

RC No. SKDD/103/2022 తేది: 07.12.2022

నోటిఫికేషన్ మెమో నెం. జి2/12596/2022, తేది: 05.12.2022 శ్రీయుత కమిషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, హైదరాబాద్ వారి ఉత్తర్వుల ప్రకారం. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా, శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి), కేశవాపురం-జగన్నాధపురం గ్రా॥, పాల్వంచ మం॥, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దేవాదాయ చట్టము 30/1987 (సవరించబడిన చట్టము 33/2007), తెలంగాణ ఆర్డినెన్స్ నెం. 3/2016 ననుసరించి) సెక్షన్ 15, ఉప సెక్షన్-1కి లోబడి వంశపారంపర్యంకాని ధర్మకర్తలమండలి నియమించబడును. కావున ఆసక్తిగల అభ్యర్థులు ధర్మకర్తలుగా నియామకం కొరకు వారి దరఖాస్తులను సెక్షన్ 17 నందలి ఉపసెక్షన్-3 ననుసరించి నిర్ణీత ప్రొఫార్మా (ఫారం-II)లో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 20 రోజులలోపు శ్రీయుత కమిషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, హైదరాబాద్/శ్రీయుత ఉప కమిషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, వరంగల్/శ్రీయుత సహాయ కమిషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, ఖమ్మం వారికి పంపవలెను.

సం/-. వి.అనిల్‌కుమార్, కమిషనర్, దేవాదాయ-ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్.
DIPR.No.9906-PP/CL/Advt/1/2022-23 తేది: 08.12.2022


తక్కువగా మాట్లాడటమే ఎక్కువగా తెలిసిందనడానికి ఆధారం.

-సత్యసాయి బాబా

# పెరుగుతున్న పేదరికం!

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశం మొత్తం సంపద వేళ్ల మీద లెక్కపెట్టుకోగలిగినా గుప్పెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందని ఏనాటి నుంచో అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నది. గతంలో అమెరికాకు చెందిన ఆక్స్‌ఫోమ్ వెల్లడించిన నివేదికలో స్పష్టమయ్యాయి. భారతదేశంలో కేవలం ఎనభైనాలుగు మంది మిలియనీర్ల చేతుల్లో 16.6 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు ఆనాడే వెల్లడయింది. దేశజనాభాలో 70శాతం మంది వద్ద ఎంత సంపద ఉందో కేవలం ఆ గుప్పెడు మంది చేతుల్లో అంత సంపద చిక్కుకుపోయింది. నిరుపేదల ఆదాయం పదిశాతం పెరిగితే లక్ష్మీపుత్రుల ఆదాయం దాదాపు రెండున్నర రెట్లు పెరుగుతున్నది. ఆర్థిక అసమానతలు సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా చూసినా సంపన్నుల సంపద మరింత పెరుగుతుండగా పేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది కాదనలేని వాస్తవం. మొన్న కరోనా కాలంలో కోట్లాది మంది జీవనోపాధి కోల్పోయి, ఆదాయంలేక, ఉన్న ఆస్తులను తెగనమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కోట్లాది మంది వలస కార్మికులు సొంత గ్రామాల బాటపట్టారు. పనిలేక, జీవనోపాధి లేక నేటికీ వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. మొత్తం మీద భారతదేశంలో కానీ, ప్రపంచ వ్యాప్తంగా చూసినా పేదల ఆదాయం కరోనా కాలంలో గణనీయంగా పడిపోయింది. అర్ధాకలితో అల్లాడేవారి సంఖ్య కోట్ల సంఖ్యలో పెరిగింది. అదే సమయంలో కొందరు లక్ష్మీపుత్రుల ఆదాయం కరోనా కాలంలో కూడా ఊహించిన రీతిలో పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా పేదరికం నిర్మూలించే దిశగా ఆయా దేశాలు అడుగులు వేస్తున్నాయి. నిర్దిష్టమైన కార్యక్రమాలు కూడా చేపడుతున్నాయి. పేదరికాన్ని 2030 నాటికి మూడుశాతం కంటే దిగువకు తగ్గించాలని ప్రపంచబ్యాంకు లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సమయానికి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలని ఐక్యరాజ్యసమితి భావిస్తున్నది. దక్షిణాసియా, మరికొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు అధికంగానే ఉన్నాయి. ప్రపంచంలో పేదలు అధికంగా దక్షిణాసియా, సబ్ సహారా ఆఫ్రికా దేశాల్లోనే ఉన్నారు. 1990తో పోల్చితే ఆ దేశాల్లో జనాభా ఎంత పెరిగిందో పేదల సంఖ్య కూడా అంతే స్థాయిలో పెరిగిపోతున్నది. ఇక భారతదేశానికి సంబంధించి పేదరికంపై స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి పోరాటం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికీ లక్షలాది కోట్ల రూపాయలు పెద్దఎత్తున వివిధ రకాల పథకాలకు వెచ్చించారు, వెచ్చిస్తూనే ఉన్నారు. కానీ వాటి ఫలితాలు మాత్రం ఆశించిన మేరకు కన్పించడం లేదు. స్వల్ప వృద్ధి సాధించడం తప్పిస్తే పేదరికాన్ని ఆశించిన స్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేద కుటుంబాలకు ఆకలి బాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీ పథకాలను ప్రభుత్వం రూపొందించింది. ప్రజాపంపిణీ వ్యవస్థలో అందులో అతిపెద్దది. దేశంలో సగానికి పైగా ప్రజలు ఈ పథకం కింద లబ్ధిపొందుతున్నారు. మరొక పక్క లక్షలాది కోట్లతో గ్రామీణాభివృద్ధికి, పేదల అభ్యున్నతికి చేపడుతున్న పథకాలు ఎంతో ఫలితాలు ఇస్తున్నాయని, దారిద్ర్యం నుండి వారిని బయటపడేసినట్లు చెప్పుకుంటున్నా పెరుగుతున్న రేషన్‌కార్డులు అందుకు భిన్నంగా కన్పిస్తున్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ చెప్తున్న లెక్కలకు, ప్రజాపంపిణీ వ్యవస్థ లెక్కలకు పొంతన ఉండటం లేదు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ప్రతి వస్తువు ధర అందుకోలేనంతగా పెరిగిపోయాయి. అన్నింటికంటే ముఖ్యంగా డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడం వ్యవసాయ రంగంతోపాటు అన్నిరంగాలపై ప్రభావం చూపుతున్నాయి. పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదు. ఒకదశలో ఎంత భూమి సాగు చేస్తే అంత నష్టం అనే పరిస్థితులు దాపురిస్తున్నాయి. మరొకపక్క నిరుద్యోగం తాండవిస్తున్నది. ఇంజినీరింగ్‌తో పాటు ఎందరో పట్టభద్రులు ఉద్యోగాలు దొరక్క వీధుల్లో తిరుగుతున్నారు. ఆర్థిక సంస్కరణల పేరిట ప్రభుత్వ ఉద్యోగాలు అంతంత మాత్రంగానే దొరుకుతున్నాయి. ప్రైవేట్‌రంగంలో పారిశ్రామిక వృద్ధిఎంతగా మందగించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పారిశ్రామిక ప్రగతి లేకుంటే ఉపాధి కల్పన జరగదు. నిరుద్యోగం సగటు మనిషి జీవన ప్రమాణాన్ని రోజురోజుకు క్షీణింపచేస్తుంది. మధ్యతరగతి కుటుంబాలు కూడా తమ ఇంట్లో ఒకరికి అనారోగ్యం సంభవిస్తే పేదరికంలో కూరుకుపోతున్నారు. ఆస్పత్రి ఖర్చులు సగటు మనిషి భరించే స్థాయి దాటిపోయాయి. విద్య ఎంత ఖరీదైన వస్తువుగా మారిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇలా దేశంలో ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వడం లేదు. పేదరికం దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెప్తున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర అంశాలకు కేంద్రీకరించి పేదరిక నిర్మూలనకు నిర్మాణాత్మక, ఆచరణయోగ్యమైన విధానాలతో కృషి జరగాలి.

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృధా చేయకు.




షేక్‌స్పియర్

ఇతరుల మాటల్ని శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.



విల్సన్ మైజ్నర్

## ప్రజావాక్కు



### ద్వంద్వ ప్రమాణాలు తగదు!

ప్రధానమంత్రి వై.ఎస్.ఆర్.టి.పి అధ్యక్షురాలు షర్మిలపై తెలంగాణ పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆవిడకు ఫోన్ చేసి మరీ సానుభూతి తెలిపారు. మరి ఆంధ్రప్రదేశ్‌లో అమరావతి రాజధాని రైతు మహిళలపై పోలీసులు అమానుషంగా, చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తే ఆయన కనీసం స్పందించలేదు. మన పార్లమెంట్ సభ్యుల ఫిర్యాదు మేరకు జాతీయ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వయంగా అమరావతి వచ్చి బాధిత మహిళల నుంచి వివరాలు సేకరించి చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇంతవరకు ఎటువంటిచర్యలు తీసుకోలేదు. బిజెపి 89పాలిత రాష్ట్రాల్లో పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్న సందర్భాలు కోకొల్లలు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఉంటే మోడీ పట్టించుకునేవారు కాదు. అలాగే ఆవిడకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగినా పట్టించుకునేవారా? పలు సందర్భాల్లో పార్లమెంట్ లోపల బయట కూడా మోడీ స్పందిస్తున్న తీరు ప్రధానమంత్రి స్థాయి దిగజార్చే విధంగా ఉంటున్నాయి.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఆక్రమణల్లో బస్సు షెల్టర్లు

రహదారుల వెంబడి ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన బస్సు షెల్టర్లు ఆక్రమణలకు గురై ప్రయాణికులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బస్సు షెల్టర్లను పలువురు తమ సొంత కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు. ధాన్యం నిల్వ కేంద్రాలుగా, వివిధ వ్యాపారకార్యకలాపాలకు వీటిని ఉపయోగించుకుంటున్నారు. పలుచోట్ల బస్సు షెల్టర్లు బైక్ పార్కింగ్ కేంద్రాలుగా మారిపోయాయి. మందుబాబుల చేష్టలతో బస్సు షెల్టర్ పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. ప్రయాణికులు బస్సు లకోసం వేచిఉండేందుకు ఎండలో రోడ్లపైనే నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు ఆక్రమణలనుతొలగించి ప్రయాణికుల అవస్థలు తీర్చాలి.

-సి. చంద్రశేఖర్, నెల్లూరుజిల్లా

### కల్తీని అరికట్టాలి

నేడు ఏది చూసినా కల్తీమయమే. శీతలపానీయాలు, పప్పులు, పాలు, నీళ్లు, నెయ్యి, నూనెలు, సౌందర్య ఉత్పత్తులు, సుగంధ ద్రవ్యాలు, మిఠాయిలు, ఆహారపదార్థాలన్నింటిలోనూ కల్తీయే. టిఫిన్, కారపుపొడులలో రంపపుపొట్టు కలిపేస్తున్నారు. అధిక లాభాలకు ఆశపడి ఎరువులు, నాసిరకం వస్తువులతో వ్యాపారులు జేబులు నింపుకుంటున్నారు. అధికారులు కఠినంగా వ్యవహరించి కల్తీని అరికట్టాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### ప్రపంచానికి దిక్సూచిగా నిలవాలి

డిసెంబర్ నుంచి ఏడాదిపాటు జి20 అధ్యక్ష బాధ్యతలు చేపట్టే అవకాశం మన దేశానికి రావడం అపురూప అవకాశంగా భావించవచ్చు. మనదేశంభిన్నభాషలు, భిన్నసంస్కృతులకు నిలయం. మన సంస్కృతిని, ఐక్యతను, శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటడానికి ఈబాధ్యతను ఉపయోగించుకోవాలి. ప్రపంచ మానవాళిలో 60శాతం, స్థూల ఉత్పత్తిలో 85 శాతం వాటా కలిగిన జి20 దేశాల కూటమికి 18వ దేశంగా అధ్యక్షత బాధ్యతలు స్వీకరించిన భారత్ ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత అనేనినాదాన్ని ఆచరించనుంది. నేడు పేదరికం, ఆహారం, కొరత, వాతావరణ పరిస్థితులు, ఉగ్రవాదం, మహమ్మారులు మానవాళి ముందు పెను సవాళ్లుగా నిలుస్తున్నాయి. కొవిడ్ సమయంలో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచిన భారత్ వీటిని దీటుగా ఎదుర్కోవడానికి ప్రపంచదేశాలకు ఒకదిక్సూచిగా నిలవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విశ్వసనీయత ఎక్కడ?

గత నవంబర్ ఒకటో తేదీన రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన ఉద్యోగ సంఘాల నాయకులకు ఉద్యోగుల బకాయిలు మొత్తం డిసెంబర్ నెలాఖరులోగా చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అయితే తాజాగా మరో సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ తూచ్, డిసెంబర్‌లోపు అసలు ఇవ్వలేం. జనవరి మాసం నుంచి దఫాలుగా ఇస్తామని ఉద్యోగసంఘాల నేతలకుసెలవిచ్చారు. ముఖ్యమంత్రి నన్నే నమ్మండి అనిబహిరంగ వేదికలమీద నుంచి విన్నవిస్తున్నారు. ఈ నెలజీతాలు ఇంతవరకు పూర్తిగా ఇవ్వలేకపోయారు. అసలుఉద్యోగులకుఇవ్వాల్సిన బకాయిలుమొత్తంఎంత? [illegible] ఆర్థిక మంత్రి ఓ శ్వేతపత్రం విడుదల చేయాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేతలు శూన్యం

దేశంలో ఏయేటికాయేడు పెరిగిపోతున్న ధరలను తగ్గించాలి. నిరుపేదలకు పార్టీలో స్థానం కల్పించాలి. ఎన్నికలలో పోటీ చేసేందుకు వారికి టికెట్లు ఇవ్వాలి. ఇద్దరు, ముగ్గురు స్నేహితులకు దోచిపెట్టిన దేశ సంపదను తీసుకొచ్చి పేదలకు పంచి పెట్టాలి. తమది పేదల పార్టీ అని వారి కోసమే పని చేస్తోందని మాటల్లో చెప్పడం కాదు. దాన్ని చేతల్లో చూపాలి. ధరలను ఎంత తగ్గిస్తే పేద ప్రజలు అంత ఊరట చెందుతారు.

-మిథునం, హైదరాబాద్

# అవినీతి అంతానికి ఆధునిక వ్యూహాలు

**ఇకపై అజ్ఞాత వ్యక్తుల సమాచారంతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి లంచం ఇచ్చేవారి పైనా నిఘా పెట్టాలని ఏసిబి ప్రణాళికలు రూపొందిస్తోంది. అవినీతి అంతంలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక, సమూల మార్పులకు ప్రభుత్వం ఇంకా ఆధునిక వ్యూహాలతో ముందడుగు వేసి ఘనాపాఠీలపై కొరఢా ఝుళిపించాల్సి ఉంది. మరోవైపు పౌర సమాజానికి కాస్తయినా బాధ్యత ఉందని గుర్తెరగాలి. మనలో మనమే అవకాశమున్న చోట ప్రోత్సాహమివ్వకుండా వ్యవహరించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సు, చట్టాల్లో మార్పులు కూడా ఇందుకు దోహదపడతాయి.**



చెన్నుపాటి రామారావు

ప్రజాస్వామ్యానికి శత్రువు అవినీతి. అవినీతి అక్రమం, అంతం కాని రీతి. అరిగిపోని, తరిగిపోని, బెదిరిపోని ఓ బ్రహ్మపదార్థం. ఎవరివల్ల ఏశక్తి వల్ల నియంత్రణ కాని సజీవ రూపం. రోజూ ఏ పేపరు చదివినా, టీవీల్లో వీక్షించినా ఇదే గోల మనకు ఎక్కడో చోట సాక్ష్యాత్కరిస్తుంది. అవినీతి లేని రాజ్యం, అక్రమార్కుల్లేని వ్యవస్థలపై మనం కలలు కనడం దుస్సాహసమే. ఓ అధికారి నుంచి బంట్రోతు దాకా ఈ దుష్కృతానికి అతీతులు కాకపోవడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అవినీతి అక్రమాలపై జనం ఎంతో ఆసక్తిగా వింటారు, కంటారు. మామూలు వార్తల కన్నా ఈవార్తలకే ర్యాంకింగ్‌లు, ప్రయారిటీలు లభిస్తాయంటే అతిశయోక్తి కాదు. రోజూ పేపర్లు తిరిగేస్తే ఏ మూలనో తప్పకుండా అక్రమ మరక ఉంటుంది. జనం ఇంతగా ఆ వార్తలకు స్పందిస్తున్నారంటే ఆ మహత్కార్యాలు ఎంతగొప్పవో తెలుసుకోవాలన్న ఆసక్తే కారణం. అందుకే అక్రమార్కుల, అవినీతిపరుల చరిత్ర బయటపడినప్పుడు జనం సంభ్రమాశ్చర్యాలకు గురవుతారు. ఔరా అనుకుంటారు. ఆపై సరే అని సరిపుచ్చుకుంటారు. ఎవరు తక్కువేంటి? అందరూ అందరే. దీన్ని కట్టడి చేసేదెవరు? అంతం చేసేదెవరు? పోనీ తగ్గించేదెవరు? అన్నీ ప్రశ్నలే. మెదళ్లను తొలుస్తాయి. ఎందుకంటే ఇదే రాచపుండు లాంటిది. మానదు. కాల్చుకు తింటుంది. అంటూ నిట్టూర్పులే మిగులుతాయి. ఓ పెద్ద తిమింగలం దొరికింది. ఓ పెద్దాయన చిక్కాడంటూ ఆ కాసేపు లేదా ఆ ఒకటి, రెండు రోజులే గుర్తుంచుకుంటారు. ఆపై వదిలేస్తారు. అందుకే పబ్లిక్ మెమొరీ ఈజ్ వెరీ షార్ట్ అన్నది నిజమేననిపిస్తున్నది. పట్టుబడిన, దిక్కుతోచక దొరికిన ఆ అవినీతిపరుల పేర్లు ఎవరికి గుర్తుంటాయి. అయినా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరమేముందిలే అనుకుంటూ సకల జనం మిన్నకుండిపోతారు. వదిలేస్తారు. సంస్థాగతంగా వ్యవస్థలకనుగుణంగా రావాల్సిన, ఉండాల్సిన ప్రామాణికాలేమిటి? వీటిపై ఆలోచించేది ఎంతమంది? అని మనం ప్రశ్నించుకుంటే సమాధానం దొరకదు. ఇటీవల కాలంలో దొరికిన అక్రమార్కుల అసలు స్వరూపం కళ్లుగుర్లొపుతున్నాయి. అంతెందుకు ఒకప్పుడు వేలు, లక్షల్లో ఈ లెక్కలుండేవి. ఇప్పుడైతే కోటలు దాటి కోట్లకు కోట్లదాకా పడగ విప్పుతున్నాయి. కరోనా పుణ్యమా అని ఆ కాలంలో వ్యవస్థాపరమైన, వ్యక్తిగత లావాదేవీలు తగ్గిపోయాయి. ఆఫీసుల చుట్టూ తిరగడం, మధ్యవర్తులను ఆశ్రయించడం అప్పట్లో తగ్గింది. ఇదే సందర్భంలో అవినీతికి ఆశ్రయమిచ్చే అవకాశాలు సన్నగిల్లాయి. వీటికితోడు ఇటీవల కాలంలో సాంకేతికత దూసుకుపోవడం వల్ల కూడా కొంతమేర అవినీతికి ఆస్కారమిచ్చే వెసులుబాటు కూడా కిందకు దిగింది. ఇంటర్‌నెట్ సేవలను బాగా ప్రాచుర్యంలోకి తేవడంతో కొద్దిపాటి పనులకైనా లంచాలిచ్చే సంస్కృతికి బ్రేకులు పడ్డాయి. అయితే కరోనా పిమ్మట షరామామూలే. పైగా ఆంధ్రప్రదేశ్‌లో చూస్తే పలు వ్యవహారాలు వలంటీర్ వ్యవస్థకు అప్పచెప్పడంతో ఎంతో కొంత అమ్యామ్యాలకు అడ్డుకట్టపడిందని పరిశీలకులు చెబుతున్నారు.

ఇక అలవాట్లు పడ్డ లంచావతారాలు అవినీతి రాగాన్ని ఆలపిస్తూనే ఉండటం గమనార్హం. అవినీతి అంతం లేదా నియంత్రణ ఉట్టి మాటేనని సకల జనులు ముక్తాయిస్తున్నారు. ప్రభుత్వశాఖకు చెందిన ఒక విభాగంలో ఆ మధ్య ఓ తిమింగలం దొరికిందని పేర్కొంటూ పెద్దపెద్ద శీర్షికలతో వచ్చిన ఆయన రూ.150 కోట్ల అక్రమాల గురించి జనంవిరగబడి చదివారు. అసలు ఈ జాదూలు ఇప్పుడే పుట్టుకొచ్చారా? అని ప్రశ్నించుకుంటే సమాధానం కన్పించదు. ఆ ఆస్తుల్ని కూడబెట్టాలంటే కనీసం ఓ పదో, ఇరవై ఏళ్ల పడుతుంది కదా! ఆయన తిమ్మిని బమ్మిని చేయాలంటే కొంత సమయం కావాలి. స్కెచ్‌లు గీసుకుని సఫలీకృతుడవ్వాలంటే ఎన్ని మార్గాలు ఎంచుకోవాలి? ఎంత సాహసం చేయాలి? అతను ఇలా ప్రజాధనం కూడబెట్టాడంటే ఇన్నాళ్లు, ఇన్నేళ్లు ఎలా సాధ్యమైంది? అందరికీ కాకున్నా ఆయన చుట్టూ తిరిగే నడిచే యంత్రాంగం మనుషులకైనా ఎంతో కొంత తెలిసుండాలి. అది అక్రమ సంపదని



నేడు అవినీతి నియంత్రణ దినోత్సవం

తెలిసీ స్పందన వెలుగు చూడలేదంటే బయటకు రావడానికి బోలెడు సమయం పట్టిందంటే ఏమనుకోవాలి. మన వ్యవస్థ లేదా ప్రభుత్వ యంత్రాంగం లోపమా లేక పౌరసమాజం చూసి కూడా మనకెందుకులే అనుకుంటున్నారనుకోవాలో తెలియడం లేదు. అసలు అవినీతి తప్పు. దాని జోలికెళ్లడం సరికాదని సర్వజనాలు తలచినప్పుడే అంతో ఇంతో కట్టడికి అవకాశముంటుంది. ఏసిబి దాడులు, ఐ.టి దాడులు, ఈ.డి ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు, ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్నట్లు జనం చూస్తున్నారు. ఆ శాఖాధిపతులు లేదా ఉన్నతాధికారులు ఒకరో, అరో నిక్కచ్చిగా వ్యవహరించినప్పుడు వింటానికి గొప్పగా అనిపిస్తాయి. మారుతున్న పరిస్థితుల్లో పెద్ద పెద్ద తిమింగలాలనే చెరబుతున్నారు. అయితే ఈ బకాసురులు వింత వింత పోకడల్లో ఆర్జించినా, వెనకేసుకున్న ఆస్తులు బయటకు తీస్తున్నది, తీసింది. కొద్దిగేనని ప్రతి వారూ వ్యాఖ్యానిస్తున్నారు. తవ్వితేనే ఇంతఉంది. తవ్వకుండా ఇంకెంతుందో, ఎంతమంది ఉన్నారో అనడమూ జనంవంతే. అవినీతి అంతం కల్ల అనిఅందరికీ తెలిసిందే. తెలిసీ మనమూ తప్పని పరిస్థితుల్లో మనవల్ల కాదంటూ మనమే అవినీతిపరులకు దోహదపడుతుంటాము. కారణం మన చట్టాల్లో ఉన్న లొసుగులే. వీటి ఆధారంగానే అక్రమార్కుల పని సులువవుతోంది. ఏసిబి కేసులు ఏళ్ల తరబడి తేలవు. తీర్పులురావు. ఈలోగా పుణ్యకాలం పరిసమాప్తమవుతుంది. సస్పెన్షన్లు, శిక్షలు కంటి తుడుపే. జనం మరిచే దాకా కొంతకాలం పాటు సస్పెన్షన్లుంటాయి. ఉద్యోగులకు యూనియన్ల బాసట, భాగస్వామ్యం ఇలా పలు దృక్కోణాలు మరీ తప్పదనుకుంటే ఓ నెలో, రెండు నెలలో ఊచలు లెక్కిస్తారు. దేనికైనా సిద్ధమవుతారు. ఆ రెండునెలల తర్వాత సదరు తిమింగలం సంగతి షరా మామూలే. ఆ ఆస్తులేమీ ఉన్న పలాణా ప్రభుత్వం స్వాధీన పర్చుకొని సర్కారు ఖజానాకు జమ అవుతుందా అంటే గ్యారంటీ లేదు. ఆస్తులు తరగవు, చెరగవు. ఇక బినామీ పేర్లపై ఆస్తులు కొనడం, కూడబెట్టడం ఎప్పటి నుంచో అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డు లాంటిది. వీటన్నింటికి ప్రధాన కారణం మన చట్టాల్లో ఉన్న లొసుగులేన్నది జగద్విదితం. ఇచ్చేవాడుంటే పుచ్చుకునే వాడిదేం తప్పుంది అంటూ మనలో మనమే సన్నాయి నొక్కులు విసురుతుంటాం. పలు అంశాల పరిష్కారంలో జనంలో సహనం లేకపోవడం, దీర్ఘకాలం వేచిచూసే ధోరణి కొరవడటం, లేనిపోని అవాంతరాలు ఎదుర్కోవాల్సిరావడం, అభద్రత, ఇత్యాది జనాన్ని పీడిస్తుంటాయి. వాస్తవానికి ఏసిబి దాడుల గురించి నెలకు ఒకటో రెండో బయటకొస్తాయి. ఈ లెక్కన సంవత్సరానికి ఎన్ని దాడులు రికార్డు అవుతున్నాయి. మన జీవన విధానంలో నిత్యం మనం ఎదుర్కొనే సమస్యల మూలాల్లో అవినీతి, అక్రమాలు ఇంతేనా? వందల సంఖ్యలో ఏసిబి దాడులు జరిగితే కానీ కొంతైనా ఫలితం ఉంటుందని, ఉద్యోగుల్లో భయమూ ఉంటుందని అందరూ అంటారు. ప్రభుత్వపరంగా చూస్తే చర్యల విషయానికి వస్తే సవాలక్ష కారణాలు ముందుకొస్తాయి. ఉద్యోగుల సంఘాలు, రాజకీయ ఒత్తిడులు, రాజకీయ ప్రయోజనాలు, చట్టాల్లో స్పష్టత లేకపోవడం, కోర్టు కేసులు ఇలా బోలెడన్ని అవాంతరాలున్నాయని ప్రభుత్వ వర్గాలంటాయి. అసలు మామూళ్లంటేనే అందరికీ వాటాలన్నది నానుడి. మరి ఈ నేపథ్యంలో మనం అక్రమాలు, అవినీతికి నియంత్రణ జరుగుతుందనుకోవడం నిటూర్పులకే పరిమితమవుతుంది. ప్రభుత్వ కోణాన్ని పరిశీలిస్తే అవినీతిపరులైన అధికారులకు దాడుల భయం పట్టుకుందని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డిజిపి ఆమధ్య సెలవిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా లెక్కకు మించిన ఆస్తుల కేసులను నమోదు చేశామన్నారు. కొంతమంది మధ్యవర్తుల ప్రమేయం వల్లనే అవినీతి బాగా పెరిగిపోతుందని ఆ శాఖ స్థూల విశ్లేషణగా ఉంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో శిక్షలు పెరిగాయని ఏసిబి వివరిస్తోంది. అవినీతికి అడ్డుకట్ట వేయాలంటే లంచావతారులను అరెస్టు చేయడమే కాకుండా లంచం ఇచ్చేవారి పని కూడా పట్టాలని ఏసిబి తలపోస్తోంది. కొన్ని కేసుల్లో ఫిర్యాదు లేకపోయినా సమాచారం ఉన్నందున అటు తీసుకుంటున్న వారితోపాటు ఇస్తున్న వారిని సైతం అరెస్టు చేస్తే ఎలా ఉంటుందన్న దానిపైనా కసరత్తు నడుస్తోంది. ఇకపై అజ్ఞాత వ్యక్తుల సమాచారంతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి లంచం ఇచ్చేవారి పైనా నిఘా పెట్టాలని ఏసిబి ప్రణాళికలు రూపొందిస్తోంది. అవినీతి అంతంలో పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక, సమూల మార్పులకు ప్రభుత్వం ఇంకా ఆధునిక వ్యూహాలతో ముందడుగు వేసి ఘనాపాఠీలపై కొరఢా ఝుళిపించాల్సి ఉంది. మరోవైపు పౌర సమాజానికి కాస్తయినా బాధ్యత ఉందని గుర్తెరగాలి. మనలో మనమే అవకాశమున్న చోట ప్రోత్సాహమివ్వకుండా వ్యవహరించాల్సి ఉంది. సమాజ శ్రేయస్సు, చట్టాల్లో మార్పులు కూడా ఇందుకు దోహదపడతాయి. ●

# వ్యవసాయ భూములను కాపాడుకోవాలి

దండంరాజు రాంచందర్‌రావు

మనదేశం వ్యవసాయక దేశం. జనాభాలో అత్యధిక శాతం వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. వ్యవసాయం అనేది మన దేశానికి విడదీయరాని అనుబంధం. ఇంతేకాక మనదేశంలో జరుపుకునే పండుగలు పబ్బాలు వ్యవసాయంతోనే ముడిపడి ఉన్నాయి. ఎక్కువ వ్యవసాయభూమి ఉన్నదేశాల్లో మనదేశం పదోస్థానంలో ఉంది. ఆహార ఉత్పత్తులు అధికంగా ఎగుమతి చేస్తున్న మొదటి దేశాల్లో ఒకటిగా ఉన్నదని చెప్పవచ్చు. మనదేశ భూభాగంలో 52 శాతం వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. సుమారు 60 శాతానికిపైగా దేశ జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తోంది. వ్యవసాయానికి ఇంతప్రాధాన్యత ఉన్న మనదేశంలో అనేక సమస్యలు ఉన్నాయి. ఇందులో వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా వేగంగా మారుతుండటం ఇటీవలి కాలంలో మనదేశ వ్యవసాయ రంగానికి తీవ్ర సమస్యగా మారే అవకాశం ఉన్నది. గత రెండు దశాబ్దాలుగా మనదేశంలో వ్యవసాయ భూమి విచ్చలవిడిగా వ్యవసాయేతర భూములుగా మారిపోతున్నాయి. ఇది ఆహార భద్రతకు కూడా ముప్పు పొంచి ఉన్నది. దాదాపు 20 ఏళ్ల క్రింది పరిస్థితికి, నేటికీ చూసుకుంటే ఎంత త్వరగా వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారిపోతున్నాయో అర్థమవుతుంది. గత కొన్ని సంవత్సరాల కిందట ఒక ఊరు నుండి మరొక ఊరికి, ఇతర పట్టణాలకు, నగరాలకుపోతుంటే ఊర్లు దాటగానే రోడ్డుకు ఇరుపక్కల ఆకుపచ్చటి వ్యవసాయ భూములే ఎక్కువగా కనిపించేవి. కానీ ఇప్పుడు ఈ వ్యవసాయ భూములన్నీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి బీడుభూములుగా మారుతున్నాయి. ఒకప్పుడు కేవలం నగరానికే పరిమితమైన రియల్ ఎస్టేట్‌రంగం ఇప్పుడు జిల్లాకు, మండలాలకు, గ్రామాలకు, పల్లెలకు కూడా వెళ్లడంతో రాష్ట్రంలో వేలసంఖ్యలో రియల్ ఎస్టేట్ వెంచర్లు తయారవుతున్నాయి. లక్షలఎకరాల వ్యవసాయ భూమి ఇప్పుడు ప్లాట్లుగా మారిపోతున్నాయి. పారిశ్రామిక అభివృద్ధి, ఇతర అభివృద్ధి పనుల కోసం కొంతమేరకు వ్యవసాయ భూమి వ్యవసాయేతర భూమిగా మారిపోతోంది. దీని ద్వారా వ్యవసాయం నుంచి కాకపోయినా కొంత అభివృద్ధి, జీవనోపాధి లభిస్తుంది. కానీ రియల్ ఎస్టేట్ వెంచర్లుగా మారి బీడు భూములుగా మారిపోతున్న భూముల వల్ల దేశ వ్యవసాయరంగానికి ఆహార భద్రతకు తీవ్రనష్టం కలిగేఅవకాశాలు ఉన్నాయి. కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయభూములను కేవలం వ్యవసాయదారుడు మాత్రమే కొనుగోలు చేసే అవకాశం ఉండేలా చట్టాలు ఉన్నాయి. సాగుభూమి తగ్గిపోకుండా ఈ చట్టం కాపాడుతుంది. కేరళలో పాడీ అండ్ వెట్ల్యాండ్ కన్సర్వేషన్‌యాక్ట్2008 ప్రకారం వ్యవసాయేతర అవసరాల కోసం గరిష్టంగా 10 ఎకరాలు భూమిని మాత్రమే మార్చుకునే అవకాశం ఉంటుంది. ఈ పది ఎకరాల భూమిలోనూ నాలుగు ఎకరాలు మాత్రమే ఏదైనా నిర్మాణం చేపట్టాలి అని నిబంధనలున్నాయి. ఇటువంటి చట్టాలు మరింత మెరుగ్గాతీసుకువచ్చి వ్యవసాయభూములు తగ్గిపోకుండా చర్యలు తీసుకోవాలి. ఆహార భద్రతకు, పర్యావరణానికి, ప్రజల జీవనోపాధికి ముప్పుగా మారిన ఈ సమస్యకుశాశ్వత, కచ్చితమైన పరిష్కారం చూపించాల్సిన అవసరంఉన్నది. వ్యవసాయ భూములు వ్యవసాయేతర భూములుగా మారడాన్ని నియంత్రించకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన నష్టం ఎదుర్కోవలసి వస్తుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలున్నాయి. ●

# పాకిస్థాన్‌కు ఊరట కలిగించే ఎఫ్.ఏ.టి.ఎఫ్ నిర్ణయం

ఐ.పి.రావ

ప్రపంచవ్యాప్తంగా ఏదేశం, ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వకుండా, సహాయ సహకారాలు అందకుండా ముఖ్యంగా నిధులు చేరకుండా చూడాలనే ఉద్దేశ్యంతో 'ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్.ఏ.టి.ఎఫ్) ఏర్పడింది. ఈ లక్ష్యాలకు వ్యతిరేకంగా పనిచేసే దేశాలపై రెండు రకాలుగా 'గ్రే లిస్ట్, బ్లాక్ లిస్టు' పద్ధతిలో చర్యలు తీసుకుంటారు. యాంటీ మనీలాండరింగ్ ఎ.యమ్.ఎల్ (అక్రమ నిధులను చట్టబద్ధమైన ఆదాయంగా మార్చుట), కంబేటింగ్ ఫైనాన్షియల్ టెర్రరిజం సి.ఎఫ్.టి (ఉగ్రవాదులు, సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం, పన్ను ఎగవేత సొమ్ము, హవాలా) వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి, కఠిన చర్యలుతీసుకొనే లక్ష్యాలతో ఎఫ్ఎటిఎఫ్ పనిచేస్తుంది. ఐక్యరాజ్యసమితి ప్యానల్ 2020నివేదిక ప్రకారం ప్రపంచ జిడిపిలో సుమారు 2.7శాతం నిధులు అక్రమ రవాణా జరుగుతుంది అని తెలిపారు. దీనిలో భాగంగానే గత కొన్ని దశాబ్దాలుగా ఎఫ్ఎటిఎఫ్ నిబంధనలకు విరుద్ధంగా పాకిస్థాన్ పనిచేస్తుంది అనే కారణంతో 2012-2015, ఫిబ్రవరి 2018 నుంచి నేటివరకూ పాకిస్థాన్‌ను 'గ్రేలిస్ట్' ఉంచుట జరిగింది. ఉగ్రవాదం, అక్రమరవాణా వంటి విషయాల్లో పాకిస్థాన్ ఇటీవల తీసుకున్న చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయి అని భావించిన ఎఫ్ఎటిఎఫ్ పాకిస్థాన్‌ను గ్రే లిస్ట్ నుంచి మినహాయింపు ఇచ్చింది. జి7 దేశాలకు ధీటుగా, 1989లో 37దేశాలు యూరోపియన్ కమిషన్, ది యూరోపియన్ యూనియన్ ఎగ్జిక్యూటివ్ బాడీ, గల్ఫ్ కోపరేషన్ కౌన్సిల్ మొత్తం 29 దేశాలు కలిసి ఎఫ్.ఏ.టి.ఎఫ్‌గా ఏర్పడుట జరిగింది. అయితే భారత్ 2006లో పరిశీలన దేశంగా చేరి, తరువాత 2010లో సభ్యదేశంగా చేరింది. ఈ సభ్యదేశాలు తరచూ సమావేశమై ఆయా దేశాల్లో ఉగ్రవాదం, అక్రమ రవాణా, ఫైనాన్షియల్ విషయాలపై సమీక్ష చేస్తూ, ఏ దేశమైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి, జూన్, అక్టోబర్ నెలలో సమావేశాలు జరుపుతూ ఉంటారు. 'మ్యూచువల్ ఎవాల్యూషన్ రిపోర్టు' ఆధారంగా ముందుకు సాగుతున్నారు. ఏదేశమైనా ఎ.యమ్.ఎల్, సి.ఎఫ్.టి విషయాల్లో భారీఎత్తు అక్రమాలు, అస్తవ్యస్తమైన పద్ధతిలో ఉంటే గ్రేలిస్ట్‌లో ఉంచుతారు. ఏదేశమైనా ఎఫ్ఎటిఎఫ్ నిబంధనలను బేఖాతరు చేస్తూ నడుస్తూ ఉంటే బ్లాక్ లిస్టులో ఉంచుతారు. ఈ రేటింగ్‌ను ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు పరిశీలన చేస్తూ ఉంటాయి. ఈ గ్రే లిస్ట్, బ్లాక్ లిస్టులో ఉన్న దేశాలకు వరల్డ్‌బ్యాంక్, ఎ.డి.బి ఆసియా అభివృద్ధి బ్యాంకు, ఐ.ఎం.ఎఫ్ వంటి సంస్థలు అప్పులు ఇవ్వవు. కావున సభ్యదేశాలు తమతమ దేశంలో ఆర్థికవ్యవస్థ క్రమశిక్షణతో, తప్పులు లేకుండా చూసుకోవాలి. లేకపోతే తీవ్రంగా నష్టపోతారు. అనేక రాజకీయ, దౌత్య, ఆర్థిక, సామాజిక ఆంక్షలు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుంది. ముఖ్యంగా ఉగ్రవాదం, అక్రమ రవాణాపై నిరంతరం అప్రమత్తంగాఉండాలి. ఇటీవల పాకిస్థాన్ 34పాయింట్లు ఆధారంగా చేసుకుని, తమ దేశంలో ఉగ్రవాదులను, ఆర్థిక నేరాలను నియంత్రణ చేస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన డేటాబేస్ కూడా సమర్పించారు. ఆల్‌ఖైదా, తాలిబాన్, జైషే ఈ మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. ఉగ్రవాద నాయకులు హాఫీజ్ సాయిద్, మసూద్ అజర్ ఇదివరకు బహిరంగ సభలో, ప్రదేశాలలో తిరిగే పరిస్థితి. నేడు ఈ పరిస్థితులు లేవు అని తెలిపారు. ఎఫ్ఎటిఎఫ్ అధ్యక్షుడు 'మార్కస్ ప్లయర్' 2021లో పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదులపై తీసుకున్న చర్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, భద్రతా మండలి నియమ నిబంధనలు ప్రకారం పనిచేస్తున్న తీరును పరిశీలించారు. 26/11 నిందితుడు జకియుర్ రెహమాన్ లక్వీని 2021లో, హాఫీజ్ సాయిద్‌ను, 26/11 ప్లానర్ సాజిద్ మిర్‌ను, ఐ.సి814 హైజాక్ చేసిన రౌఫ్ అస్గర్‌ను కోర్టు ముందు నిలబెట్టారు అని తెలిపారు. అయితే 2001 భారత్ పార్లమెంట్‌పై దాడి, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీపై దాడి నిందితుడు ఉరీ, పఠాన్‌కోట్ దాడుల నిందితుడు జేఈయం చీఫ్ మసూద్ అజర్ తమ ఆధీనంలో లేడు అని తెలిపారు. బహుశా అఫ్గానిస్థాన్‌లో ఉండొచ్చు అని తెలిపారు. ఈ విషయాలు పరిశీలన చేసిన ఎఫ్ఎటిఎఫ్ సభ్య దేశాలు పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయాలుపట్ల సంతృప్తి పొందుటచే, గ్రే లిస్ట్ నుంచి పాకిస్థాన్‌ను విముక్తి కలిగించింది. అయితే ఈ సభ్య దేశాలతోపాటు, ప్రపంచ దేశాలు కూడా పాకిస్థాన్ ప్రవర్తనపై నిఘా వేసిఉంచాలి అనికోరారు. దీనికి ప్రధాన కారణం చాలా కాలంగా పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలకు, ఉగ్రవాదులకు, అక్రమ రవాణా, హవాలా వ్యవహారాలకు నిలయంగా మారింది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఈ మచ్చను తొలగించుకొని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. ఇక 2023నుంచి ప్రధాని నరేంద్రమోడీ ఎఫ్ఎటిఎఫ్ దేశాలు ఇచ్చే యమ్ఇఆర్ ఆధారంగా ముందుకు సాగాలి అనితెలిపారు. ముఖ్యంగా ఉగ్రవాదం అంతానికి అందరూ చేయిచేయి కలిపి ప్రపంచాన్ని శాంతి నివాసంచేద్దాం అనితెలిపారు. దీనిలో భాగంగానే 'వెపన్స్ మాస్ డిస్ట్రక్షన్' అమలు చేస్తున్నాం అని ఇటీవలే పార్లమెంట్‌కు భారత విదేశాంగమంత్రి యస్. జయశంకర్ తెలిపారు. భద్రతా సమితి ఎఫ్.ఏ.టి. ఎఫ్ నియమ నిబంధనలు భారత్ తప్పకుండా పాటిస్తుంది అని తెలిపారు. ఇది యుద్ధ సమయంకాదు, అభివృద్ధిశకం అని ఇటీవలే రష్యాఅధ్యక్షుడు పుతిన్‌తో మోడీచెప్పిన సంగతి మరువరాదు. గ్లోబలైజేషన్‌లో భాగంగా ప్రపంచం అంతా 'ఒక కుగ్రామంగా' మారిన నేపథ్యంలో అన్ని దేశాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించుటకు స్నేహ హస్తంతో ముందుకుసాగాలి. ఆయాదేశాల్లో సంఘవిద్రోహశక్తులను, ఉగ్రవాదులను నియంత్రణ చేయాలి. హింస ద్వారా సమాజం నష్టపోతుంది అని చరిత్ర చెబుతోంది అని అందరూ గ్రహించాలి. అహింసోపరమో ధర్మహః' అనే భావన అందరిలో రావాలి. అప్పుడు మాత్రమే ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదం నుంచి అనేక అక్రమాల నుంచి రక్షించగలుగుతాం. లేకపోతే ఎంతో బలమైన అంతర్జాతీయ సంస్థగా ఉన్న 'ఐక్యరాజ్య సమితి' ప్రస్తుతం రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఏమీచేయలేని నిస్సహాయస్థితిలో, ఉత్సవ విగ్రహంగా ఉండుట మనం అందరం ప్రత్యక్షంగా చూస్తున్నవైనం. కావున ప్రతీపౌరున్ని ఆయా దేశాలవారు విద్యావంతులుగా మార్చి, ఉపాధి అవకాశాలు కల్పించుట, మానవ, నైతిక విలువలు పెంచే విధంగా, సహజ అభివృద్ధిలో, సాటి మానవులను సమానంగా చూసేవిధంగా ప్రభుత్వాలు, మీడియా, తల్లిదండ్రులు, పౌర సమాజం తమవంతు కృషి చేయాలి. ●



ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉక్రెయిన్‌పై సైనిక చర్య ఇప్పట్లో ముగియదు: పుతిన్

**మాస్కో, డిసెంబర్ 8:** రష్యా మానవ హక్కుల మండలి వార్షిక సమావేశంలో దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రసంగించారు. ఉక్రెయిన్‌పై సైనిక చర్య ఇప్పట్లో ముగియదని స్పష్టం చేశారు. ప్రస్తుతం అణ్వస్త్రాలను ఉపయోగించే స్థాయిలో పరిణామాలు ఆందోళనకరంగా మారుతున్నాయని పుతిన్ పేర్కొన్నారు. అయితే అణ్వస్త్రాలు ఎప్పుడు ప్రయోగించాలన్న దానిపై తమకు నియంత్రణ ఉందని ఉన్నారు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ మొదటగా అణ్వాయుధాలను వాడబోమని, ఒకవేళ తమపై ఎవరైనా అణుదాడికి పాల్పడితే కచ్చితంగా అణ్వస్త్రం ప్రయోగిస్తామని చెప్పారు. అణుదాడి పేరిట తాము ఎవరినీ బెదిరించడంలేదని, అణ్వస్త్రాల పట్ల తమకు అవగాహన ఉందని తెలిపారు. తమ వద్ద అత్యాధునిక అణ్వాయుధాలు ఉన్నాయని, అయితే తమ అణ్వాయుధాలేవీ విదేశాల్లో లేవని పుతిన్ స్పష్టం చేశారు. అమెరికా మాత్రం తన అణ్వాయుధాలను టర్కీలో ఉంచిందని ఆరోపించారు. కాగా పుతిన్ వ్యాఖ్యలను అమెరికా ఖండించింది. అణ్వాయుధాలపై రష్యా ఇష్టానుసారం మాట్లాడుతోందని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి నెడ్ ప్రైస్ పేర్కొన్నారు. రష్యా వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంతో కూడుకున్నవని విమర్శించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 235, ముగ్గురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,74,190

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 235 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,74,190 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,39,299 మంది కోలుకోగా 4244 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,647కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,066కి చేరగా,79,87,402 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,866కి చేరింది.అందులో 67,53,851 మంది కోలుకున్నారు.71,514మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,470కి చేరింది.అందులో 40,29,535మంది కోలుకున్నారు.40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,230కి చేరింది.అందులో 35,56.089 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



# సిఎం రేసులోకి పలువురు నేతలు

## ప్రతిభాసింగ్, విక్రమాదిత్యలు రంగప్రవేశం

**సిమ్లా, డిసెంబరు 8:** అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలుసాధించి అధికారం చేపట్టేందుకు చేస్తున్న కృషిలో ఇపుడు సిఎం అభ్యర్థి ఎవరన్నది ఉత్కంఠ బయలుదేరింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా రాష్ట్రపార్టీ చీఫ్‌ప్రతిభా సింగ్ ఇపుడురేసులో ఉన్నారు. కాంగ్రెస్‌కు సీనియర్ నాయకుడుగాను, సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగానుపనిచేసిన దివంగత నేత వీరభద్రసింగ్ సతీమణిగా ఆమెకు రాష్ట్రంలో ఎంతోపేరు ఉంది. ఆమె కుమారుడు ఎమ్మెల్యే విక్రమాదిత్యసింగ్ కూడా ఇపుడు సిఎం రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. మాజీ సిఎం కుమారుడిగాను, ఒక తల్లికి తనయుడిగా రాష్ట్రంలో అత్యున్నతపదవిని ఆమెకు కల్పించాలని తాను ఆశిస్తున్నట్లు విక్రమాదిత్య ఈసందర్భంగాపేర్కొన్నారు. కేవలం తనయునిగానే కాకుండా పార్టీలో బాధ్యతకలిగిన నాయకుడిగా కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నిర్ణయాన్ని తాము గౌరవించాల్సిందేనని ప్రజలు కోరుకున్న నాయకుడినే సిఎంగా నియమించేందుకు పార్టీ నిర్ణయిస్తుందని తాను ప్రగాఢవిశ్వాసంతో ఉన్నట్లు తెలిపారు. రామ్‌పూర్ భూషహర్ రాజకుటుంబీకులుగా ముద్రపడిన సింగ్ కుటుంబలో ఇపుడుప్రతిభాదేవిసింగ్‌పేరు సిఎం పదవికి ఎక్కువ వినిపిస్తోంది. కాగా ఈ ఎన్నికల్లో సిమ్లా రూరల్‌స్థానంనుంచి విక్రమాదిత్య ఎన్నికయ్యారు. ప్రభుత్వం ఇకపై వీరభద్రసింగ్ నమూనా అభివృద్ధిని అమలుచేస్తామని, స్వర్గంలో ఉండి ఇపుడు ఆయన ఎంతో సంతోషిస్తారని ఆయనవెల్లడించారు. ప్రస్తుతం మండి నియోజకవర్గంనుంచి ప్రతిభాసింగ్ లోక్‌సభ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. వీరభద్రసింగ్‌మరణంతో ఆస్థానం ఖాళీని ప్రతిభాసింగ్ భర్తీచేసారు.

వీరితోపాటే మరో ఇద్దరు ముఖ్యమంత్రిపదవికి పోటీపడుతున్నారు. ప్రస్తుత శాసనసభా విపక్షనేత సుఖ్‌వీందర్‌సుకు, ముఖేస్ అగ్నిహోత్రిలు కూడా సిఎం పదవిరేసులో ఉన్నారు. పార్టీఫిరాయింపులకు లోనుకాకుండా హిమాలయ రాష్ట్రంలో కాంగ్రెస్ పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. పార్టీ పరిశీలకులు రాజీవ్‌శుక్లా మాట్లాడుతూ ఎమ్మెల్యేందరినీ చండీఘర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సిమ్లాకు 90 కిలోమీటర్లదూరంలో శిబిరం నిర్వహిస్తారు. కాంగ్రెస్‌పార్టీ 40 సీట్లకుపైగా గెలిచింది. మెజార్టీ మార్కు 35కు ఐదుసీట్లు అదనంగా గెలిచింది. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో మెజార్టీమార్కుకు కేవలం ఆరుసీట్లు మాత్రమే అధికంగా ఉండటంతో ఏక్షణంలో అయినా బిజెపి కొనుగోళ్లను ముమ్మరంచేస్తుందన్న సందేహాలు పార్టీకి లేకపోలేదు.అందుకోసమే జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు శుక్లా తెలిపారు. హైకమాండ్ ఎమ్మెల్యేలతో సంప్రదించిన తర్వాతనే సీఎం అభ్యర్థిని నిర్ణయిస్తుందని తెలిపారు. ఎన్నికైన ఎమ్మెల్యేలను రాజస్థాన్ లేదా ఛత్తీస్‌ఘర్‌కు తరలిస్తారని ముందు భావించారు. ఈ రెండురాష్ట్రాలు కాంగ్రెస్ పాలనలోనే ఉన్నాయి. అయితే పార్టీ మార్జిన్ పెరిగినందున ఇపుడు ఆ అవసరం లేదని భావిస్తున్నారు. ఎమ్మెల్యేలతో ఛండీఘర్‌లో సమావేశం ఏర్పాటు చేసామన్నారు. అన్ని ప్రాంతాలనుంచి అక్కడకు సులువుగా చేరుకోగలుగుతారని అన్నారు. మరో ఇద్దరుపరిశీలకులు ఛత్తీస్‌ఘర్ సిఎం భూపేష్ భాగెల్, హర్యానా నేత భూపీందర్ హుడాలు కూడా ఛండీఘర్‌కు చేరుకుంటారన్నారు. ఇప్పటికే ఎన్నికైన అనేకమంది అభ్యర్థులు సిమ్లాలోని ప్రతిభాసింగ్ నివాసానికి చేరుకుంటున్నారు. కాంగ్రెస్ ఇన్‌ఛార్జి తాజిందర్ సింగ్‌బిట్టు మాట్లాడుతూ మానాయకులందరినీ మేం చండీఘర్‌కు తరలిస్తున్నామని బిజెపి కొనుగోళ్ల వ్యవహారంపై ఇప్పటినుంచే నిఘా ఉంచామని చెప్పారు. ప్రధాని స్వరాష్ట్రం గుజరాత్‌లో చావుతప్పి కన్నులొట్టబోయినట్లు గెలిచిన కాంగ్రెస్‌కు హిమాచల్‌లో గెలవడం అనేది ప్రతిష్టాత్మకమే.

# ఉచిత హామీలను గుప్పించిన వారిని గుజరాత్ తిరస్కరించింది

## ఆప్‌పై అమిత్ షా విమర్శలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఢిల్లీ వెలుపల పంజాబ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ అదే ఊపులో గుజరాత్‌లో కూడా సత్తా చాటాలని యత్నించింది. ఈ క్రమంలో గుజరాత్ ఎన్నికల ప్రచారం సమయంలో ఆప్ అధినేత కేజ్రీవాల్ ఎన్నో ఉచిత పథకాల హామీలను గుప్పించారు. ఆల్ ఫ్రీ అన్నట్లుగా మేనిఫెస్టోను విడుదల చేశారు. బిజెపి మాత్రం ఉచితాల జోలికి వెళ్లలేదు. ఎన్నో ఫ్రీబీస్ ప్రకటించినప్పటికీ ఆప్‌కు గుజరాత్ ప్రజల నుంచి మద్దతు లభించలేదు. 182 స్థానాలకు గాను కేవలం ఐదు స్థానాల్లోనే ఆప్ ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా సెటైర్లు వేశారు. ఉచితాలను ప్రకటించిన వారిని గుజరాత్ తిరస్కరించిందని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి గుజరాత్ అపూర్వమైన విజయాన్ని అందించిందని చెప్పారు. ఉచితాలు ఇస్తామనే వారు, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు తమకు వద్దని గుజరాత్ స్పష్టంగా చెప్పిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న బిజెపి పక్షాన రాష్ట్రం నిలిచిందని చెప్పారు. మహిళలు, యువత, రైతులు అందరూ కూడా బిజెపిను మనస్ఫూర్తిగా కోరుకున్నారనే విషయం ఎన్నికల ఫలితాలతో వెల్లడయిందని అమిత్ షా అన్నారు. గుజరాత్ ఎప్పుడూ కూడా చరిత్ర సృష్టిస్తూనే ఉంటుందని చెప్పారు. మోడీ నాయకత్వంలో గత రెండు దశాబ్దాల కాలంలో అభివృద్ధికి సంబంధించిన అన్ని రికార్డులను గుజరాత్ బద్దలు కొట్టిందని, అందుకు గుజరాత్ ప్రజలు బిజెపిని గెలుపుతో ఆశీర్వదించారని అన్నారు.

నరేంద్ర మోడీ అభివృద్ధి మోడల్‌పై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఈ గెలుపు నిదర్శనమని చెప్పారు.





# సముద్రంలో ట్రాఫిక్ జామ్

## ఆగిపోయిన అనేక నౌకలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** భారత్‌తో పాటు ప్రపంచంలోని అనేక దేశాలకు ముడి చమురు రవాణా చేస్తున్న నౌకలు నల్లసముద్రంలో టర్కీ జలాల్లో చిక్కుకున్నాయి. చమురు ట్యాంకర్ల బీమా పత్రాల తనిఖీ ప్రక్రియను టర్కీ మార్చిన తర్వాత ఈ సమస్య తలెత్తింది. ప్రపంచ మార్కెట్‌లకు లక్షలాది బ్యారెళ్ల ముడిచమురును తీసుకెళుతున్న అనేక నౌకలను టర్కీ అడ్డుకోవడంతో గత కొద్దిరోజులుగా సముద్రంలో చిక్కుకుని ముందుకు వెళ్లలేకపోతున్నాయి. జీ7 దేశాల రష్యా ముడి చమురు ధర పరిమితిని నిర్ణయించిన తర్వాత టర్కీ బీమాకు సంబంధించి కొత్త నిబంధనను జారీ చేసింది. ఓడలో లోడ్ చేయబడిన చమురు బ్యారెల్‌కు 60 డాలర్లు లేదా అంతకంటే తక్కువ ధరకు కొనుగోలు చేయబడింది. నౌకల నుండి గ్యారెంటీ కవర్‌ను బీమా కంపెనీలు చూపించాలని టర్కీ ఇప్పుడు డిమాండ్ చేస్తోంది. జీ7 దేశాలు రష్యా క్రూడ్‌పై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని విధించాయి. రష్యన్ చమురు దీనికంటే ఖరీదైనది కాదు. భారతదేశానికి చమురును రవాణా చేసే ట్యాంకర్‌లో ఒక మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురు లోడ్ చేయబడింది. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత రష్యా ముడిచమురుపై ధరల పరిమితిని విధించాలని అమెరికా నాయకత్వంలోని అనేక దేశాలు డిమాండ్ చేస్తున్నాయి. ముడి చమురును ఖరీదైన ధరలకు అమ్ముతూ రష్యా చాలా లాభాలు గడిస్తున్నదని, ఉక్రెయిన్ యుద్ధానికి వినియోగిస్తోందని ఆరోపిస్తున్నాయి. ఇటీవల జీ7 దేశాల సమూహం దాని మిత్ర దేశాలు, రష్యా చమురు ధరలపై బ్యారెల్‌కు 60 డాలర్ల పరిమితిని నిర్ణయించడానికి ఆమోదించాయి. టర్కీ కూడా నాటోలో సభ్యదేశం. అందుకే ఇప్పుడు రష్యా చమురుపై విధించిన ధర పరిమితిని అమలు చేసేందుకు ముడిచమురు గుండా వెళ్లే నౌకలను నిలిపివేసింది. టర్కీ కొత్త పత్రాలను అడిగిన తర్వాత కనీసం 20 కార్గో షిప్‌లు 18 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును మోసుకెళ్లి బోస్ఫరస్, డార్డనెల్లెస్ షిప్పింగ్ స్ట్రెయిట్‌ల గుండా వెళ్లడానికి రోజుల తరబడి వేచి ఉన్నాయి. అంతకుముందు టర్కీ అధికారులు బీమా కంపెనీ వెబ్‌సైట్‌లో ముడిచమురుతో నిండిన నౌకల బీమా పత్రాలను చూసిన తర్వాత మాత్రమే నౌకను బయలుదేరడానికి అనుమతించేవారు. కానీ అమెరికా, ఇంగ్లండ్ ఒత్తిడితో టర్కీ అలా చేయడం మానేసింది. నల్లసముద్రంలో చిక్కుకున్న చాలా సరుకు రవాణా నౌకలు యూరప్‌కు ముడి చమురును తీసుకువెళుతున్నాయి.

అదే సమయంలో కొన్ని ట్యాంకర్లు భారతదేశం, దక్షిణ కొరియా, పనామాకు వెళుతు న్నాయి. 19 ట్యాంకర్లలో కజకిస్తాన్ నుండి సిపిసి క్రూడ్ ఉంది. మరోవైపు భారతదేశానికి చమురును తీసుకువస్తున్న ట్యాంకర్‌లో ఒక మిలియన్ బ్యారెళ్ల రష్యన్ ముడి చమురు లోడ్ చేయబడింది.

# 65.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

## 66.52 లక్షల మందికి చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, డిసెంబరు 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రతిరోజూ చిన్నదేశాల్లో ఈకేసుల పెరుగుదల ఎంతో ఆందోళన కలిగిస్తోంది.గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 65.17 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.52 లక్షలమంది చనిపోయారు. మరో 37,272 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.79కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.71 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.97 కోట్లమందికికరోనాసోకి 19.65 లక్షలమంది చనిపోయారు. మరో 7760 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 23. 37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 40.08 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.97కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.68 లక్షలమంది చనిపోయారు. మరో 8817మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 11.49 కోట్లకుపైగా నమోదు కాగా మరో 32.21 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.08 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.01 లక్షలమంది చనిపోయారు. మరో 9513 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 82.13 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 65.56 కోట్లకుపైగా నమోదుకాగా 13.37 లక్షలమంది చనిపోయారు.మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,44,579 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,147 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,37,454 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు.19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.31 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 22,459 మంది చనిపోయారు.

# ఆప్‌కు జాతీయ హోదా ఇచ్చిన గుజరాత్ ప్రజలు

## ఎన్నికల ఫలితాలపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** గుజరాత్ ప్రజలు తమ పార్టీకి జాతీయ హోదా కల్పించారని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ పేర్కొ న్నారు. దేశంలో కొన్ని పార్టీలకు మాత్రమే దక్కిన జాతీయ హోదా తమ పార్టీకి కూడా లభించిందని, ఒక చిన్న, పిన్నవయసు పార్టీకి జాతీయ హోదా దక్కడం ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు. కేవలం పదేళ్లలోనే జాతీయ పార్టీ హోదాను సాధించడం తమ పార్టీకి ఎంతో గర్వకారణం అని పేర్కొన్నారు. గుజరాత్‌లో తమ పార్టీకి 13శాతం ఓట్లు వచ్చాయని, వరుసగా నాలుగోరాష్ట్రంలోకూడా ఆరుశాతానికి మించి ఓట్లు సాధించామని అన్నారు. జాతీయ పార్టీ హోదా సాధించేందుకు ముఖ్యమైన పరిమితిని అధిగమించగలిగామని అన్నారు. తమ పార్టీకి ఢిల్లీ, పంజాబ్‌లలో ప్రభుత్వాలున్నాయని, రాష్ట్రపాటి హోదా అప్పటికే సాధించామని, గోవాలో రెండుసీట్లుసాధించడంతోపాటు 6.77శాతం ఓట్లను సాధించగలిగామన్నారు. అదే గుజరాత్‌లోకూడా 13శాతం ఓట్లు సాధించి ఐదుస్థానాలు గెలుచుకోవడం ద్వారా తమ పార్టీకి జాతీయ హోదా కల్పించగలిగామన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఒకటిశాతం ఓట్లు సాధించింది. ముక్కోణపుపోటీలో బిజెపి కాంగ్రెస్‌లమధ్యనే పోటీ నడిచింది. అలాగే ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన భారీ మెజార్టీ, విజయం తమ పార్టీకి ప్రజల్లో ఉన్న ఆదరణను రుజువుచేస్తున్నదని కేజ్రీవాల్ పేర్కొన్నారు. రెండురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గుజరాత్‌లో ఐదుస్థానాలు దక్కించుకోగలిగిన ఆమ్ ఆద్మీ హిమాచల్‌ప్రదేశ్‌లో ఒక్కస్థానం కూడా సాధించలేకపోయిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసావహిస్తామని ప్రజామోదంకోసం మరింతగా కృషిచేస్తామని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో రవీంద్ర జడేజా భార్య గెలుపు

**సిమ్లా, డిసెంబరు 8:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించిందే జరుగుతోంది. వార్ వన్ సైడ్ అయింది. భారతీయ జనతా పార్టీ తిరుగులేని మెజారిటీని సాధిస్తోంది. థంపింగ్ విక్టరీని అందుకోనుంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా బిజెపి దిమ్మతిరిగే స్థాయిలో అసెంబ్లీ స్థానాలను తన ఖాతాలో వేసుకుంటోంది. కాంగ్రెస్ గానీ, ఆమ్ ఆద్మీ పార్టీ గానీ ఏ మాత్రం ప్రభావాన్ని చూపలేకపోయాయి. పూర్తిగా చేతులెత్తేశాయి. గుజరాతీయులు ఈ రెండు పార్టీలకు ఘోరంగా తిరస్కరించారు. గంపగుత్తగా బిజెపికి ఓటు వేశారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, పటిదార్ ఉద్యమ నాయకుడు హార్దిక్ పటేల్, టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా భార్య రివాబా జడేజా ఘన విజయం సాధించారు. తమ ప్రత్యర్థులపై తిరుగులేని మెజారిటీని సాధించారు. భూపేంద్ర పటేల్ ఏకంగా 1,07,960 ఓట్ల తేడాతో తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ అమీ యజ్ఞిక్‌ను ఓడించారు. అహ్మదాబాద్ రీజియన్ పరిధిలోని ఘట్లోడియాలో ఆయన పోటీ చేసిన విషయం విదితమే. ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఇసుదాన్ గఢ్వీ కూడా పరాజయాన్ని చవి చూడాల్సి వచ్చింది. ఖంబాలియా నియోజకవర్గం నుంచి పోటీ చేసిన ఆయన బిజెపి అభ్యర్థి ములుభాయ్ బేరా చేతిలో పరాజయాన్ని చవిచూశారు. కాగా అందరి దృష్టినీ ఆకర్షించిన మరో నియోజకవర్గం జామ్ నగర్ నార్త్. ఇక్కడ బిజెపి అభ్యర్థిగా రివాబా జడేజా పోటీ చేశారు. విజయబావుటాను ఎగరవేశారు. రవీంద్ర జడేజా భార్య ఆమె. రివాబాను గెలిపించుకోవడానికి రవీంద్ర జడేజా విస్తృతంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనేక రోడ్‌షోలు, బహిరంగ సభలను నిర్వహజించారు. ఆ శ్రమ వృథా కాలేదు. రివాబా జడేజాకు ఘన విజయాన్ని అందించాయి. రవీంద్ర జడేజా రాజకీయాల్లో కూడా తనకు తిరుగులేదని నిరూపించుకున్నట్లయింది. బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లకుండా భార్యను గెలిపించుకోవడానికి రవీంద్ర జడేజా ఎన్నికల్లో ప్రచారం చేస్తోన్నారనే విమర్శలు ఎదురైనప్పటికీ, వాటిని ఏ మాత్రం పట్టించుకోలేదు.



అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్స్ వేసిన అంచనాలన్నీ వాస్తవ రూపాన్ని దాల్చాయి. ఈ ఎన్నికల్లో బిజెపి కనీసం 120 నుంచి 140 స్థానాల్లో విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. దీనికి మించిన ఫలితాలు వెలువడుతున్నాయి. 182 అసెంబ్లీ స్థానాలు ఉన్న గుజరాత్‌లో బిజెపి 150కిపైగా నియోజకవర్గాలను దక్కించుకుంటోంది. బిజెపి ప్రభంజనం ముందు అటు కాంగ్రెస్ గానీ, ఇటు ఆమ్ ఆద్మీ పార్టీ గానీ నామ మాత్రంగా మిగిలాయి. దాదాపుగా తుడిచిపెట్టుకుపోయాయి.



# మైన్‌పురి ఉప ఎన్నికలో రికార్డు మెజార్టీతో డింపుల్ యాదవ్ గెలుపు

**లక్నో, డిసెంబరు 8:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఉప ఎన్నికల్లో మాజీ సిఎం అఃలేశ్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. మైన్‌పురి లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల సమాజ్ వాదీ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగిన డింపుల్ ఘన విజయం సాధించారు. డింపుల్ తన సమీప బిజెపి అభ్యర్థి రఘురాజ్ షాక్యాపై 2 లక్షలకుపైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకుడు ములాయం సింగ్ యాదవ్ మరణంతో ఈ నియోజకవర్గానికి ఉప ఎన్నిల అనివార్యమైంది. దీంతో ఆయన కోడలు, ఎస్పీ అధినేత, మాజీ సిఎం అఃలేష్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ బరిలో దిగారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు గురువారం వెలువడ్డాయి. 2019 ఎన్నికల్లో ములాయం సింగ్ యాదవ్ 94 వేలకుపైగా ఓట్ల ఆధిక్యంతో బిజెపి అభ్యర్థి ప్రేమ్ సింగ్‌పై విజయం సాధించారు. ఇప్పుడు డింపుల్ యాదవ్ రెండు లక్షలకుపైగా మెజార్టీనితో గెలుపొందడం విశేషం. సమాజ్‌వాదీ పార్టీ కంచుకోటగా ఉన్న మైన్‌పురికి డిసెంబర్ 5న ఉప ఎన్నిక జరిగింది. 56శాతానికిపైగా ఓటింగ్ నమోదైంది. ఎస్పీకి 64.2 శాతం ఓట్లు కాగా, బిజెపికి 34.1శాతం ఓట్లు వచ్చాయి. దీంతో ఎస్పీ శ్రేణులు సంబురాలు చేసుకుంటున్నారు. మరోవైపు రాంపుర్ సదర్ నుంచి ఎస్పీ అభ్యర్థి అసిమ్ రాజా, బిజెపి అభ్యర్థి ఆకాశ్ సక్సేనాపై ఆధిక్యంలో ఉన్నారు. ఈ నియోజకవర్గంలో 33శాతం కంటే తక్కువగా ఓటింగ్ నమోదు కావడం విశేషం.

# ఎనిమిదో గ్రామాన్ని దత్తత తీసుకున్న ప్రధానిమోడీ

## వారణాసిపరిధిలోని కుర్హువా గ్రామానికి ఇక మహర్దశ

**వారణాసి, డిసెంబరు 8:** ప్రధాని నరేంద్రమోడీ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసి నియోజకవర్గంలో మరో గ్రామాన్ని దత్తత తీసుకున్నారు. నియోజకవర్గంలో గత వరదల్లో తీవ్రంగా నష్టపోయిన కుర్హువా గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ జయంతిసందర్భంగా ప్రారంభించిన సంసద్ ఆదర్శగ్రామ్‌యోజన కింద ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలోను ఈ దత్తత గ్రామాల స్వీకరణను ప్రారంబించారు. మోడీ తన నియోజకవర్గంలో ఇప్పటికే ఏడు గ్రామాలను దత్తత తీసుకున్నారు. వాటిలో శరవేగంగా అభివృద్ధి నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు తాజాగా వారణాసి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కుర్హువా గ్రామాన్ని దత్తత తీసుకున్నారని జిల్లా ముఖ్య అభివృద్ధి అధికారి హిమాంశు నాగ్‌పాల్ వెల్లడించారు. కుర్హువా గ్రామ చీఫ్ రమేష్ సింగ్ ప్రధాని నిర్ణయాన్ని స్వాగతించారు. ఇకపై తమ గ్రామంలో వెల్లువలా అభివృద్ధి జరుగుతుందని, మౌలికవసరుల కల్పనపెరుగుతుందని సంతోషం వ్యక్తంచేసారు. జిల్లాకేంద్రానికి 18 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుర్హువా గ్రామం ఇపుడు కొత్త తరహా అభివృద్ధివైపు అడుగులువేస్తోంది. జిల్లా యంత్రాంగం మొత్తం ఇపుడు కుర్హువా గ్రామంలో మకాం వేసి అభివృద్ధిప్రణాళికల మ్యాప్‌ను రూపొందిస్తున్నాయి. 2023:24 సంవత్సరంలో ఇక్కడ చేప ట్టే అభివృద్ధి పనులను ప్రధాని స్వయంగా పరిశీలనచేస్తారు. సురక్షిత మంచినీరు, తారురోడ్లు, విద్యుత్ నిరంతర సరఫరా, పాఠశాల, వైద్య సౌకర్యాలు, స్వచ్ఛత, బ్యాంకులు, ఎటిఎంలు ఏర్పాటు జరుగుతాయి. గ్రామంలో అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని స్థానికులంటారు.

# పెండింగ్ కేసుల ట్రాకింగ్ కోసం మొబైల్ యాప్

**న్యూఢిల్లీ, డిసెంబరు8:** భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటోంది. ఈ క్రమంలో మొబైల్ యాప్ 2.0ని ప్రారంభించినట్లు సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ ప్రకటించారు. న్యాయాధికారులు, ప్రభుత్వ విభాగాలు తమ కేసులను ట్రాక్ చేయడానికి ఇది వీలు కల్పిస్తుందని ఆయన చెప్పారు.



ఈ కొత్త వెర్షన్ యాప్‌తో ప్రభుత్వ శాఖలు తమ పెండింగ్ కేసులను చూడవచ్చని ఆయన తెలిపారు. గూగుల్ ప్లే స్టోర్‌లో యాప్ 2.0 అందుబాటులోకి వస్తుందని చంద్రచూడ్ ప్రకటించారు. అదనపు ఫీచర్లతో యాప్‌ను తయారు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీన్ని ఉపయోగించి న్యాయాధికారులు, వివిధ కేంద్రమంత్రిత్వ శాఖలకు చెందిన నోడల్ ఆఫీసర్లు తమ కేసులను ట్రాక్ చేసుకునేందుకు వీలు ఉంటుందన్నారు. నోడల్ అధికారులు సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కేసులు, స్టేటస్ ఆర్డర్‌లు, తీర్పులు, దాఖలు చేసిన ఏవైనా ఇతర పత్రాలను యాప్‌లోకి వెళ్లి పరిశీలించవచ్చని తెలిపారు.

# ప్రజల తీర్పును గౌరవిస్తాం

## రాజీనామాచేసిన సిఎం జైరామ్‌ఠాకూర్

**సిమ్లా, డిసెంబరు 8:** హిమాలయరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధించడంతో ఓటమిని అంగీకరించిన బిజెపి ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ గురువారం తన రాజీనామాను రాష్ట్ర గవర్నర్‌కు అందచేసారు. ప్రజలతీర్పును గౌరవిస్తామని, నారాజీనామాను గవర్నర్‌కు అందచేస్తున్నట్లు సిఎం ఠాకూర్ మీడియాకు వివరించారు. అసెంబ్లీఎన్నికల్లో సేరజ్ ఈస్ట్‌స్థానంనుంచి పోటీచేసి జైరామ్‌ఠాకూర్ గెలిచిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ రాష్ట్రంలో మెజార్టీ మార్కును సాధించలేకపోయింది. 25 స్థానాలను గెలుచుకున్న బిజెపి మరోపదిస్థానాలు తక్కువ పడ్డాయి. అదేసమయంలోకాంగ్రెస్ పార్టీ పుంజుకుని 40స్థానాలు కైవసంచేసుకుంది. ఇతరులు మూడుస్థానాల్లో గెలుపొందారు. దీనితో బిజెపి ఓటమిని గౌరవప్రదంగా అంగీకరించింది. ప్రభుత్వానికి పూర్తిసహకారం అందిస్తామని జైరామ్ ఠాకూర్‌ప్రకటించారు.



## పౌర సరఫరాల కార్పొరేషన్ చైర్మన్‌గా సర్దార్ రవీందర్‌సింగ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొ రేషన్ చైర్మన్‌గా కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్‌సింగ్ నియిమితులయ్యారు. ఆయన ఈ పదవిలో రెండు సంవత్సరాలు పదవిలో ఉండనున్నారు. ఈ మేరకు గురు వారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. చైర్మన్‌కు ఆఫీస్, సిబ్బంది,వాహనం,ఇతర సౌకర్యాలు కల్పించాలని ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖకు సూచించింది. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు సర్దార్ రవీందర్ సింగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు దేశవ్యాప్తంగా కార్యకర్తలకు మనోధైర్యం

### పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** బిజెపి గుజరాత్‌లో భారీ మెజారిటీతో గెలిచినా, హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారం కోల్పోవడం బిజెపి, మోడి,అమిత్ షాలకు చెంపపెట్టు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షలు నిరంజన్ అన్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు మనోధైర్యం కలిగించిందన్నారు. కాంగ్రెస్‌కు పట్టం కట్టిన హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజల తీర్పుతో కాంగ్రెస్ ముక్త్ భారత్ అసాధ్యమని తేలిందన్నారు. అనువజ్ఞుడైన కాంగ్రెస్ నూతన అధ్యక్షలు మల్లికార్జునఖర్గే నేతృత్వంలోని సోనియాగాంధీ సలహాలతో, రాహుల్, ప్రియాంకగాంధీల సహకారంతో కాంగ్రెస్ పార్టీ రాబోయే రాష్ట్ర శాసనసభలు, లోకసభల ఎన్నికలలోపు ప్రజామోదాన్ని పొందుతుందన్నారు.

## బిసి బడ్జెట్‌ను 20వేల కోట్లకు పెంచండి

### ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** బిసిల బడ్జెట్‌ను 20వేలకోట్లకు పెంచాలని ఆర్థికశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ రామకృష్ణారావును కలిసి చర్చలు జరిపినట్లు జాతీయ బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి ఆర్.కృష్ణయ్య తెలిపారు. ఈమేరకు గురువారం ప్రిన్సి పల్ సెక్రటరీని మర్యాద పూర్వకంగా కలిసి బిసి డిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బడ్జెట్‌లో బిసి కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం రూ.4వేలకోట్లు కేటాయించాలని, అలాగే కాలేజీ కోర్సులు చదివే బిసి విద్యార్థుల మొత్తం ఫీజుల స్కీంను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ఈఏడాది ప్రతిఅసెంబ్లీ నియోజకవర్గంలో అదనంగా రెండు బిసిగురుకుల పాఠశాలలు, పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌ను పెంచాలని కోరామన్నారు. అలాగే విదేశీ విద్య స్టైఫండ్‌కింద అర్హులందరికీ స్టైఫండ్ ఇవ్వడానికి బడ్జెట్‌ను 60 కోట్ల నుంచి 300కోట్లకు పెంచాలని, బిసి స్టడీ సర్కిల్‌కు 200 కోట్లు కేటాయించి అర్హులందరికీ డిఎస్సీ, పోలీస్ ఎస్ఐ, గ్రూప్ 1,2,3,4 సివిల్స్, బ్యాంకింగ్ రైల్వే ఇతర పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నేటితో గడువు పూర్తి

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గం ఓటరు నమోదు చేసుకోవడానికి ఈనెల 9వ తేదితో గడువు పూర్తవుతుందని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ తెలిపారు. శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ముసాయిదా ఓటరు జాబితాను నవంబరు 23న ప్రకటించిన నేపథ్యంలో జాబితాలో పేర్లు తప్పుల సవరణకు, అర్హత ఉండి ఇప్పటి వరకు నమోదు చేసుకోనివారు నమోదుకు డిసెంబరు 9 నాటికి తుదిగడువు ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఓటరు నమోదు కోసం ఫారం.19, అభ్యంతరాలు, పేరు తొలగించేందుకు ఫారం.7 తప్పొప్పుల సవరణ కోసం ఫారం.8 ద్వారా అంజేయాలన్నారు. పూర్తి వివరాలకు అసిస్టెంట్ ఎలక్రోల్ అధికారిగానీ డిజిగ్నేట్ అధికారిని సంప్రదించవచ్చునన్నారు. ఆన్‌లైన్ ద్వారా ceo.telangana.nic.in నమోదు చేసుకోవచ్చునన్నారు. ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత అధికారితో కౌంటర్ సిగ్నేచర్ చేసిన ధృవీకరణ పత్రాలను జత చేయాల్సి ఉంటుందని, హైదరాబాద్, జిహెచ్ఎంసి కమిషనర్ తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 9

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 9 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,166 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5324మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,59,367 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,36,994మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 16 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 61కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో6 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణ ఇంటర్ పబ్లిక్ ఎగ్జామ్స్‌కు సంబంధించి ఆలస్య రుసుంతో పరీక్ష ఫీజును చెల్లించేందుకు మరోసారి గడువు పొడిగించారు. రూ.100 ఆలస్య రుసుంతో ఈనెల 12వ తేదీ వరకు ఫీజు చెల్లించొచ్చని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో పాటు గతంలో ఫెయిలైన విద్యార్థులు, ఒకేషనల్ కోర్సుల విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించొచ్చని బోర్డు తెలిపింది. వచ్చే ఏడాది మార్చిలో ఇంటర్ వార్షిక పరీక్షలను నిర్వహించనున్నారు. ఇంటర్ రెగ్యులర్ విద్యార్థులు రూ.500 పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ గ్రూపుల విద్యార్థులు ప్రాక్టికల్ పరీక్షల నిమిత్తం అదనంగా రూ.210 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ విద్యార్థులు రూ.710 చెల్లించాల్సి ఉంటుంది.

# సింగరేణిపై మాట తప్పిన మోడీ

### బొగ్గు గనుల వేలం ప్రకటనపై మండిపడిన మంత్రి కెటిఆర్

### సింగరేణి ప్రైవేటీకరణ అంటే రాష్ట్రాన్ని కుప్పకూల్చడమే



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి ఆయువు పట్టైన సింగరేణి ఉసురు తీసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, అందుకే సింగరేణి బొగ్గు గనులను ప్రైవేటుకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకంట్ల తారక రామారావు ఆరోపించారు. తక్కువ కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలుస్తూ, అద్భుతమైన అభివృద్ధి ప్రస్తానాన్ని కొనసాగిస్తున్న తెలంగాణపై కక్ష కట్టి, ఢిల్లీలో బిజెపి కేంద్ర ప్రభుత్వం అడుగడుగున అడ్డుకునే ప్రయత్నం చేస్తుందన్నారు. గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగానే ఎన్నో రోజులు నుంచి టిఆర్ఎస్ పార్టీ చెబుతున్నట్లుగానే సింగరేణిలో బొగ్గు గనులను ప్రైవేటుపరంచేసే ప్రయత్నాలను మోడీ ప్రభుత్వం ముమ్మరం చేసిందన్నారు. తాజాగా పార్లమెంటులో బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలంగాణలోని నాలుగు సింగరేణి బొగ్గు గనులను వేలం వేస్తున్నట్లు చేసిన ప్రకటనపై కెటిఆర్ మండిపడ్డారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి తెలంగాణ ఏర్పాటుకు వ్యతిరేకంగా అనేక సార్లు వ్యాఖ్యలు చేయడం, అన్ని రంగాలను తెలంగాణ దెబ్బతీసే ప్రయత్నాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. అయితే కెసిఆర్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులను దాటుకుని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలుస్తున్న తెలంగాణను దెబ్బతీసేందుకు దొడ్డిదారిన కేంద్రం కుట్రలు చేస్తుంద న్నారు. అందులో భాగంగానే తెలంగాణ కొంగు బంగారం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఆయువుపట్టు అయిన సింగరేణిని ప్రైవేటీకరించే ప్రయత్నంచేస్తుందన్నారు.

ఇదే కేంద్ర ప్రభుత్వం గుజరాత్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు మాత్రం నామినేషన్ పద్ధతిన గుజరాత్‌లో భారీగా లిగ్నైట్ గనులను కేటాయించిందన్నారు. గుజరాత్‌లో మాదిరే తెలంగాణలో సింగరేణికి సైతం బొగ్గు గనులను కేటాయించాలంటూ తమ ప్రభుత్వం అనేక రోజులుగా కోరుతున్నప్పటికి కేంద్రం పెడచెవిన పెడుతుందన్నారు. ఎప్పటి మాదిరే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గుజరాత్‌కి ఒక న్యాయం తెలంగాణలోని సింగరేణికి ఇంకొక న్యాయం అన్నట్లుగా పక్షపాతంలో ప్రభుత్వం వ్యవహరిస్తూ తీరని అన్యాయం చేసిందన్నారు. ప్రధానమంత్రిగా పదవి పీటంపై కూర్చోగానే గుజరాత్‌పై పక్షపాతంతో 2014 ఆగస్టులో లిగ్నైట్ గనులను గుజరాత్‌మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. ఆ తరువాత సంవత్సరం జూలై 27వ తేదిన కేంద్రం, లిగ్నైట్ బొగ్గు గనులను గుజరాత్ సంస్థకుకేటాయించిందన్నారు.

ఇప్పటికే సింగరేణిని ప్రైవేటీకరించే కుట్రలపై ఉద్యోగులు, కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారని, వారికి టిఆర్ఎస్ పార్టీ ప్రతిసారి అండగా ఉంటుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మొండిగా గనుల వేలంపైన ముందుకు వెళితే టిఆర్ఎస్ పార్టీ తప్పకుండా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటంచేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమం సింగరేణి నుంచి ఉవ్వెత్తున ఎగినట్లుగానే, మరోసారి కేంద్రానికి వ్యతిరేకంగా సింగరేణి గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరో ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. సింగరేణి మెడపై కేంద్ర ప్రైవేటు కత్తి పెడిగే బిజెపి సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై ప్రజలు వేటు వేయడం ఖాయమన్నారు.

సింగరేణి భుజంపై నుంచి తెలంగాణ ప్రజలపై గన్ను పెడుతున్న కేంద్ర ప్రభుత్వం తీరుని ప్రజలుగమనిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతనిధ్యం వహించే పార్లమెంటు సభ్యుడు కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత విధానాలు వ్యతిరేకంగా గొంతు ఎత్తాలని, తెలంగాణ ప్రజలు తమ నిబద్ధతను చాటుకోవాలన్నారు. తమ ఎంపిలు బొగ్గు వేలం అంశంపై పార్లమెంటులో నిలదీస్తారన్నారు. తెలంగాణ ఆర్థిక సామాజిక జీవనాడిపై దెబ్బకొట్టాలని చూస్తున్న కేంద్రం కుట్రలపై పోరాడేందుకు కలిసి రావాలంటూ మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు.

# ఆర్టీసిలో డ్రైవర్ల కొరత

### ఉన్న వారిపైనే పనిభారం, ఒత్తిడి

### కొత్త నియామకాలు చేపట్టని యాజమాన్యం

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ)లో డ్రైవర్ల కొతర పట్టి పీడిస్తోంది. దశాబ్దాల తరబడి ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంతో మిగిలిన డ్రైవర్లపై పని భారం, వత్తిడి పెరుగుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొత్త బస్సులు కొనుగోలు చేయాలని యాజమాన్యం నిర్ణయం తీసుకున్నా డ్రైవర్ల నియామకాన్ని మాత్రం జరపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆర్టీసీలో 2011లో 11 వేల మంది డ్రైవర్లు, కండక్టర్లను కాంట్రాక్ట్ పద్దతిలో నియామకం జరిగింది. తదుపరి అప్పటి నుండి డ్రైవర్ల నియామకాన్ని చేపట్ట లేదు. ప్రస్తుతం సంస్థలో 45 వేల మంది పనిచేస్తుండగా, వీరిలో 17 వేల మంది డ్రైవర్లు ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా వివిధ డిపోల నుండి 232 మంది డ్రైవర్లను సంస్థ యాజమాన్యం హైదరాబాద్‌కు తీసుకొచ్చినా, జిల్లాల్లో మళ్లీ కొరత ఏర్పడుతోంది. కరోనా నేపథ్యంలో హైదరాబాద్‌లో సిటీ బస్సులను తగ్గించి వాటిలో పనిచేస్తున్న 232 మంది డ్రైవర్లను జిల్లాలకు పంపించింది. అయితే డ్రైవర్ల కొరత కారణంగా వివిధ జిల్లాల్లోని ఆర్టీసీ డిపోలకు బదిలీ చేసిన వారందరరినీ తిరిగి హైదరాబాద్ డిపోల్లో విధుల్లో చేరాల్సిందని ఉత్తర్వులు జారీ చేసింది. మరోపక్క సంస్థలో పెద్ద సంఖ్యలో డ్రైవర్లు పదవీ విరమణ చేయడం, మెడికల్ లీవులు, స్వచ్ఛంద పదవీ విరమణకు పాల్పడటం వంటి వాటితో ఈ ప్రభావం బస్ సర్వీసులపై చూపడమే కాకుండా ప్రస్తుతం ఉన్న డ్రైవర్లపై పెను భారం పడుతోంది. డ్రైవర్ల కొరత కారణ:గా ఉన్న వారికి సెలవులు లేకపోవడమే కాకుండా అదనపు పని గంటలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో పలువురు డ్రైవర్లు మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపు

- గాంధీభవన్‌లో టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్న పార్టీ నేతలు
- శుభాకాంక్షలు తెలిపిన పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి
- మారుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం: భట్టి



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హిమాచల్ ప్రదేశ్‌లో మంచి మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ విజయసాధించడంపై దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతుందని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క అన్నారు. పార్టీ ఘనవిజయం సాధించడంపై గాంధీభవన్‌లో బాణా సంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్, గ్రేటర్ హైదరాబాద్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖరరెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. దేశంలో కాంగ్రెస్ పట్ల ప్రజలు సానుకూల వైఖరి ఉందన్న విషయం అర్ధ అవుతుందని నేతలు అన్నారు.

దేశంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తాయన్నారు. మరోవైపు హిమాచల్‌లో పార్టీ ఘన విజయంపై కాంగ్రెస్ బృందానికి నాయకులకు, కార్యకర్తలకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ హిమాచల్ ప్రదేశ్‌లో మంచి మెజార్టీతో కాంగ్రెస్ విజయం సాధించడం దేశంలో మారుతున్న రాజకీయ పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. హిమాచల్ ప్రదేశ్ ఓటర్లకు, కాంగ్రెస్ విజయం కోసం కృషి చేసిన కేడర్‌కు అభినందనలు తెలిపారు. మోడిచేస్తున్న ఆకృత్యాలు, అరాచకాలను సహించలేని హిమాచల్ ప్రదేశ్ ప్రజలు బిజెపిని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశాలు ఉన్నప్పటికీ దేశ ప్రధాని, దేశ అధికార యంత్రాంగం గుజరాత్‌లో మోహరించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. తప్పుడుప్రచారంతో విజయం సాధించిన బిజెపిది గుజరాత్‌లో నైతిక గెలుపుకాదన్నారు. ఎన్నికల ప్రచారంలో మోడి ప్రధాని స్థాయి మరిచిపోయి గుజరాత్ ప్రతినిధిలా మాట్లాడారు.

# నాడు స్వరాష్ట్ర ఆకాంక్ష.. నేడు స్వదేశ స్వావలంబన

### రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్వీట్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** తెలంగాణ రాష్ట్ర సమితి... భారత రాష్ట్ర సమితిగా ఆవిర్భవించిన నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తన స్పందనను గురువారం సాయంత్రం ట్వీట్ ద్వారా తెలియజేశారు. నాడు తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమ పార్టీగా ఆవిర్భవించి ప్రజా పోరాటాలతో స్వరాష్ట్ర గమ్యాన్ని చేరింది. నాలుగున్నర కోట్ల మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన పార్టీగా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఃంచబడింది. తన ప్రాణాన్ని పణంగా పెట్టిన ఉద్యమ నేత కెసిఆర్ ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం... కేంద్ర మంత్రులు... నీతి అయోగ్‌లు దేశానికి రోల్ మోడల్,ఆదర్శమని తెలంగాణను ఎన్నోసార్లు అభినందించారు అని హరీశ్‌రావు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రం సాధించిన అనేక రంగాల్లో అద్భుతమైన విజయం సాధించినట్లుగానే దేశాన్ని కూడా అదే మార్గంలో తీసుకెళ్లాలి. దేశంలో మార్పు తేవాలి అని సిఎం కెసిఆర్ తలపెట్టిన మహా యజ్ఞం ఇది. దేశ రాజకీయాల్లోకి టిఆర్ఎస్ పోవాలని బిఆర్ఎస్ పార్టీగా మారుస్తూ గత అక్టోబర్ నెలలో విజయ దశమి పర్వదినాన బిఆర్ఎస్ పార్టీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. గురువారనాడు అధికారికంగా కేంద్ర ఎన్నికల సంఘం పార్టీ పేరు మార్పును ధృవీకరించడం సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు,పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి స్పూర్తితో రాబోయే రోజుల్లో దేశంలో మార్పు కోరుకుందామని పేర్కొన్నారు. దేశ ప్రజలు స్వావలంబన సాధించేలా అడుగేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

## సన్నరకం వరి రైతన్న పంట పండింది!

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలంలో సాగు చేసిన సన్న రకం వరి ధాన్యం పంట పండింది. ఈ సన్న రకాలకు మద్దతు ధర మించి రేట్లు పలుకుతున్నాయి. వ్యాపారులు సన్న రకం ధాన్యాన్ని పోటీ పడి మరీ కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కంటే ప్రైవేటు వ్యాపారులు ఎక్కువ ధర ఇవ్వడంతో వీరి వద్దే సన్న రకం ధాన్యం ఎక్కువగా అమ్ముడుపోతోంది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు 2,060 రూపాయలు ఉంటే బహిరంగ మార్కెట్‌లో సన్న రకం ధాన్యం ధర 2,300 రూపాయల నుండి 2,600 రూపాయల వరకూ అమ్ముడవుతోంది. గత నెల మొదటి వరంలో మద్దతు ధర పలికిన సన్న రకం వరి ధాన్యాం క్రమేపీ పెరుగుతూ వస్తోంది. తేమ శాతం, నాణ్యత మంచిగా ఉన్నా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర మాత్రమే చెల్లిస్తున్నారు. దీనికి తగినట్లుగా వాటికి సంబంధించిన సొమ్ము కూడా వారాల తరబడి జాప్యం జరుగుతోంది. ప్రైవేటు వ్యాపారులు అయితే మద్దతు ధర మీద దాదాపు 600 రూపాయల వరకూ క్వింటాలుకు అదనంగా కొనుగోలు చేస్తుండగా, సొమ్మును కూడా వెంటనే రైతులకు చెల్లిస్తున్నారు. దీంతో సన్న రకాల వరి ధాన్యాన్ని ప్రైవేటు వ్యాపారులకే అమ్మేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

### సెల్‌ఫోన్ అతిగా వాడవద్దన్నందుకు

## భవనంపై నుంచి దూకి గృహిణి ఆత్మహత్య

**హైదరాబాద్ (కుత్బుల్లాపూర్), డిసెంబరు 8, ప్రభాతవార్త:** స్మార్ట్‌ఫోన్‌కు పాస్‌వర్డు పెట్టి గంటల తరబడి వాడకంపై యువ జంట మధ్య తలెత్తిన వివాదం గృహిణిని బలి తీసు కున్న సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతల్ శ్రీసాయికాలనీలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కడప జిల్లా పులివెందులకు చెందిన గంగా ప్రసాద్‌రెడ్డితో విజయవాడకు చెందిన శైలు(20)తో ఈ సంవత్సరం అక్టోబరు 16న వివాహం అయ్యింది. భర్త గంగాప్రసాద్‌రెడ్డి జీడిమెట్లలోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తుండటంతో చింతల్ శ్రీసాయికాలనీలో ఓ అద్దె ఇంట్లో వుంటున్నారు. భార్య శైలు తరచూ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగిస్తూ భర్తను పట్టించుకోకపోవడం పట్ల వీరిద్దరిమధ్య గొడవ జరిగేది. ఆమె సెల్‌ఫోన్ అదేపనిగా ఉపయోగించటంతోపాటు భర్త తన ఫోన్ వివరాలను తెలుసుకోకుండా స్మార్ట్‌ఫోన్‌కు పాస్‌వర్డ్ పెట్టి పడుకునేది. దీనితో వీరిద్దరి మధ్య రెండు నెలలుగా ఘర్షణ జరుగుతుండగా బుధవారం రాత్రి స్మార్ట్‌ఫోన్ ఉపయోగంపై భార్యాభర్తల మధ్య మ్రీ ఘర్షణ జరిగింది. దాంతో విసిగిపోయిన భర్త గంగాప్రసాద్‌రెడ్డి భార్య శైలుపై తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశాడు. దీనితో తీవ్ర మనస్తాపానికి గురైన శైలు భవనంపైకిఎక్కి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. దీనిని చూసిన భర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆత్మహత్య చేసుకున్న శైలు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. స్మార్ట్‌ఫోన్ వాడవద్దంటూ హెచ్చరించిన భర్తపై కోపంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ వస్తే తప్ప శైలు ఆత్మహత్యపై పూర్తి వివరాలు తెలుపలేమని పోలీసులు తెలిపారు. ఈ మేరకు జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ మన్మధ్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఒయులో మహిళపై అత్యాచారం

### నిందితుడి అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు

**హైదరాబాద్ (మెట్టుగూడ), డిసెంబరు 8, ప్రభాతవార్త:** యువకుడు ఓ మహిళను ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేసిన ఘటన చిలుకలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. చిలుకలగూడకు చెందిన షారుఖ్ (25) ఓ మహిళ (45)ను తన బైకుపై ఎక్కించుకున్నాడు. చిలుకలగూడ పిఎస్ పరిధి లోని ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించిన చెట్ల పొదల్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా ఎవరికి చెప్పవద్దని బాధిత మహిళను బెదిరించాడు. ఆమె ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి తనపై అత్యాచారం చేసిన వ్యక్తిపై గురువారం ఫిర్యాదు చేసింది. దీంతో బాదితురాలి ఫిర్యాదు మేరకు అత్యాచారం చేసిన షారుఖ్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దార్యాప్తు చేస్తున్నారు.

## గుజరాత్ ఫలితాల ప్రభావం తెలంగాణపై ఉంటుంది!

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** గుజరాత్‌లో బిజెపి ఘన విజయం సాధించిందని, ఈ ఫలితాల ప్రభావం తెలంగాణపై ఉంటుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదలచేశారు. గుజరాత్ రాష్ట్రంలో బిజెపి ఘన విజయం సాధించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఎవరు ఎన్ని కుట్రలుచేసినా గుజరాత్ ప్రజలు బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడి నాయకత్వంపై నమ్మకం ఉంచి ఇంతటి ఘన విజయాన్ని కట్టబెట్టారన్నారు. వరుసగా ఏడో సారి బిజెపికి పట్టం కల్పించిన కల్పించిన గుజరాత్ ప్రజలకు దన్యవాదాలు తెలిపారు.

# పంట నష్టపరిహారం కోసం సర్కార్‌పై ఒత్తిడి

### ● ప్రగతిభవన్‌కు పోస్టుకార్డుల ఉద్యమం ● రైతు స్వరాజ్య వేదిక

**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన పంటలకు పరిహారం కోసం రాష్ట్ర సర్కార్‌పై వత్తిడి తెచ్చేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. భారీ వర్షాలు, తెగుళ్లు తదితర ప్రకృతి వైరీత్యాలతో పంటలు దెబ్బతిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏ ఏటికాయేడు ఈ నష్టాలు పెరిగి రైతు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఈ నేపధ్యంలో ప్రగతి భవన్‌కు పోస్టు కార్డుల ఉద్యమాన్ని చేపడుతున్నట్లు గురువారం ఒక ప్రకటనలో రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి, వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఈ నెలాఖరులోపు 10 వేల పోస్టు కార్డులను ప్రగతి భవన్‌కు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా నుండి రైతులతో ఉత్తరాలు రాయించి వాటిని ప్రగతి భవన్‌కు పంపాలని నిర్ణయించినట్లు రైతు స్వరాజ్య వేదిక పేర్కొన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 2020లో ప్రకృతి వైపరీత్యాలతో తెలంగాణలో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేసింది. పరిహారం ఇచ్చేందుకు దాదాపు 600 కోట్ల రూపాయలు కావాలని కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసినట్లు గుర్తు చేశారు. అలాగే 2021, 2022 సంవత్సరాల్లో అయితే పంట నష్టానికి సంబంధించి కనీసం లెక్కలు కూడా వేయలేదని తెలియచేశారు. ఈ విధంగా మూడేళ్లుగా పంటలకు జరిగిన నష్టంపై తమకు సంబంధం లేదన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానంగా 2020కు సంబంధించి పంట నష్ట పరిహారం విషయంలో హైకోర్టు ఆదేశాలను పాటించాలని, 2021, 2022 సంవత్సరాల్లో జరిగిన పంట నష్టం లెక్కలు తీయాలని, వీటికి సంబంధించి రైతులకు పరిహారం ఇవ్వాలనేది తమ ప్రధాన డిమాండ్ అని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే వచ్చే మార్చి నెల వరకూ పోస్ట్ కార్డుల ఉద్యమాన్ని కొనసాగించనున్నట్లు రైతు స్వరాజ్యవేదిక ప్రతినిధులు వివరించారు. రాష్ట్రంలో ఫసల్ బీమా అమలు చేయకపోవడం, పంట నష్ట పరిహారం ఇవ్వకపోవడంపై పోస్ట్ కార్డుల ద్వారా నిరసన తెలియచేస్తామని వెల్లడించింది. ఈ పోస్ట్ కార్డుల ఉద్యమం తదుపరి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోయినట్లయితే తదుపరి కార్యాచరణను రూపొందించనున్నట్లు రైతు స్వరాజ్య వేదిక ప్రతినిధులు వెల్లడించారు.

## ఛీటింగ్ సూత్రధారులెవరు?

తిరుమలేశుని దర్శన టిక్కెట్ల వ్యవహారం

సంచలనం రేకెత్తిస్తున్న దళారుల బాగోతం




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులకు ఏడుకొండలస్వామి దర్శనం తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం సులభతరం చేస్తున్నా. కొందరు దళారులు అడ్డదారులు వెతుకుతూ సామా న్యభక్తులను మోసగిస్తూనే ఉన్నారు. ఇందుకు టిటిడిలోని కొందరు సిబ్బంది ప్రమేయం ఉందనే కోణంలో టిటిడి విజిలెన్స్ వింగ్ విభాగం గుర్తిం చింది. పలు రకాల దర్శన టిక్కెట్లను నకిలీవి సృష్టించి వాటిని మార్ఫింగ్ చేసి ఆ టిక్కెట్లపై సామాన్యభక్తులను సుప్రభాతం, తోమాల, విఐపి బ్రేక్ దర్శనాలకు పంపుతుండటంతో తిరుమలలో నకిలీ టిక్కెట్లు పట్టుబడుతున్నాయి. తీగలాగితే డొంక కదిలిందనే చందంగా తమిళనాడు,కర్నాటక, తెలుగురాష్ట్రాల్లోనూ దళారులు సులభంగా నకిలీ దర్శన టిక్కెట్లు మార్ఫింగ్ చేసి దండుకొంటుండటం టిటిడిని కుదిపేస్తోంది. తాజాగా తమిళనాడు సేలం లోని ఓ దళారి విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లను నకిలీవి సృష్టించడం, ఇందుకు టిటిడిలో ఓ సిబ్బంది పాత్ర ఉండటం సంచలనం కలిగిస్తోంది. అయితే టిటిడి వర్గాల్లో ఈ ఉదం తం మరింత చర్చనీయాంశంగా మారింది. సాధా రణంగా రాజ్యాంగహోదాలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు వారివారి వ్యక్తిగత కార్యదర్శులు, వ్యక్తిగత అసిస్టెంట్‌లు తమకు తెలిసిన,కావలసిన వారికి తిరుమల ఏడుకొండల వెంకన్న దర్శనాలకు సిఫార్సు లేఖలు ఇస్తారు. ఈ లేఖలపై జారీఅయిన టిక్కెట్లపై సంబంధిత భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ 1 ద్వారా ఆలయంలోనికి చేరుకుంటారు. ఇక్కడ దర్శన టిక్కెట్లను తనిఖీ చేసి,స్కానింగ్ చేసే సిబ్బంది వాటిని నిశితంగా పరిశీలించి అనంతరం దర్శనానికి అనుమతిస్తారు. ఇక్కడ టిక్కెట్లు స్కానింగ్ చేసే సమయంలోనే ఒరిజనల్ టిక్కెట్లు, నకిలీవా తేల్చేస్తారు. ఎవరైనా నకిలీ వినియోగించిన మార్ఫింగ్ చేసిన టిక్కెట్లతో వచ్చినపుడు అక్రమాలు వెలుగుచూస్తుంటాయి. లేకుంటే కొందరు సిబ్బంది భక్తుల రద్దీని బట్టి షరామామూలే అన్నట్లు పంపే స్తారనే విమర్శలు లేకపోలేదు. తాజాగా సుప్రభా తం, తోమాల, విఐపి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు మార్ఫింగ్ చేసి విక్రయించినవి పట్టుబడ్డాయి. దీంతో టిటిడి అధికారులు, విజిలెన్స్ వింగ్ అప్రమత్త మైంది. దీనిపై క్షుణ్ణంగా విచారణ చేపట్టేందుకు ఆదే శించారు. స్వామివారి దర్శన టిక్కెట్లను మార్ఫిం గ్‌చేసి విక్రయించడం వెనుక అసలు సూత్రధా రులను పట్టుకునేందుకు టిటిడి విజిలెన్స్, తిరు మల పోలీసులు రంగం సిద్దంచేశారు. ఇలా ఎంత మంది భక్తులు మార్ఫింగ్ టిక్కెట్లతోనే దర్శనం చేసుకున్నారనేది టిటిడి విజిలెన్స్,తిరుమల పోలీసుశాఖకే విస్మయం కలిగిస్తోంది.

## 22న నాగర్‌కర్నూలు జడ్పీ చైర్మన్ ఎంపిక

ఎన్నిక షెడ్యూల్ విడుదల, 15న నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8: నాగర్ కర్నూలు** జిల్లా పరిషత్ చైర్మన్ ఎంపిక కోసం ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలైంది. డిసెంబర్ 15న నోటిఫికేషన్ విడుదల చేసి, ఇదే నెల 22న జెడ్పీ చైర్మన్ ఎంపిక పూర్తి చేసేలా స్థానిక సంస్థల ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించింది. జెడ్పీ చైర్మన్‌గా ఉన్న పద్మావతికి ముగ్గురు సంతానమున్న కారణంగా ఆమె ఎన్నికను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆమె చైర్మన్ పదవి నుంచి తప్పుకున్నారు. ఎన్నిక అక్రమమని కోర్టు నిర్ధారించడంతో తాను ప్రాతినిధ్యం వహించిన తెలకపల్లి జెడ్పీటీసీ పదవి నుంచి కూడా వైదొలిగారు. దీంతో జెడ్పీ చైర్మన్ ఇన్‌చార్జ్ బాధ్యతలు చారకొండ జెడ్పీటీసీ బాలాజీ సింగు చేపట్టారు. హైకోర్టు తీర్పు మేరకు పదద్మావతి కంటే తక్కువ ఓట్లతో ఓడిపోయిన సుమిత తెలకపల్లి జెడ్పీటీసీగా ప్రమాణ స్వీకారం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో మొత్తం 20 జెడ్పీటీసీ స్థానాలు ఉండగా 16 స్థానాలు టిఆర్‌ఎస్, 4 స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. స్పష్టమైన మెజారిటీ ఉన్న టిఆర్ఎస్ చైర్మన్ పీఠం ఎవరికి అప్పగిస్తుందనేది చర్చనీయాంశమైంది. జెడ్పీ చైర్మన్‌గా కల్వకుర్తి జెడ్పీటీసీ భరత్ ప్రసాద్ ఎంపిక లాంఛనమే అన్న చర్చ జరుగుతోంది. విద్యావంతుడు యువకుడైన భరత్ ప్రసాద్‌ను జెడ్పీ చైర్మన్ పీఠంపై కూర్చోబెట్టాలనే ఆలోచనతో టిఆర్‌ఆస్ అధిష్ఠానం ఉన్నట్లు సమాచారం.




## అంతరిక్ష కేంద్రం సమీపంలో తుఫాను వాతావరణం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 8 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ షార్ పరిసర ప్రాంతాల్లో మాండూస్ తుపాను వాతావరణం కనిపిస్తోంది. గురువారం సాయంత్రానికి ఈ ప్రాంతంలో పట్టపగలే చిమ్మ చీకట్లు కమ్ముకొని వాతావరణం భయపెడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావం ఏపీలోని దక్షిణ తీరప్రాంతంపైనే ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే హెచ్చరికలు జారీచేసి ఉన్నారు. అటు తమిళనాడు ఉత్తరప్రాంతాన్ని కూడా ఆ రాష్ట్రప్రభుత్వం అప్రమత్తం చేసింది. శ్రీహరికోట సమీపంలో తీరం దాటు తుందని కొన్ని మీడియా ఛానళ్ల ప్రసారం చేయడంతో షార్ పరిసర ప్రాంత ప్రజ లు కూడా అప్రమత్తం అయ్యారు. దీనికి తగ్గట్లు పులికాట్ దీవుల్లోనూ గత మూడు రోజులుగా రెవెన్యూ అధికారులు పర్యటించారు. షార్‌కు దగ్గరలో ఉన్న కొరిడి, కొల్లపట్టు, దామరాయ, పేర్నాడు దీవుల్లోనూ, ఇటు వేనాడు, ఇరకం దీవుల్లోనూ సూళ్లూరుపేట, తడ మండలాల రెవెన్యూ సిబ్బంది పర్యటించి తుపాను జాగ్రత్తలు తెలియజేశారు. పులికాట్ జాలర్లను ఇప్పటికే వేటకు వెళ్లవద్దని విస్తృతంగా ఆయా గ్రామ సచివాలయాల సిబ్బంది ద్వారా తెలియజేశారు. దీనికితోడు గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరప్రాంతాలకు చెందిన జిల్లాల కలెక్టర్లతో తుపాను గురించి మాట్లాడారు. ఇటు విశాఖ, అటు చెన్నై వాతావరణ హెచ్చరికల కేంద్రం వారు కూడా మరో రెండురోజుల పాటు వా యుగుండం ప్రభావం తీవ్రంగా ఉంటుందని తెలిపారు. గురువారం సాయంత్రానికి చెన్నై, కారైకల్ మధ్యలో మాండూస్ కేంద్రీకృతమై ఉందని, 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ఈ కేంద్రాల వారు హెచ్చరికలు జారీ చేసి ఉన్నారు.

# పాతబస్తీకి 'మెట్రో' ఎప్పుడిస్తారు?

- ఎయిర్‌పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత వారికి ఉన్నదా?
- ఎంఎంటిఎస్ రెండోదశ నిధులు ఎప్పుడు చెల్లిస్తారు?: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు శంకుస్థాపన చేయటానికి సిద్ధమవుతున్న తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ రక్తం ఏరులైపారినా మెట్రో నిర్మాణాన్ని చేపట్టనీయం, ఎవ్వరికి ఒక్క గజం కూడా తిరగనీయమంటూ గతంలో తాను చేసిన హెచ్చరికలను ఈ సందర్భంగా ఒక్కసారి గుర్తు చేసుకుంటే బాగుంటుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇలాంటి హెచ్చరికలతో హైదరాబాద్‌లో మెట్రో నిర్మాణానికి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిన వ్యక్తికి ఇప్పుడు ఎయిర్‌ఫోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా అన్నది ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే బాగుంటుందన్నారు. మెట్రోఫేజ్-2లో భాగంగా చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి మెట్రో ఫేజ్-1లో భాగంగా ఎంజిబిఎస్ నుంచి ఫలకునుమా వరకు ఓల్డ్ సిటీ మీదుగా 5.2 కిలోమీటర్ల పొడవునా నిర్మించవలసిన మెట్రోలైన్‌నుపూర్తి చేయడం మాట అటుంచితే ఇంత వరకు పనులను కూడా ఎందుకు ప్రారంభించలేదో స్పష్టం చేయాలన్నారు. ఓల్డ్ సిటీ మెట్రో పనులను ప్రారంభించకుండా ఎయిర్‌పోర్టు మెట్రో పనులకు శంకుస్థాపన చేయడానికి సిద్ధమవడం చూస్తుంటే తమ అనధికారిక మిత్రులు ఓవైసి మాటకు కట్టబడి ఓల్డ్ సిటీ ప్రజలకు మెట్రోను దూరం చేయాలని నిశ్చయించుకున్నట్లు స్పష్టమవు తుందన్నారు.

మెట్రో ఫేజ్-1 నిర్మాణంలో భాగంగా వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కింద దాదాపు రూ.1500కోట్లు ఇవ్వడానికి కేంద్రం అంగీకారం తెలిపిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.1200 కోట్లు నిధులను విడుదల చేసిందన్నారు. ఓల్డ్ సిటీలో మెట్రో పనులను ప్రారంభిస్తే మిగితా నిధులనుకూడా ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, కెసిఆర్ ప్రభుత్వం ఆ విధంగా ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం మూలంగా నిర్మాణ వ్యయం పెరుగుదలకు కారణమవుతుందన్నారు. ఈ పెరుగుతున్న నిర్మాణ వ్యయం, నిర్మాణం చేపట్టిన కంపెనీకి కూడా భారంగా మారుతుందన్నారు. దీనికి అనుగుణంగా మెట్రో ప్రయాణికులపై చార్జీల పెంపు భారం పడే అవకాశం ఉందన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి గతంలో లేఖలురాసినప్పటికీ ఎంటువంటి స్పందన లేదన్నారు. హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రోడ్డు రవాణా మార్గాలకు అదనంగా మెరుగైనా రవాణా సదుపాయాలను కల్పించాలన్నారు. హైదరాబాద్‌లో రైలు మార్గ ఉన్న అన్ని ప్రాంతాలకు కూడా ఎంఎంటిఎస్ సేవలను పొడగించాలని 2010లో నిశ్చయించుకున్న భారతీయయ రైల్వే 2/3 వంతు వ్యయాన్ని భరించటానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిన తరువాత రైల్వే బోర్డు ఆమోదంతో 2012-13లో రూ.816.55 కోట్లు అంచనా వ్యయంతో ఎంఎంటిఎస్ ఫేజ్-2 ప్రాజెక్టును మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాథమిక అంచనా వ్యయం ప్రకారం ప్రాఎక్టు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.544.37 కోట్లను, కేంద్ర ప్రభుత్వం రూ.272.18 కోట్లను ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు.

ఎంఎంటిఎస్ రెండవ దశ ప్రాజెక్టు పూర్తి కావడానికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సి న మిగిలిన నిధులకు సంబంధించి కెసిఆర్ ప్రభుత్వానికి నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ ఎటువంటి స్పందన లేదన్నారు. రూ.800కోట్ల రూపాయలతో పూర్తి చేయటానికి సహకరించిన కెసిఆర్ ప్రభుత్వం, రూ.6250కోట్లతో ఎయిర్‌పోర్టుకు మెట్రో ప్రాజెక్టును మూడు సంవత్సరాల కాలంలో ఏవిధంగా పూర్తిచేయగలతో హైదరాబాద్ ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. ముందస్తు ఎన్నికల వెళ్లాలని తహతహలాడుతున్న కెసిఆర్ ఎన్నికల ప్రణాళికలో భాగంగానే ఈ బూటకపు వాగ్దానాలను చేస్తూ గతంలో ఇచ్చిన హామీలనే ఇప్పుడు తిరిగి కొత్తగా చెబుతూ, కొత్తగా ఏదో చేస్తున్నానని చూపిస్తూ తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. తన ఎన్నికల ప్రణాళికలో భాగంగా ఫాంహౌజ్‌ను వదిలి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బహిరంగ సభలనుపెట్టి అన్ని కోట్లు ఇస్తాం, ఇన్ని కోట్లు ఇస్తామంటూ తనదైన శైలిలో మరోసారి తెలంగాణ సెంటిమెంటును ప్రజలలో రేకెత్తించాలని చూస్తున్నారు.

# తిరుమలలో అవినీతి రాజ్యం!?

## దుమారం రేకెత్తిస్తున్న రమణదీక్షితుల ట్వీట్



**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలలో అవినీతి రాజ్య మేలుతోందని,దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో వివిధ కులాలకు చెందిన 54 కుటుంబాలు వంశపారంపర్యంగా సేవలు చేస్తున్నాయి. 30/87 యాక్ట్‌తో వీరిని తొలగించారు. ప్రస్తుతం తిరుమల లో అవినీతి రాజ్యమేలుతోందంటూ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో గౌరవ ప్రధాన అర్చకులుగా వ్యవహరిస్తున్న డాక్టర్ ఏవి రమణదీక్షితులు చేసిన ట్వీట్ తాజాగా వివాదాస్పదంగా మారి దుమారం రేపుతోంది.అయితే తిరుమలలో ఎవరు,ఎలా ఇక్కడ అనే అంశాలు దీక్షితులు తన ట్వీట్‌లో వెల్లడించక పోవడం కొసమెరుపు. గతంలోనూ టిటిడిలో బ్రా హ్మణ వ్యతిరేక శక్తులున్నాయని, వారు ఆలయ విధానాలతో బాటు అర్చక వ్యవస్థను నాశనం చేసే లోపు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ముఖ్య మంత్రి జగన్‌ను కూడా ట్వీట్‌లో రమణదీక్షితులు ట్యాగ్ చేశారు. అంతకుముందు వంశపారంపర్య అర్చకత్వానికి సంబంధించి ఏకసభ్య కమిటీ ఇచ్చిన నివేదికపై ప్రకటన చేస్తారని అర్చకులు భావిం చారన్నారు. అయితే ఈ విషయంపై గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటన చేయకపో వడంతో అర్చకులను తీవ్రనిరాశపరిచిందని దీక్షితులు వ్యాఖ్యానించారు. మళ్లీ తాజాగా తిరుమలలో అవి నీతి రాజ్యమేలుతోందని ట్వీట్ చేయడం సంచనం కలిగిస్తోంది. 2018లో టిటిడిలో అప్పటి ప్రభుత్వం, పాలకమండలి పెద్దలు వంశపారంపర్య అర్చక వ్యవ స్థలేదని, 60యేళ్లు పైబడిన వారిని పదవీ విర మణపేరుతో తొలగించిన విషయం సంచలనం కలి గించింది. ఈవియంపై అప్పట్లోనే ఆలయ ప్రధాన అర్చకులుగా వ్యవహరించిన రమణదీక్షితులు మీడి యాకెక్కడం, ప్రధాన న్యాయస్థానాలను ఆశ్రయిం చడం, ప్రస్తుత ముఖ్యమంత్రి ,అప్పటి ప్రతిపక్షనేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసి వంశపారంపర్య అర్చకుల సమస్యలు విన్నవించారు. అర్ధాంతరంగా తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకునేలా తనవంతు కృషి చేశారు. ఈ నేపథ్యంలో 2019లో రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్ట డం, ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ బాధ్యతలతో తిరుమల తిరుపతి దేవస్థానంలో వంశపారంపర్య అర్చకులకు న్యాయం చేశారు. అప్పటికే ఆలయ ప్రధాన అర్చకుల నియామకం జరిగిపోవడంతో డాక్టర్ రమణదీక్షితులును గౌరవ ప్రధాన అర్చకు లుగా ప్రభుత్వం నియమించిన విసయం విదితమే. అయితే కొంతవరకు రమణదీక్షితులు టిటిడి అధి కారులు, పాలకమండలి తీరుపై అసహనం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. తాజా ట్వీట్ ఎక్కడకు దారితీ స్తుందో చూడాల్సిందేనని టిటిడి వర్గాలు చర్చిం చుకుంటున్నాయి.

## తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో

## సేవా టిక్కెట్ల ధరల పెంపు!?: మండిపడుతున్న భక్తులు



**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి శ్రీపద్మా వతి అమ్మవారి ఆలయంలో పలు సేవా టిక్కెట్ల ధరలు పెంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సామాన్యభక్తులకు అమ్మవారి దర్శనం, సేవలను మరింత సులభతరం చేయాల్సి న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఏకంగా సేవా టిక్కె ట్ల ధరలు పెంపుదల చేయడం ఎంతవరకు మంచి దనే అసహనం చెందుతున్నారు. గతంలో తిరుమల ఆలయంలో పలు రకాల సేవాటిక్కెట్లు ధరల పెం పుపై ప్రతిపాదనలు సిద్దంచేసిన టిటిడి యాజ మాన్యం చర్చల దశలోనే దేశవ్యాప్తంగా ఉన్న భక్త ల నుంచి విమర్శలు, నిరసన వెల్లువెత్తడంతో వెన క్కుతగ్గారు. ప్రస్తుతం మళ్ళీ టిటిడి అనుబం ధంగా వున్న తిరుమల శ్రీవారి ఆలయం తరువాత పెద్ద సంఖ్యలో తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు. సరాసరి రోజుకు 30వేలమంది వరకు భక్తులు అమ్మవారిని దర్శించుకుంటున్నారు. తిరుమల తరహాలోనే తిరుచానూరులో అమ్మవారి ఆలయంలో సేవలు, దర్శనం,నిత్యకైంకర్యాలు జరిపిస్తున్నారు. తాజాగా అమ్మవారి ఆలయంలో 100 రూపాయలు విఐపి టిక్కెట్ కొనుగోలుచేసి క్యూలైన్లో వెళ్ళే భక్తులను ఇప్పుడు సుపథం పేరుతో 200 రూపాయలు టిక్కెట్ పెంచడం మంచిదికాదని భక్తులు చెబు తున్నారు. అలాగే అమ్మవారి కుంకుమార్చనసేవ 200 రూపాయలు టిక్కెట్‌పై ఇద్దరు భక్తులను అనుమతించే టిటిడి అధికారులు ఆ ధరను 250 రూపాయలు పెంచి ఒక్కరికే దర్శనం కల్పిస్తామని చెబుతున్నారని భక్తులు అసహనం చెందుతున్నారు. పెద్దసంఖ్యలో కానుకల రూపంలో టిటిడికి ఆదాయం సమకూరుతున్నా సామాన్యభక్తుల దర్శనాల సేవా టిక్కెట్ల ధరలు తిరుచానూరు ఆలయంలో పెంచడంపై పెదవివిరుస్తున్నారు. తిరుమలేశుని దర్శించుకున్న సామాన్యభక్తులు తప్పనిసరిగా తిరుచానూరు పద్మావతి అమ్మవారిని దర్శించుకునేందుకు వెళుతున్నారు. ఈ సేవా టిక్కెట్ల, దర్శనాల ధరల పెంపు నిర్ణయాన్ని వెన క్కు తీసుకోవాలని శ్రీవారి భక్తుడు పి.నవీన్ కుమార్‌రెడ్డి కోరారు.

## బిజెపితోనే దేశప్రగతి:పురందేశ్వరి



**ఒంగోలు టౌన్, డిసెంబరు 8, ప్రభాతవార్త:** బిజెపితోనే దేశప్రగతి అని,గుజరాత్ ఎన్నికల విజయం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని తెచ్చిందని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.ప్రియదర్శిని లా కాలేజి భవన ప్రారం భోత్సవంలో పాల్గొన్న మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యం కాదని నీతి ఆయోగ్ చెప్పాక గత ముఖ్యమంత్రి రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజి అంగీకరించారని, అన్నీ తెలిసికూడా వైసిపి నేతలు రాద్ధాంతం చేయడం తగద న్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అన్ని విధాల సహకరిస్తున్నదని,నిధుల దారి మళ్లింపుపై ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందేనన్నారు. జిఎస్‌టి పరిధిలోకి పెట్రోల్ వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకారం తెలపకపోవడం వలనే ధరల నియంత్రణ లేదని,కేంద్ర ప్రభుత్వం రెండు పర్యాయాలు ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిందని గ్రహించాలన్నారు.

బిసిలను ఉద్ధరిస్తున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం నుండి ప్రజల దృష్టి మర ల్చేందుకు తెలంగాణ ప్రభుత్వం షర్మిలపై కక్షసాధింపుకు దిగడం దారుణమన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు,జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి,జిల్లా కార్యదర్శి గౌతమ్‌అశోక్,పార్టీ సీనియర్ నేత దారా సాంబయ్య పాల్గొన్నారు.

## ప్రధాని మోడీకి పేదలు కనిపించడం లేదు: మాజీ ఎంపి బృందాకరత్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుకున్న కళ్ళజోడుకు పేదలు కనిపించడం లేదని, పేదల పొట్టకొట్టి అంబానీ, అదానీల జేబు లు నింపుతున్నారని మాజీ ఎం.పీ బృందాకారత్ విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభల సందర్భంగా ఏలూరుజిల్లా జంగారెడ్డిగూడెంలో గురువారం సాయంత్రం జరిగిన బహిరంగసభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సభకు వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దడాల సుబ్బారావు అధ్యక్షత వహించారు. బృందాకారత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం నవరత్నాలు గురించి చెబుతుందని, పేదల బతుకులు మార్చే అసలైన రత్నం భర్త్రుని ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ,రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదలపై, వ్యవసాయ కార్మికులను ఏ విధంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారో సవివరంగా తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎ.విజయ రాఘవన్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సమస్యలపై పోరాటాలు విస్తరించేందుకు మహాసభలు జరుగుతున్నాయన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలు మార్చుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేరళ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ చంద్రన్, ఎమ్మెల్సీలు ఐ.వెంకటేశ్వర్లు, షేక్ సాబ్జీ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం తదితరులు పాల్గొన్నారు.




గురువారం జంగారెడ్డిగూడెంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న బృందాకరత్

### ఎపిలో అనుమతులు లేని గాలేరు-నగరి, హంద్రీ నీవా

## విస్తరణ పనులను నిలువరించాలి

కృష్ణా బోర్డుకు తెలంగాణ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 8:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతుల్లేకుండా చేపడుతున్న గాలేరు-నగరి,హంద్రీనీవా ప్రాజెక్టుల విస్తరణ, కొత్త పనులను నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కృష్ణా బోర్డును కోరింది. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చైర్మన్‌కు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ గురువారంనాడు లేఖ రాశారు. ఎలాంటి అనుమతుల్లేకుండా హంద్రీనీవా సుజల స్రవంతి రెండో దశలో భాగంగా పుంగనూరు బ్రాంచ్ కెనాల్ విస్తరణ పనులకు ఏపీ టెండర్ నోటిఫికేషన్ ఇచ్చిందని అందులో పేర్కొన్నారు. హంద్రీనీవా,గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల విస్తరణ పనులకు ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచినట్లు లేఖలో తెలిపారు. ఈ పనులను ఏపీ ప్రభుత్వం విభజన చట్టానికి విరుద్ధంగా చేపట్టిందని తెలంగాణ తెలిపింది. అత్యున్నత మండలి,కృష్ణా బోర్డు అనుమతి లేకుండా బేసిన్ వెలుపలకు నీటిని తరలించే విస్తరణ పనులను ఏపీ చేపట్టకుండా నిలువరించాలని కృష్ణా బోర్డును తెలంగాణ కోరింది. ఉల్లంఘనలకు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసింది.



మిఠాయిలు పంచుకుంటున్న పిసిసి నేతలు

## హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలుపుతో ఎపిపిసిసి విజయోత్సవాలు

**విజయవాడ,డిసెంబరు8,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ ఏపీసీసీ కార్యాలయం లో సందడి వాతావరణం కన్పించింది.హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన నేపథ్యంలో పీసీసీ నాయకులంతా ఒకరికొకరు మిఠాయిలు తిన్పించు కున్నారు. బుక్కాయిలు చల్లుకున్నారు.గుజరాత్.హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఎన్నిక ల్లో హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది.ఈ సందర్భంగా ఇటీ వల పీసీసీ అధ్యక్షునిగా నియమితులైన రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ దేశంలో బలపడుతుందన్నారు. గుజరాత్‌లో పార్టీ నైతికంగా విజయం సాధించిందన్నారు. రాహుల్‌గాంధీ పాదయాత్ర ప్రజల్లో పార్టీకి మంచి గుర్తింపు తీసుకుని వస్తోం దన్నారు.విజయోత్స వాల్లో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరపద్మ,పీసీసీ నాయ కుడు రాజీవ్‌రత్న, విజయవాడ నగర పార్టీ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు 14గంటలు నిరంతరాయంగా అన్నప్రసాదాలు

టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,డిసెంబరు 8ప్రభాతవార్తప్రతినిధి:** వెంకన్న దర్శనార్థమ్ తిరుమలకు విచ్చేసిన భక్తులకు రుచిగా శుచిగా అన్నప్రసాదాలు వడ్డిస్తున్న మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదభవనంలో రోజుకు 14గంటలు నిరంతరాయంగా అన్నప్ర సాదాలు అందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. 1983లో ప్రారం భించిన అన్నదాన కార్యక్రమం 2009లో తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో భక్తులకు అత్యద్భుతంగా అన్నప్రసాదాలు అందిస్తున్నామన్నారు. గురు వారం ఉదయం తిరుమలలోని అన్నప్రసాద భవనంలో శ్రీవారిని ప్రార్థిస్తూ ఆయు ధపూజ నిర్వహించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు ఎలాంటి ఆటం కాలు కలగకుండా, నిర్విఘ్నంగా అన్నప్రసాదవితరణ జరగాలని ఇఒ ధర్మారెడ్డి ఆకాంక్షించారు. అనంతరం అన్నప్రసాదాల తయారీకి వినియోగించే సామాగ్రి, యంత్రాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఓ శెల్వం, ప్రత్యేక అదికారి జిఎల్ఎన్ శాస్త్రి, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, విజిఓ బాలిరెడ్డి, ఏఇఓలు గోపీనాథ్,గంగాధరం సిబ్బంది పాల్గొన్నారు.

# యూరప్‌కు వెళ్లిన 'వాల్తేరు వీరయ్య'



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ క్రేజీ మాస్ మూవీ వాల్తేరు వీరయ్య.. అభిమానులకు, ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి రెడీగా ఉంది.. ఈచిత్రం వచ్చే ఏడాది జనవరి 13న విడుదల కానుంది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది.. తాజాగా ఈచిత్రంలో రెండు పాటల చిత్రీకరణ కోసం మెగాస్టార్ చిరంజీవి , హీరోయిన్ శ్రుతిహాసన్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు యూరప్ వెళ్లారు.. అక్కడ మంచి లొకేషన్స్‌లో రెండు పాటనుచిత్రీకరించనున్నారు. ఈచిత్రంలో రవితేజ కీలకపాత్రలో నటిస్తున్నారు. అన్ని కమర్షియల్ హంగులతో మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రంలో శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్, నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. జికె మోహన్ సహనిర్మాత.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# ఘనంగా 'ముఖచిత్రం' ప్రీరిలీజ్ వేడుక



వికాస్ వశిష్ట, ప్రియా వడ్లమాని, చైతన్యరావ్, అయేషాఖాన్ ప్రధానతారాగణంగా నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈసినిమాలో హీరో విశ్వక్‌సేన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. సందీప్ రాజ్ కథ,స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ఈచిత్రాన్ని నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు.. గంగాధర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది.. బుధవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ప్రముఖ దర్శకుడు మారుతి, శైలేష్ కొలను, అర్జే స్వరూప్ నిర్మాత బన్నీవాసు తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు మారుతి మాట్లాడుతూ, కలర్‌ఫొటో చిత్రంతో నేషనల్ అవార్డు అందుకున్న సందీప్ మరోసారి జాతీయ అవార్డు సాధిస్తాడని అన్నారు. అంత మంచి కథ అన్నారు. ఇలాంటి కాన్సెప్ట్‌ను చిన్న ఆర్టిస్టులతో గొప్పగా రూపొందించారన్నారు.. ప్రియా వడ్లమాని, రెండుక్యారెక్టర్లలో బాగా నటించిందన్నారు. అయేషా, వికాస్ ఇతర నటీనటులు కూడ బాగా నటించారన్నారు.. కాలభైరవ మంచి సంగీతం అందించారన్నారు. నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ, మనం తమిళ, మలయాళ, సినిమాలను ఓటిటిలో చూసినపుడు ఇలాంటి సినిమా మన తెలుగులో ఎందుకు రావటం లేదు అనుకుంటామని, మన ఇండస్ట్రీలో అలా పేరు తెచ్చుకునే సినిమా అవుతుందన్నారు. ఇందులో మన సొసైటీలో అన్‌స్పోకెన్ ఇష్యూ ఒకటి చెప్పామన్నారు. సందీప్ నిర్మాతగా తన పూర్తి బాధ్యత నెరవేర్చాడన్నారు. ఒక మంచి సినిమాను నిర్మించాడని అన్నారు. నిర్మాత సందీప్‌రాజ్, హీరోయిన్ ప్రియా వడ్లమాని, హీరోయిన్ అయేషా, హీరో వికాస్ వశిష్ట తదితరులు మాట్లాడారు.

# మోహన్‌లాల్‌తో ఏడాదికో సినిమా చేయాలని ఉంది: మంచు లక్ష్మి



మోహన్‌లాల్ హీరోగా నటించిన ఫిల్మ్ మాన్‌స్టర్.. ఈచిత్రంలో మంచు లక్ష్మి కీలకపాత్రలో నటిస్తున్నారు.. మిస్టరీ థ్రిల్లర్ కథతో దర్శకుడు వైసక్ ఈచిత్రాన్ని రూపొందించారు.. ఈసినిమా డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఈసినిమా విశేషాలను ఆమె తాజాగా ముచ్చటించారు.. ఇందులో మంజు దుర్గ అనే పాత్రలో నటించాను.. చాలా మంచి క్యారెక్టర్.. ఈసినిమాలో నటిస్తున్నపుడు నాకు చెప్పిన క్యారెక్టర్ చెప్పినట్టు రూపొందిస్తారా? లేదా? అనే అనుమానం కలిగింది.. ఎందుకంటే స్క్రిప్టు దశలో చెప్పిన క్యారెక్టర్ చివరకు సినిమాలో ఉండదు లక్కీగా నా క్యారెక్టర్ వరకు ఎలాంటి సీన్స్ తీసేయలేదు.. మలయాళంలో నటిస్తున్నపుడు భాషపరంగా ఇబ్బందులు పడ్డా.. ఆ డైలాగులు మనలా ఉండవు.. చాలా లెంగ్త్ డైలాగులు ఇచ్చారు. నేను చాలా ఎనర్జిటిక్‌గా సెట్స్ వెళ్తే డల్‌గా ఉండాలి మీ క్యారెక్టర్ అని చెప్పేవారు.. ఈ పాత్ర మూడ్‌ను, లాంగ్వేజ్‌ను అర్థం చేసుకునేందుకు కొంత టైం పట్టింది. మోహన్‌లాల్‌గారు ఒక లెజండరీ యాక్టర్.. ఆయన నటుడిగానే కాక బహుముఖ ప్రజ్ఞాశాలి.. తెరపై ఎన్నో ప్రయోగాలు చేశారు.. ఇప్పటికీ తన కెరీర్‌లో చాలెంజింగ్ మూవీస్ చేస్తున్నారు. మీతో ఏడాదికి ఒకసినిమాలో అయినా నటించాలని ఉందని నేను ఆయనతో చెప్పాను. కెరీర్‌లో ఇపుడు ఆయన ఉన్న స్టేజ్‌లో నాకెందుకు కిలాంటి వివాదాస్పద సబ్జెక్టు అనుకోవచ్చు.. కానీ ఆయన సవాళ్లు స్వీకరిస్తారు. నా దృష్టిలో ప్రేమకు లింగ, ప్రాంత, కుల,మత బేధాలు ఉండవు.. ఎవరైనా ఇద్దరి మనుషుల మధ్య ప్రేమ ఉండొచ్చు.. పలానా వ్యక్తినే ప్రేమించాలని చెప్పే హక్కు ఎవరికీ లేదు. ట్రోల్స్‌ను, మీమ్స్ ఎంజాయ్ చేస్తుంటా.. వాళ్లకు ఇంకేదైనా కొత్తగా క్రియేట్ చేసేందుకు క్లూ ఇవ్వాలని చూస్తుంటా.. నటిగా కంటే టివి కార్యక్రమాల్లో నన్ను నేనుగా ప్రేక్షకులకు చూపించుకోగలుగుతాను.. ప్రస్తుతం గాంబ్లర్, లేచింది మహిళా లోకం, అగ్ని నక్షత్రం తదితర చిత్రాల్లో నటిస్తున్నాను.

# ఆ అవకాశం దక్కటం చాలా అరుదు: సత్యదేవ్



యూత్‌కు బాగా కనెక్ట్ అయ్యే రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రాబోతోంది గుర్తుందా శీతాకాలం.. చినబాబు, ఎంఎస్ రెడ్డి సమర్పణలో శ్రీ వేదాక్షర ఫిలింస్, నాగశేఖర్ మూవీస్ , మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై యంగ్, టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ సత్యదేవ్, పాన్‌ఇండియా యాక్ట్రస్ తమన్నా భాటియా , మేఘా ఆకాష్ , కావ్యశెట్టి , ప్రియదర్శి, సుహాసిని నటిస్తున్నారు. ఈచిత్రాన్ని చింతపల్లి రామారావు, భావన రవి, నాగశేఖర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో సత్యదేవ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. నా అభిమాన నటుడు చిరంజీవిగారితో నటించటం అనేది చాలా గ్రేట్‌గా ఫీలవుతున్నాను.. అయితే నేను అనుకున్న దానికంటే మంచి పేరు రావటం చాలా హ్యాపీగా ఉంది.. ఈ ఏడాదిలో ఇపుడు రిలీజ్ అవుతున్న అయిదవ సినిమా గుర్తుందా శీతాకాలం.. రావటం చాలా హ్యాపీగా ఉంది.. గతంలో ఇలా 3షేడ్స్‌లో ఉన్న సినిమా చేయలేదు. తమన్నాగారితో నేను చేస్తానని అనుకోలేదు.. ఇందులో తమన్నా చేస్తుంది అనగానే తనతో చేయటానికి ముందు భయపడ్డా.. తర్వాత తను ఉమామహేశ్వర ఉగ్రరూపస్య సినిమా చూసి చెయ్యటానికి ఒప్పుకున్నారని తెలిసి చాలా హ్యాపీగా ఫీలయ్యా.. ఆమె ఇందులో చాలా బాగా నటించారు.. ఇది మంచి సినిమా ఈ వయసులో చేయకపోతే తర్వాత చేయలేం కాబట్టి కాలేజీ సీన్స్ ఉన్నాయని తెలుసుకుని ఈసినిమా చేశాను.. మూడు షేడ్స్ ఉన్న ఈసినిమాలో రొమాన్స్‌తోపాటు అందులో కొత్తదనం కన్పిస్తుంది.. కన్నడలో నేటివిటీతో తీసిన సినిమా అయినా మన తెలుగు నేటివిటీకి చేంజ్ చేయటం జరిగింది.. ఈ శీతాకాలంలో రిలీజ్ చేసి టైం రైట్‌టైం అని ఇపుడు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం.. కంటెంట్ ఉన్న సినిమాలను చూడటానికి ప్రేక్షకులు థియేటర్లకు తప్పకుండా వస్తారు. చిరంజీవి, నయనతార, చార్మి, తమన్నా వంటి సీనియర్స్‌తో వర్క్‌చేస్తుంటే నాకు తెలియని విషయాలు చాలా నేర్చుకున్నాను.



# బాలకృష్ణ ఎన్‌బికె 108 ప్రారంభం

నటసింహ నందమూరి బాలకృష్ణ , సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి క్రేజీ కాంబినేషన్‌లో ఎన్‌బికె 108 .షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్న ఈచిత్రం గురువారం పూజాకార్యక్రమాలతో ప్రారంభమైంది.. ముహూర్తం సన్నివేశానికి మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ బోరున ఇవ్వగా, ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలిసన్నివేశానికి కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యెర్నేని, కిలారు సతీష్, నిర్మాత శిరీష్ స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. ఈచిత్రం షూటింగ్ కూడ గురువారం నుంచే యాక్షన్ బ్లాక్‌తో ప్రారంభమైంది.. ఈ యాక్షన్ బ్లాక్‌కి వి.వెంకట్ మాస్టర్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. బాలకృష్ణ గతంలో ఎన్నడూ పోషించని పాత్రలో కన్పించనున్నారు. ఈసినిమాలో బాలకృష్ణ మార్క్ మాస్ అండ్ యాక్షన , అనిల్ రావిపూడి మార్క్ ఎలిమెంట్స్ ఉండబోతున్నారు.. బాలకృష్ణ స్టార్‌డమ్‌ను దృష్టిలోపెట్టుకుని అనిల్ రావిపూడి ఓ పవర్‌ఫుల్ కథను రాశారు. ప్రముఖ హీరోయిన్ శ్రీలీల కీలకపాత్రలో నటిస్తోంది..థమన్ సంగీతం అందిస్తున్నారు..




# 'పంచతంత్రం' గురించి పదిమందికి చెప్పాలి: హరీష్‌శంకర్

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి సముద్రఖని, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్ తదితరులు నటిస్తున్నచిత్రం పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ,ఒరిజినల్స్ పతాకాలపై అఖిలేష్ వర్ధన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షపులిపాక దర్శకత్వం వహిస్తున్నారు. ఈనెల 9న ఈచిత్రం విడుదలకానుంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా



ప్రముఖ దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడారు.. పంచతంత్రం చాలా మంచి టైటిల్ అన్నారు.. మూవీ టీజర్, ట్రైలర్ చాలా బాగా నచ్చిందన్నారు. ప్రశాంత్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడన్నారు. నటీనటులు చాలా చక్కగా నటించారని తెలుస్తోందన్నారు. టీం అందరికీ ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో జీవితా రాజశేఖర్, నటి స్వాతి, శివాత్మిక రాజశేఖర్,. నిర్మాత అఖిలేష్ వర్ధన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ భువన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ ఉష, మ్యూజిక్ డైరెక్టర్ ప్రశాంత్ ఆర్. విహారి, నటి విద్య, నటి దివ్యశ్రీపాద, పాటల రచయిత కిట్టు విస్సప్రగడ పాల్గొన్నారు.

# ఆ సెంటిమెంట్‌ను బ్రేక్ చేస్తుంది....

## దర్శకుడు గంగాధర్, రచయిత సందీప్ రాజ్



వికాస్ వశిష్ట, ప్రియ వడ్లమాని, చైతన్యరావ్ , అయేషా ఖాన్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న చిత్రం ముఖచిత్రం.. ఈ సినిమాలో హీరో విశ్వక్‌సేన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. దర్శకుడు సందీప్‌రాజ్ ఈచిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు నిర్మాత ఎస్‌కెఎన్ సమర్పణలో పాకెట్ మనీ పిక్చర్స్ పతాకంపై ప్రదీప్ యాదవ్, మోహన్ యల్ల నిర్మిస్తున్నారు.. ఈసినిమాతో గంగాధర్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈసందర్భంగా సందీప్‌రాజ్, గంగాధర్ చిత్ర విశేషాలను తెలిపారు. రచయిత సందీప్ రాజ్ మాట్లాడుతూ, లాక్‌డౌన్ నేపథ్యంలో కథ సాగుతుందన్నారు. దాని ప్రస్తావన పదే పదే రాకుండా జాగ్రత్త పడ్డామని, టైమ్ రిలవెంట్‌గా ఉండాలని ప్రయత్నించామని అన్నారు. తాను చదివిన కొన్ని న్యూస్ ఆర్టికల్స్ ఆధారంగా నా అభిమాన దర్శకుడు బాలచందర్ సినిమాలోని ఓ సందర్భానిన స్ఫూర్తిగా తీసుకుని ఈ కథ సిద్ధం చేసినట్టు తెలిపారు. ఒక ప్లాస్టిక్ సర్జన్ ప్రమాదంలో గాయపడిన తన ప్రియురాలి ముఖానికి మరొకరి ముఖాన్ని అమర్చుతాడు.. ఆ తర్వాత ఏం జరిగింది అనేది ఆసక్తికరంగా ఉంటుందన్నారు. దర్శకుడు గంగాధర్ మాట్లాడుతూ, చాలా సినిమాలకు సహాయ దర్శకుడిగా పనిచేశానని, కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటూనే మంచి సందేశాన్ని ఇచ్చే చిత్రమన్నారు. 30 రోజుల్లో షూటింగ్ పూర్తిచేశామన్నారు. సినిమాలో చాలా ఆసక్తికరమైన అంశాలుంటాయన్నారు. విశ్వక్ పాత్ర సినిమాకు ఆకర్షణ అవుతుందన్నారు.

# 'ధమాకా' లిరికల్ వీడియో

మాస్ మహారాజా రవితేజ , త్రినాధ రావు నక్కిన మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ధమాకా.. సినిమా విడుదలకు సిద్ధమైంది.. విడుదలకు ముందే మ్యూజికల్ హిట్ అయ్యింది.. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో విభిన్న ట్యూన్లతో కూడిన ఆల్బమ్‌ను స్కోర్ చేశారు.. కాగా ఐదవ పాట దండ కడియాల్ ను విడుదల చేశారు.. ఇప్పటికే ఈచిత్రంలో చార్ట్ బస్టర్ ఫోక్ నంబర్ గా జింతాక్ పాట నిలిచింది.. ఇది దాదాపు 40 మిలియన్ల వ్యూస్‌ను సాధించింది.. ఊర మాస్ ఫోక్



నెంబర్ ను భీమ్స్ పాడటమే కాకుండా సాహిత్యం అందించారు. ఆయనతో పాటు సాహితీ చాగంటి, మంగ్లీ హుషారుగా ఆలపించారు. ఈపాట చిత్రంలో మరో స్పెషల్ సాంగ్ కానుంది.. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

## బాలయ్యతో అంతర్జాతీయ స్థాయిలో

# 'రామానుజాచార్య'

## కళ్యాణ్‌నఎమ్యూజ్‌మెంట్ పార్క్ దేవుడిచ్చిన వరం: నిర్మాత సి.కళ్యాణ్

నందమూరి బాలకృష్ణగారితో రామానుజాచార్య ప్రాజెక్టును అంతర్జాతీయ స్థాయిలోనిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నామని, ప్రస్తుతం పనులు జరుగుతున్నాయని ప్రముఖ నిర్మాత, తెలుగు చలన చిత్ర నిర్మాతల మండలి అధ్యక్షుడు సి.కళ్యాణ్ తెలిపారు. ఓ అంతర్జాతీయ సంస్థ రవి కొట్టారకతో కలిసి చినజీయర్‌స్వామి వారి సహకారంతో ఈ ప్రాజెక్టు చేయాలని ప్లాన్ చేస్తున్నానని అన్నారు.



కళ్యాణ్‌న ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రారంభం రోజున ఈప్రాజెక్టు ఓపెనింగ్ అనుకుంటున్నామని తెలిపారు. కల్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్ నిర్మించటం దేవుడిచ్చిన వరం అని అన్నారాయ.. కల్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాజెక్టు చేయటం తమిళనాడు ప్రభుత్వం, దేవుడిచ్చి వరం అన్నారు. చెన్నై నుంచి ఒక సహాయ దర్శకుడిగా నా కెరీర్ స్టార్టయిందని, అపుడు అక్కడ అంత పెద్దప్రాజెక్టు చేయటం ఒక మైల్‌స్టోన్ మార్క్‌గా నిలుస్తోందన్నారు. అలాగే సదరన్ ఇండస్ట్రీకి ఏటా పెద్దఎత్తున అవార్డులు ఇవ్వటం కూడ చేపడుతున్నామని అన్నారు. సదరన్ ఇండస్ట్రీకి పెద్దపీట వేస్తూ గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌కు మించి అవార్డులను ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఇలా చాలా పారదర్శకంగా ఉంటుందన్నారు. ఇందులో వచ్చే ప్రతిరూపాయిలో సినిమా ఇండస్ట్రీ, సినీకళాకారుల కోసమే వాడతామన్నారు. కళ్యాణ్ ఎమ్యూజ్‌మెంట్ పార్క్‌ను చేసే అవకాశం ఇచ్చింది సినీ ఇండస్ట్రీనే అన్నారు. ఇది కచ్చితంగా పెద్ద కల్పవృక్షం అవుతుందని నమ్ముతున్నానని అన్నారు. దీని ఫలాలు ఇండస్ట్రీకి దక్కాలన్నారు. సంక్రాంతి సినిమాల విషయంలో చిరంజీవిగారిసినిమా నిర్మాతలు గానీ, బాలయ్య గారి సినిమా నిర్మాతలు కనీ ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేయకుండా ఈవిషయంలో కౌన్సిల్ మాట్లాడటం వందశాత తప్పు.. ఈ సంగతి వాళ్లకి కూడ చెప్పాను.. అయితే కీడు చేసే గుణం ఉన్న వాళ్లు సినిమా ఇండస్ట్రీలో ఎంత పెద్దహిట్లు ఇచ్చినాగానీ వారు ఫైనల్‌గా జీరోలుగానే వెళ్లారు. కానీ ఎవరూ హీరోగా వెళ్లలేదు. ఇండస్ట్రీ ఇచ్చిన రూపాయితో మనం నిలబడ్డాం.. ఇండస్ట్రీకి ఉపయోగ పడమని నా మనవి.. ఎపిలో సినిమా పరిశ్రమ గురించి అయితే ఎపి సినిమా పరిశ్రవ ఎకు రెండో ఊరు అయ్యింది.. ఏదైనా సమస్య వస్తే అక్కడికి నలుగురు కలిసి వెళ్లటమే పెద్ద పనైపోయింది. ఆ రకంగా ఒక దూరం వచ్చేసింది.. పదేళ్ల తర్వాత ఎపి వాళ్లు ఇక్కడ సినిమా ఇండస్ట్రీలో పెద్దగా ఉండరని భావిస్తాను.. ఉన్నా అది పదిశాతమే.. గతంలో కృష్ణా, నుంచే పది మంది పరిశ్రమలోకి వచ్చి అందులో ఎవరో ఒకరు సక్సెస్ అయ్యేవారు.. ఇపుడు అలాంటి పరిస్థితి కన్పించటం లేదు.. అయితే సిఎం జగన్‌గారికి ఎపిలో చిత్ర పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఉంది. కొత్త సినిమాల విషయానికొస్తే.. ఎస్వీకృష్ణారెడ్డి గారి ఆర్గానిక్ మామా హైబ్రీడ్ అల్లుడు సినిమా రెడీఅయ్యింది. ఆయనకు మళ్లీ మంచి బ్రేక్ వస్తుందని అనుకుంటున్నాను.. అందరూ ఫ్యామిలీతో కలిసి ఈసినిమాను థియేటర్లలో చూడాలని అనుకుంటారు. చాలా మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. ఇవికాక ఇంకొన్ని చిన్న సినిమాలుచేస్తున్నాం.

# అదే నాఫిలాసఫీ: నిర్మాత రాహుల్ యాదవ్



స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థను స్థాపించి 5 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా మీడియాతో మాట్లాడారు. మళ్లీరావా, ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి చిత్రాలు తమ బ్యానర్ నుంచి వచ్చాయన్నారు. ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలనేదే తన ఫిలాసఫీ అంటున్నారు.. ఈ 5 ఏళ్లలో తను అనుకున్నదానికంటే కూడ ఎక్కువే సాధించానని తెలుపుతూ, అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. రాహుల్ యాదవ్ నక్కా మాట్లాడూత, మసూద సినిమా విజయం సాధించినందుకు అందరి నమ్మకం నిలబెట్టుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.. హ్యాట్రిక్ అనిగానీ, నెంబర్స్ గురించి గానీ అస్సలు ఆలోచించను అని అన్నారు. మంచి స్టోరీ, జెన్యూన్‌గా, హానెస్ట్‌గా క్రమశిక్షణతో సినిమా తీస్తే.. జనాలకు నచ్చుతుందన్నారు. డబ్బులు కూడ వస్తాయని నమ్మాను అని అన్నారు. మొదటి సినిమా నుంచి ఇదే నమ్ముతున్నానని అన్నారు. మసూద తక్కువ థియేటర్లలో విడుదలైంది.. ఆ తర్వాత వచ్చిన టాక్‌తో రోజురోజుకూ థియేటర్లు పెరిగాయి.. నా తొలిసినిమా నుంచి శుక్రవారం విడుదలైతే, శనివారం నుంచే థియేటర్లుపెరుగుతూ వచ్చాయన్నారు. నేను నేరేషన్‌కు పెద్దగా ఇంపార్టెన్స్ ఇవ్వను.. ఫుల్ బౌండెడ్ స్క్రిప్టు మొత్తం చదువుతాను.. కథ ఎంత డెప్త్‌గా రాసుకుంటాడో.. అంత గొప్పగా సినిమా తీయగలడని నమ్ముతాను.. పూర్తి కథ చదువుతున్నపుడు ఆ కథ రాసిన పర్సనాలిటీ గురించి కూడ ఎక్కడో ఒకచోట నాకు తెలుస్తుంది.. బై చాన్స్ నేను సినిమా ఇండస్ట్రీకి వచ్చాను. నేను ఇంజనీరింగ్ చేశాను. తర్వాత సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అయ్యాను. ఆ తర్వాత ఓన్‌గా ఏదో ఒకటి చేయాలనే ఆలోచనతో రియల్ ఎస్టేట్‌లోకి వచాచను.. చిన్న ఫార్మా ఇండస్ట్రీ కూడ రన్ చేయాలని అనుకున్నాను.. అలాంటి టైమ్‌లో కామన్ ఫ్రెండ్స్‌ద్వారా గౌతమ్ నన్ను కలిశాడు.. అతని గురించి చెప్పి, మళ్లీరావా స్క్రిప్టు ఇచ్చాడు.. మొత్తం చదివాను.. నాకు చాలా నచ్చింది.. అలా ఇండస్ట్రీలోకి వచ్చాను..డిసెంబర్ 8తో మా బ్యానర్ స్థాపించి అయిదేళ్లు పూర్తవుతుంది.. ఈ బ్యానర్ స్థాపించినపుడు అనుకున్నదానికంటే..ఎక్కువే సాధించానని అనుకుంటున్నాను..దాదాపు 30 కథలు ఉన్నాయి. వాటి ఏదీ ఇంకా చదవలేదు.. మా సంస్థను ఆదరిస్తున్న అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# చలిలో.. చేతులు మృదువుగా..



కొంతమంది చేతులు మామూలుగానే పొడిబారినట్లు కనిపిస్తుంటాయి. ఇటువంటివారు చలికాలంలో మరింత ఇబ్బందిపడే అవకాశాలున్నాయి. శీతల గాలుల ప్రభావం కారణంగా చర్మం మరింత పొడిబారి, నిర్జీవంగా మారి పొట్టు రాలుతున్నట్లు కనిపిస్తుంది. అయితే ఈ కాలంలో కొన్ని సహజసిద్ధమైన స్క్రబ్‌లను ఉపయోగించడం ద్వారా ఈ సమస్య నుంచి సులభంగా బయటపడచ్చంటున్నారు సౌందర్య నిపుణులు.

సాధారణంగా అమ్మాయిల చేతులు చాలా తేతగా, మృదువుగా ఉంటాయి. అయితే చర్మంలోని తేమ స్థాయి తగ్గడం, రసాయనాల ప్రభావానికి ఎక్కువగా గురికావడం.. వంటి కారణాల వల్ల కొంతమందిలో చేతులపై చర్మం పొడిబారినట్లు కనిపిస్తుంది. అయితే సహజసిద్ధమైన స్క్రబ్స్ ఉపయోగించి ఈ సమస్యను సులువుగా పరిష్కరించుకోవచ్చు.

**అవకాడో, తులసి...** అవకాడో చర్మానికి ఎంతో మేలు చేస్తుందని మనకు తెలిసిందే. చేతులను అందంగా మార్చేందుకూ దీన్ని ఉపయోగించవచ్చు. ఇందుకోసం మెత్తగా చేసుకున్న అవకాడో గుజ్జులో కొద్దిగా తులసి ఆకుల రసం వేసి బాగా కలిపి ఆ మిశ్రమాన్ని చేతులకు పట్టించాలి. 15 నిమిషాలు ఆరనిచ్చి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. దీని ద్వారా చర్మంపై పేరుకొన్న మృతకణాలతో పాటు, దుమ్ము, ధూళి కూడా సులభంగా తొలగిపోతాయి. అలాగే తగినంత తేమ అందడం వల్ల చర్మం కూడా మృదువుగా మారుతుంది.





**కలబంద గుజ్జు...** కలబంద గుజ్జు చర్మంలో తేమశాతం తగ్గకుండా కాపాడుతుంది. దీన్ని చేతులకు ఉపయోగించేందుకు కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని అందులో కాస్త చక్కెర వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంతో చేతులపై రెండు నుంచి మూడు నిమిషాల పాటు మృదువుగా రుద్దుకోవాలి. తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. కలబందలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి సహజసిద్ధమైన మెరుపుతో పాటు తేమని కూడా అందిస్తాయి. ఫలితంగా మృదువైన, అందమైన చర్మం సొంతం చేసుకోవచ్చు.



**చక్కెర...** చక్కెర మంచి స్క్రబ్‌లా ఉపయోగపడుతుందన్న సంగతి తెలిసిందే. దీన్ని చేతులకూ ఉపయోగించవచ్చు. అయితే రుద్దేటప్పుడు కాస్త సున్నితంగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. కొద్దిగా చక్కెర తీసుకొని కొన్ని చుక్కల నీటిని కలిపి మూడు నుంచి ఐదు నిమిషాల పాటు చేతులపై మృదువుగా రుద్దుకోవాలి. తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజుకి రెండుసార్లు చొప్పున క్రమం తప్పకుండా చేయడం ద్వారా కోమలమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చు. ❑

# ఆరోగ్యవంతులుగా టెస్ట్‌ట్యూబ్ పిల్లలు



పిల్లలు కలగకపోవడం.. ఈ తరం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య. అందుకే ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ గర్భ ధారణ (ఐవిఎఫ్)ను ఆశ్రయిస్తున్న వారెందరో! అయితే సరైన చికిత్సా విధానాలనే పాటిస్తున్నారా? దీనిపై సందేహాలెన్నో. అందుకే 'యూరోపియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ రీప్రొడక్షన్ అండ్ ఎంబ్రియాలజీ' కొన్ని మార్గదర్శకాలను రూపొందించింది. ఈ బృందంలో తెలుగు ఆడుచు డాక్టర్ సుంకర శేష్ కమల్ ఒకరు. అంతేకాదు.. ఆ పద్ధతిలో పుట్టిన పిల్లలు ఆరోగ్యవంతులుగా ఉండాలని విశేష కృషి చేస్తున్నారు..

శేష్ కమల్‌ది విశాఖపట్నం. నాన్న 'పద్మశ్రీ' సుంకర ఆదినారాయణ, అమ్మ శశిప్రభ.. ఇద్దరూ వైద్యులే. పెదనాన్న, పెద్దమ్మ, మేన మామలు.. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక విభాగాల్లో పనిచేశారు. వాళ్లలా తనూ సమాజానికి సాయ పడాలని వైద్యవృత్తిని ఎంచుకున్నారు. ఆంధ్ర వైద్య కళాశాలలో ఎంబిబిఎస్, యూకెలో గైనకాలజీలో పిజి చేశారు. అత్యుత్తమ ప్రతిభ చూపి 'రాయల్ కాలేజ్ ఆఫ్ అబ్‌స్ట్రెట్రీషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్' ఫెలోషిప్ సాధించారు. 'టెస్ట్‌ట్యూబ్ బేబీ' అంశంపై పరిశోధనలకు ఉపక్రమించారు. కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్‌లో ఐవిఎఫ్ చికిత్సపై పిహెచ్‌డి, రీప్రొడక్టివ్ మెడిసిన్‌లో ఎండి చేశారు. ఐవిఎఫ్ చికిత్స, ఆ పిల్లల భవిష్యత్తు, వారి ఆరోగ్యంలో మార్పులు.. తదితరాలపై కింగ్స్ కాలేజ్ ఆఫ్ లండన్‌లో పరిశోధనలు చేస్తున్నారు. ఐవిఎఫ్ చాలా మందిలో విఫలం అవ్వడం, దాంతో వారు తీవ్ర మానసిక, శారీరక, ఆర్థిక క్షోభకు లోనయ్యే వారు. వీటిని గమనించిన ఆవిడ ఒక అమ్మగా తోటి మహిళల వేదనను అర్థం చేసుకున్నా నంటారావిడ. అందుకే 12 లక్షల ఐవిఎఫ్ కేసులను విశ్లేషించారు. పరిష్కార మార్గాలనూ సూచించారు. ఎన్నో పరిశోధనా పత్రాల్ని సమర్పించడమే కాదు పలు అంతర్జాతీయ జర్నల్స్‌కు సంపాదకురాలిగా, బోర్డు సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌కు సంపాదకురాలిగా, బోర్డు సభ్యురాలిగా వ్యవహరిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో వందకుపైగా ప్రసంగాలిచ్చారు. ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫెర్టిలిటీ సొసైటీస్‌లో బోధకురాలు కూడా.

**అయిదేళ్లుగా స్థానం...** 'ఎక్స్‌పర్ట్‌స్కేప్' సంస్థ ఏటా ప్రపంచ వ్యాప్తంగా రీప్రొడక్టివ్ టెక్నిక్స్, ఇన్‌ఫెర్టిలిటీ చికిత్సల్లో అత్యుత్తమ నిపుణుల జాబితాలను రూపొందిస్తుంది. రీప్రొడక్టివ్ టెక్నిక్స్‌లో గుర్తింపు పొందిన 100 మందిలోనే కాదు. ఇన్‌ఫెర్టిలిటీకి చికిత్సనిచ్చే టాప్ 0.17 శాతం మందిలోనూ డా.శేష్‌కమల్ ఒకరు. వైద్య సేవలతోపాటు ఆ రంగంలో చేస్తున్న పరిశోధనలు, పాటిస్తున్న మార్గదర్శకాలు. ఇలా బోలెడు అంశాలను పరిగణనలోకి తీసుకొని రూపొందించే ఈ జాబితాలో అయిదేళ్లుగా ఆవిడనిలుస్తున్నారు. 'ఆధునిక ప్రపంచంలో ఎన్నో అంశాలు సంతానలేమికి దారి తీస్తున్నాయి. దీంతో ఐవిఎఫ్‌ను ఆశ్రయిస్తున్న వారూ పెరుగుతున్నారు. అయితే ఇదో వ్యాపారమవుతోంది. ఆ తీరు మార్చాలనే చికిత్సా విధానాలపై యూరోపియన్ సొసైటీ ఆఫ్‌హ్యూమన్ రీప్రొడక్షన్ అండ్ ఎంబ్రియాలజీ అన్ని దేశాలూ అనుసరించడం కోసం మార్గదర్శకాలను రూపొందించింది. ఐవిఎఫ్‌లో అనుసరించాల్సిన కచ్చిత విధానాలు, విఫలమవుతోంటే ఎప్పుడు ఏ చికిత్స చేయాలి? వంటి వాటిపై ఈ సూచనలుంటాయి. చాలా దేశాలు వీటినే అనుసరిస్తున్నాయి. వీటిని రూపొందించిన పది మంది సభ్యుల కమిటీలో నేనొకరినే భారతీయురాలిని. తెలుగు బిడ్డగా ఆ స్థానంలో నిలవడం గర్వంగా ఉంది. పిల్లలు క్యాన్సర్ వంటి వ్యాధులతో పుట్టకుండా చేయడం తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా, క్యాన్సర్ బాధితులకు ఆరోగ్యవంతులైన పిల్లలు కలిగేలా చికిత్సలు అందించగలగడం చాలా సంతృప్తినిస్తూ ఉంటుంది. ఈ ప్రయాణంలో అవరోధాలున్నా.. నిజాయతీ, పట్టుదలగా ముందుకు సాగే తత్వమే నన్నీ స్థాయిలో నిలబెట్టాయి. పేదరికం కారణంగా ఉన్నత విద్యకు దూర అవుతున్న వారికి సాయపడే ఓ ప్రాజెక్టుకీ శ్రీకారం చుట్టబోతున్నా. మావారు డా.రెడ్ల శ్రీధర్ రేడియాలజిస్టు. ఆయన బ్రిటిష్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రేడియాలజీకి మొదటి ఆంగ్లేతర అధ్యక్షుడిగా చేశారు. మా పాప అంకిత కూడా వైద్య విద్యనే ఎంచుకొంది'. ❑

# ఫ్రైలతో గుండెకు ప్రమాదం



వెజ్ అయినా.. నాన్ వెజ్ అయినా ఫ్రై చేసినం అంటే చాలా.. నోరూరి పోతుంది. ఫ్రై టేస్టనచ్చని వాళ్లు తక్కువమందే ఉంటారు. ఫ్రై మంచిది కాదని చెప్పినా వినకుండా లాగించేస్తుంటారు. రీసెంట్‌గా ఒక స్టడీ 'ఫ్రైడ్ ఫుడ్ తింటే.. గుండెకు ప్రమాదం.. స్ట్రోక్ కూడా రావొచ్చు.' అని వార్నింగ్ ఇచ్చింది.

ఫ్రై చేసిన ఫుడ్ తింటే గుండె సమస్యలు వస్తాయని చాలామందికి తెలుసు అయితే, ఇది సాధారణ గుండె సమస్యలతోనే ఆగి పోదట! ఫ్రై చేసిన ఫుడ్ తినడం పెరిగేకొద్దీ.. స్ట్రోక్ వచ్చే చాన్స్ కూడా పెరిగి పోతుందని ఈ స్టడీలో బయట పడింది. మరీ ముఖ్యంగా వెస్టర్న్ ఫుడ్స్ కూడా ఆరోగ్యాన్ని పాడుచేస్తాయని వెల్లడైంది. ఐదు లక్షల మంది గుండె ఆరోగ్యాన్ని, ఫుడ్ హ్యాబిట్స్‌ని రికార్డ్‌చేసి ఈ స్టడీ చేశారు. ఇందులో 36 వేలమందికి హార్ట్ ఎటాక్ లేదా స్ట్రోక్ రిస్క్ పెరిగినట్టు కనుక్కున్నారు. వీళ్లంతా ఫ్రైడ్ ఫుడ్ మోతాదుకు మించి తీసుకునేవాళ్లే అని రిసెర్చర్స్ తేల్చారు. వీళ్లందరి మెడికల్ హిస్టరీని తొమ్మిదిన్నర ఏళ్ల స్టడీ చేసి ఈ నిర్ధారణకు వచ్చారు. 'నేషనల్ నేచురల్ సైన్స్ ఫౌండేషన్ ఆఫ్ చైనా' చేసిన ఈ స్టడీ 'హార్ట్ జర్నల్'లో పబ్లిష్ అయ్యింది.

**ఇవి డేంజర్ ....** ఫ్రై చేసిన ఫుడ్‌లో ఉండే కొవ్వు, ఫ్రై చేయడానికి వాడే వెజిటబుల్ అయిల్‌నుంచి హానికరమైన ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ రిలీజ్ అవుతాయి. ఇవి గుండెకు పనితీరుపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపిస్తాయి. ముఖ్యంగా ఫ్రైడ్ చికెన్, ఫ్రెంచ్ ఫ్రై, ఎక్కువ ఉప్పువాడి ప్రిపేర్ చేసే ఫుడ్స్, షుగర్ స్వీటెడ్ డ్రింక్స్, రెస్టారెంట్‌లో తయారుచేసే ఫాస్ట్ ఫుడ్ డేంజర్ అని ఈ స్టడీ తేల్చి చెప్పింది. ❑

## చెలి చిట్కా



చాకు జిగురుగా మారి తరగడానికి వీలుగా లేకపోతే, వెనిగర్‌లో ముంచిన స్పాంజితో తుడిస్తే సరి. ❑

# ఘాటైన వాసనలా?

ఇంట్లో ఒక్కోసారి ఘాటైన వాసనలు ఉక్కిరి బిక్కిరి చేస్తుంటాయి. అలాంటప్పుడు చిన్న చిన్న చిట్కాలతోనే ఇంటిని పరిమళభరితం చేసుకోవచ్చు అదెలాగంటారా?

- దుర్వాసనల్ని అదుపు చేయాలంటే ఒక సీసాలో వైట్ వెనిగర్ వేసి అందులో కొంచెం రోజ్ వాటర్ కలిపి గదంతా స్ప్రేచేస్తే సరి. లేదంటే.. ఆ ప్రదేశంలో ఓ కప్పులో వంటసోడా వేసి ఉంచండి. ఆ వాసనల్ని పీల్చుకుంటుంది.
- బీరువాల్లో.. ఒక గిన్నెలో నాలుగైదు సుద్దముక్కలు వేసి ఉంచితే అవి తేమను పీల్చుకుని దుస్తులు ముక్కవాసన రాకుండా చూస్తాయి. లేదంటే కాస్త వెనిగర్‌లో లావెండర్ నూనె రెండు చుక్కలు కలిపి లోపల కొద్దిగా స్ప్రే చేయండి.



- వంటగదిలో వాసనల్ని పోగొట్టాలంటే రెండు నిమ్మతొక్కలు, ఓ చిన్న దాల్చిన చెక్క ముక్క వేసి మరిగిస్తే చాలు.. ఆ పరిమాళాలు ఇల్లంతా వ్యాపిస్తాయి. మనసు హాయిగా ఉంటుంది.
- ప్లాస్టిక్ పాత్రలు పదార్థాల వాసనని ఇట్టే పట్టేస్తాయి. రెండో సారి ఉపయోగించాలంటే ఆ వాసన ఇబ్బందిపెడుతుంది. అందుకే ప్లాస్టిక్ పాత్రని వాడిన తర్వాత అందులో ఒక కాగితాన్ని నలిపేసి వేస్తే అది వాసన పిల్చుకుని తిరిగి వాడుకోవడానికి అనువుగా మారుతుంది.
- బ్యాగులు కొన్నప్పుడు ఇచ్చే సిలికాజెల్ ప్యాకెట్లను పడేయకండి. వాటిని దుస్తుల అల్మారాలో ఉంచుకుంటే.. తేమను పీల్చుకుంటాయి. దుర్వాసన రాకుండా అడ్డుకుంటాయి.
- ఘాస్‌ని అరల్లో దాచిపెట్టేప్పుడు కాగితాలని ఉండల్లా చుట్టి.. వాటిల్లో ఉంచితే చెడు వాసన రాకుండా ఉంటాయి.

# వ్యాపారంలో కౌన్సెలింగ్ ..

కొంతమంది మహిళాలు ప్రారంభించిన స్టార్టప్ నష్టాన్నిచ్చేసరికి డీలా పడిపోతారు. చాలామంది మహిళలు తమకు తెలిసిన రంగాల్లో అడుగుపెట్టానా, ముందుకెళ్లఏకపోతారు. దీంతో నష్టాన్నెదుర్కొంటారు. కుటుంబ ప్రోత్సాహం అందితే ఫర్వాలేదు. లేదంటే మరొకటి మొదలు పెట్టాలన్నా.. ధైర్యం సరిపోదు. ఇలాంటి సమయాల్లో బిజినెస్ కౌన్సెలింగ్ తీసుకోవాలంటున్నారు నిపుణులు.

వ్యాపారం మొదలు పెట్టాలనుకున్నప్పుడు నిర్ణయం సొంతమైనా.. దాని గురించి లోతైన సమాచారాన్ని పొందడానికి బిజినెస్ కౌన్సెలర్‌ను సంప్రదించడం మంచిది. ప్రస్తుతం మార్కెట్‌లో దాని లాభనష్టాలు, ప్రారంభించాక మధ్యలోనే ఆపకుండా నిరంతరం కొనసాగేలా చేయడానికి పాటించాల్సిన నియమ నిబంధనలు వంటివన్నీ వారి నుంచి తెలుసుకోవచ్చు. ఒక వేళ నష్టమెదురైతే కారణాలు కనుక్కొని వాటి నుంచి బయటపడటానికి వారి సాయాన్ని పొందొచ్చు.



**సామర్థ్యాలు ..** స్టార్టప్‌ను ప్రారంభించడానికి అతి తక్కువ సమయం ఉన్నప్పుడు కూడా తగిన నిర్ణయాలు తీసుకోవడం, మార్కెట్ విలువను గుర్తించి అడుగువేయడం వంటి నిర్వహణ సామర్థ్యాలను సొంతంగా వచ్చేలా నేర్పుతారు. ఏయే అర్హతలున్న సిబ్బందిని ఎంచుకోవాలో సలహాలు, సూచనలిస్తారు. వ్యాపారంలో ఎదురయ్యే ఆందోళన, ఒత్తిడిలను ఎలా జయించాలో చెబుతారు.

**అధ్యయనంతో..** నష్టమెదురైనప్పుడు బిజినెస్ కౌన్సెలర్ సాయం తీసుకొంటే మంచిది. దీనిపై వారు పరిశోధన చేపడతారు. ఇబ్బంది బాధ్యతలు, ముఖ్యమైన సందర్భాల్లో వ్యాపారవేత్తగా నిర్ణయాలెలా తీసుకున్నారు, మార్కెట్ గురించి పూర్తిగా అవగాహన ఉందా లేదా వంటివన్నీ పరిశీలిస్తారు. ఫైలింగ్‌లో లోపాలున్నాయేమో గుర్తిస్తారు. జరిగిన మంచి, చెడు విభజించి విశదీకరిస్తారు. ఎక్కడెక్కడ అనాలోచితంగా అడుగేశారో పరిశీలిస్తారు. వాటిని అర్థమ య్యేలా వివరిస్తారు. తిరిగి నష్టం కలగకుండా ఎలా జాగ్రత్తపడాలో చెబుతారు. ❑

# పిల్లల్లో చర్మం పాడిబారకూడదంటే ..



పిల్లలంటే ఏ వయసు పిల్లలకు అనేది మీరు రాయలేదు. సాధారణంగా నెలల వయసున్న పిల్లలకైతే పాల మీగడ, వెన్న.. వంటివి సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తాయి. అలాగే ఐదేళ్లు దాటిన పిల్లలైతే బాదం నూనె రాసుకోవచ్చు. రాత్రిపడుకునే ముందు ఈ నూనెను చర్మానికి రాసుకుంటే అది చర్మంలోకి బాగా ఇంకిపోయే అవకాశం ఉంటుంది. ఇక ఉదయాన్నే స్నానం చేసేటప్పుడు కూడా గ్లిజరిన్ ఆధారిత సబ్బుల్ని ఉపయోగిస్తే మరీ మంచిది. తద్వారా చర్మం పొడిబారే సమస్యను తగ్గించుకోవడంతో పాటు మేను మెరుపును సంతరించుకుంటుంది. ఐదేళ్ల పిల్లల దగ్గర్నుంచి పెద్ద వాళ్ల దాకా ఈ చిట్కాను పాటించవచ్చు. అలాగే ముందు నుంచీ ఈ నూనె ఉపయోగిస్తున్నట్లయితే శీతాకాలంలో చర్మం పొడిబారే సమస్య రాకుండా జాగ్రత్తపడచ్చు. ❑

# పరీక్షిత్తు మహారాజు

ఎంతటి మహారాజైనా, కాని కాలంవస్తే, కాలం పామై కాటు వేస్తుంది అన్నట్లుగా, ఆ నాటి పురాణకథలో అభిమన్యుడి పుత్రుడైన పరీక్షిన్మహారాజు విషాద మరణం ఉంటుంది. ఒకరోజు ఆయనవేటకై అడవులకు వెళ్లి, అక్కడ దాహంవేసి నీళ్ల కోసం గాలించే సమయంలో అక్కడ శమీకముని గాఢ తపస్సులో కనిపిస్తాడు పరీక్షిత్తు ఆయనను పదేపదే తన దాహం తీర్చమని అడిగినా, వినే పరిస్థితిలో ఆ ముని ఉండడు. అప్పుడుకోపించిన మహారాజు సమీపంలో చచ్చిపడి ఉన్న పామును తెచ్చి శమీక మహర్షి మెడలో వేసి వెళ్ళిపోతాడు. ఆ తరువాత శమీకుడి, కొడుకైన శృంగి, జరిగిన తన తండ్రి పరాభవానికి, క్రోధుడై అందుకు కారకుడైన పరీక్షత్తు, వారంలోగా సర్పంకాటుతో మృతి చెందాలని శపిస్తాడు. ఈ విషయం విన్న పరీక్షిత్తు ప్రాణ రక్షణ నిమిత్తంగా, రాజ్యానికి దూరంగా, గంగానది సమీపంగా, ఒంటి స్తంభం మేడలో ఒంటరిగా ఉన్నాడు. పశ్చాత్తాపంతో కూడా కొన్ని శాపాలకు తిరుగులేదని నిరూపించేలా, పరీక్షిత్ వద్దకు వచ్చి కొందరు ఆయనకు ఆహారంగా కొన్ని పళ్లు ఇవ్వగా, నిమ్మపండుని వాసన చూచిన ఆయనను తక్షకుడు అనేపాము పండులోంచి, ఉద్భవించి ఆయన ప్రాణం తీసేస్తుంది. ఆ విధంగా, ఉత్తర, అభిమన్యుల ప్రియపుత్రుడైన పరీక్షిత్ మహారాజు, తల్లి ఉత్తర, గర్భంలో ఉన్నప్పుడే కురుక్షేత్ర యుద్ధ సమయంలో అశ్వద్ధామచుబ్రహ్మాశిరోనామకాస్త్రం, ప్రభావానికి, గురికాకపోయినా, చివరకు తాను చేసిన తప్పుకు, తనకుతానే శిక్షను కొని తెచ్చుకున్న, మహాభారతి కథలో మహారాజుగా పురాణ ప్రసిద్ధుడుగా ప్రశస్తి పొందాడు. మరణానికి ముందే ఆయన ఎందరో మహర్షుల వద్ద జ్ఞానం భక్తిమార్గాల ఆచరణలొ పునీతుడై, మోక్షం పొందడం పరిహాసానికైనా మహాత్ముల జోలికి, వెళ్ళి హానిని కొనితెచ్చుకోకూడదు అనే లాంటి సందేశాన్ని, మానవ జాతికి తెలిపిన పుణ్యకథే పరీక్షితే జీవన చరితం, ఆసక్తిదాయకం.

యం.వి. రమణకుమారి



ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# ఉప్పల్,విశాఖలో మ్యాచ్‌లు

## బిసిసిఐ షెడ్యూలు

**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తోజరిగే మూడు వన్డేల సిరీస్‌లో జనవరి 18న జరిగే తొలి వన్డేకు హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియం వేదిక అవుతోంది. టి20 ప్రపంచకప్‌ముందు హైదరాబాద్ వేదికగా ఆస్ట్రేలి యాతోజరిగిన మ్యాచ్‌కోసం అభిమానులు ఎగబడ్డారు. టికెట్ల పంపి ణీపరంగా హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అశ్రద్ధతో తొక్కిసలాటజరిగింది. ప్రభుత్వం జోక్యంచేసుకునేవరకూ వెళ్లింది. నాలుగేళ్ల తర్వాత హైదరాబాద్ వేదికగా మ్యాచ్ జరగడంతో అభి మానులు పోటెత్తారు.ఈసారి అయినా హెచ్‌సిఎ ఏర్పాట్లు చూసుకో వాలి. అలాగే విశాఖపట్టణంలోకూడా ఒక మ్యాచ్‌జరుగనున్నది. ఐపి ఎల్‌ప్రారంభానికి ముందు ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో మార్చి 19న జరిగే రెండో వన్డేకు విశాఖ స్టేడియం వేదిక అవుతోంది. ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈమ్యాచ్‌జరుగుతుంది. వైజాగ్ వేదికగా మ్యాచ్‌జరిగి చాలా రోజులయింది. ఇక్కడ ఐపిఎల్ 2023 మ్యాచ్‌లు జరిగే ఛాన్స్‌లేకపోవడంతో మ్యాచ్‌కు అభిమానులు పోటెత్తే అవకాశం ఉంది.





# మూడో వన్డేకు కెప్టెన్ రోహిత్ దూరం!

**ఢాకా:** బంగ్లాచేఇతలో వరుసగా రెండు వన్డేల్లో ఓడి సిరీస్ చేజార్చుకున్న టీమిండియాకు మరో బ్యాడ్‌న్యూస్ అనే చెప్పాలి. బంగ్లాతో జరిగే మూడో వన్డే కు కెప్టెన్ రోహిత్ శర్మ దూరం అవుతున్నాడు. రెండో వన్డేలో ఫీల్డింగ్‌చేస్తూ గాయపడిన కెప్టెన్ స్కానింగ్‌లో బొటనవేలు డిస్‌లోకేట్ అయినట్లు తెలిపారు. కుట్లు వేసిన డాక్టర్లు నొప్పి తెలియకుండా ఇంజక్షన్లు ఇచ్చారు. బ్యాటింగ్‌కు దిగొద్దని కూడా వైద్యులుసూచించారు. అయినా గాయంతోనే పోరాడినా భారత్‌కు విజయం దక్కలేదు. దీనితో గాయం తీవ్రంగా ఉందని, మూడో వన్డేకు దూరం అవుతాడని హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ తెలిపాడు. వైద్యనిపుణులను కలిసేందుకు ముంబయి వెళతాడని చెప్పారు. బెంగళూరులోని ఎన్‌సిఎకు రోహిత్ వెళ్లనున్నాడు. కుల్దీప్‌సేన్, దీపక్ చాహర్‌సైతం సిరీస్‌నుంచి వైదొలిగినట్లు కోచ్ తెలిపాడు. రోహిత్ ఎంతో తెగువచూపించాడన్న ద్రవిడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడినట్లు తెలిపాడు. టెస్టుసిరీస్‌లో రోహిత్ ఆడే విషయం ఇపుడిపుడే చెప్పలేమని ద్రావిడ్ తెలిపాడు. టెస్టుసిరీస్‌కు కూడా ఇపుడు హిట్‌మ్యాన్ దూరం అవుతున్నట్లు స్పష్టం అవుతోంది. జట్టులో ఆటగాళ్లు గాయాలబారినపడటంపై రోహిత్ స్పందించాడు. పూర్తిగా ఫిట్‌లేని ఆటగాళ్లను ఆడించడం సరికాదన్న కెప్టెన్ ఎన్‌సిఎకి వెళ్లి సమస్య ఏమిటో గుర్తించాలన్నాడు. నూరుశాతం ఫిట్‌గా ఉన్న ఆటగాళ్లే దేశం తరపున ఆడాలన్నాడు. ఇపుడు అదేపరిస్థితి రోహిత్‌కు ఎదురయింది.



# బంగ్లాతో ఓటమిపై బిసిసిఐ ఆగ్రహం

## సీనియర్లతో సమీక్షకు నిర్ణయం

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌పర్యటనలో టీమిండియా వైఫల్యంపై బిసిసిఐ ఆగ్రహంతో ఉంది. పసికూన బంగ్లాదేశ్ చేతిలో రెండు మ్యాచ్‌లు ఓటమి పాలవుతుందని ఊహించలేదని బిసిసిఐ అధికారి ఒకరు పేర్కొన్నారు. టి20 ప్రపంచకప్ సెమీఫైనల్ ఓటమితోపాటు బంగ్లాదేశ్ తాజా ఓటములపై సమీక్ష నిర్వహించేందుకు బిసిసిఐనిర్ణయించింది. టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌తోపాటు ఎన్‌సిఎ డైరెక్టర్ వివిఎస్ లక్ష్మణ్, కెప్టెన్ రోహిత్‌వర్మ, విరాట్‌కోహ్లీలు ఈసమావేశంలో పాల్గొంటారని తెలిసింది.
టి20 ప్రపంచకప్ తర్వాతే ఈ సమావేశం ఉంటుందని అంచనావేసినా బిసిసిఐ ఆఫీస్ బేరర్లు బిజీగా ఉండటంతో కుదరలేదు. కానీ బంగ్లాదేశ్‌తో ఓటమితో అత్యవసరంగా సమావేశం కావడం ముఖ్యమని బిసిసిఐ భావించింది. పసికూన బంగ్లాచేతిలో టీమిండియా టోమి కావడం బోర్డు అధికారులను ఆందోళనకు గురిచేసినట్లు తెలుస్తోంది. బంగ్లాతో ఇంత చెత్తగా ఆడి ఓటమి పాలవుతుందని అసలు ఊహించలేకపోయామని బిసిసిఐ అధికారులు కొందరు పేర్కొంటున్నారు. టి20 ప్రపంచకప్‌లో దారుణంగా రోహిత్ విఫలం అయ్యాడు. టీమిండియా కూడా సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఓడి ఇంటిదారిపట్టింది. మరోసారి ఐసిసిటైటిల్‌లేకుండానే టీమిండియా వెనక్కివచ్చింది. దీనితో భారత క్రికెట్‌లో స్ప్లిట్‌కెప్టెన్సీ విధానాన్ని అమలుచేయాలని బిసిసిఐ భావిస్తోంది. రోహిత్‌శర్మను వన్డే, టెస్ట్‌ఫార్మాట్‌లకు పరిమితంచేసి హార్దిక్ పాండ్యను టి20 సారథిగా ఎంపికచేయాలనే వ్యూహంతో ఉంది.సమీక్ష అనంతరం వేర్వేరు కెప్టెన్ల విధానంపై తుదినిర్ణయం తీసుకుంటారు.

# రోనాల్డోను పక్కనపెట్టడంపై ప్రేయసి అసహానం!



**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో పోర్చుగల్ స్విట్జర్లాండ్‌జట్లమధ్య జరిగిన నాకౌట్ మ్యాచ్‌లో స్టార్‌ప్లేయర్‌క్రిస్టియానో రొనాల్డో బెంచ్‌కేపరిమితం అయ్యాడు. చివరిలో కాసేపుమాత్రమే మైదానంలోకి దిగాడు. ఈక్రమంలో పోర్చుగల్‌మేనేజర్ ఫెర్నాండో తీసుకున్న నిర్ణయంపై ఫ్యాన్స్ ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. రొనాల్డో స్థాయి ఆటగాడిని బెంచ్‌కే పరిమితం చేయడం ఏంటని నిలదీసారు. అయితే రొనాల్డో గ్రూప్‌దశలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లో కేవలం ఒక్క గోల్‌మాత్రమేచేసాడు. అదికూడా తొలిమ్యాచ్‌లో పెనాల్టీకిక్‌ను గోల్‌గా మలిచాడు. తర్వాత ఒక్కగోల్‌కూడాచేయలేదు. ఈ క్రమంలోనే నాకౌట్‌మ్యాచ్‌లో రొనాల్డోను పక్కనపెట్టి యువప్లేయర్ రామోస్‌ఐు పంపాడు. స్విట్జర్లాండ్‌పై అద్భుతంగా ఆడిన రామోస్ ప్రపంచకప్‌లో తొలి హ్యాట్రిక్‌సాధించాడు. పోర్చుగల్ 6:1 తేడాతో స్విట్జర్లాండ్‌ను చిత్తుచేసింది. కాగా రొనాల్డోను పక్కనపెట్టడంపై ఆతని ప్రేయసి జార్జీనా రెడ్రిగెజ్‌కూడా విమర్శిఇంచింది. తన ఇన్‌స్టాఖాతాలో పోస్టుపెడుతూ అభినందనలు పోర్చుగల్. 11 మంది ఆటగాళ్లు జాతీయ గీతం ఆలపిస్తుంటే అందరికళ్లుమాత్రం నీపైనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడు ఆడటాన్ని 90నిమిషాలపాటు ఎంజాయ్‌చేయలేకపోవడం ఎంత దురదృష్టం. ఫ్యాన్స్ నువ్వురావాలనికోరుతూ నిన్నుపిలుస్తూనే ఉన్నారు. నీస్నేహితుడు ఫెర్నాండో మరోసారి మా అందరికీ ఆనందాన్ని పంచాలని ఆశిస్తున్నా అని చేసిన పోస్టు ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది.

# మూడుదేశాల జట్లతో టీమిండియా ఢీ

## బిసిసిఐ కొత్త ఏడాదిలో బిజీషెడ్యూలు



**న్యూఢిల్లీ:** భారత్‌లోక్రికెట్ ఫాన్స్‌కు వచ్చే ఏడాది ఇక పండగేనని చెప్పాలి. ప్రస్తుతం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న విదేశీ సిరీస్‌ముగిసిన తర్వాత భారత జట్టు స్వదేశీ గడ్డపై వరుసగా శ్రీలంక, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్లతో జరిగే సిరీస్‌లలో ఆడుతుంది. తొలుత లంకజట్టుతోమూడు టి20లు మూడు వన్డే మ్యాచ్‌లు ఆడుతుంది. తర్వాత న్యూజిలాండ్‌తో మూడు టి20లు, మూడు వన్డే ఇంటర్నేషనల్‌మ్యాచ్‌లు ఆడుతుంది. పరిమిత ఓవర్ల సిరీస్ ఆడిన తర్వాత భారత్ తన దృష్టిని టెస్ట్‌క్రికెట్‌కు మళ్లిస్తోంది. ఆస్ట్రేలియాతో నాలుగు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కు ఆతిథ్యం ఇస్తుంది. వచ్చే ఏడాది అక్టోబరు నవంబరులో వన్డేప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఈక్రమంలోమూడుజట్లతో బిజి క్రికెట్ షెడ్యూల్ ఆటగాళ్లకు మంచి అనుభవం ఇస్తుందని జట్టుమేనేజ్‌మెంట్ భావిస్తోంది. టీమిండియా 50 ఓవర్ల ఆటలపైనే ప్రధానంగా దృష్టిసారిస్తుంది. న్యూజిలాండ్‌తో తొలి వన్డేమ్యాచ్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తుండగా ఆస్ట్రేలియాతో రెండో వన్డే వైజాగ్ వేదికగాజరుగుతుంది. శ్రీలంకతో జరిగే సిరీస్‌లో తొలిటి20 జనవరి మూడున ముంబైలోను, రెండో టి20 ఐదోతేదీ పూణెలోను, మూడో టి20 జనవరి ఏడోతేదీ రాజ్‌కోట్‌లో జరుగుతాయి. ఇక తొలివన్డే వచ్చే ఏడాది జనవరి పదిన గువాహతిలోను, రెండో వన్డే 12వ తేదీ కోల్‌కత్తా, మూడో వన్డే జనవరి 15న త్రివేంద్రంలో జరుగుతాయి. ఇక న్యూజిలాండ్‌తో తొలివన్డే జనవరి 18న హైదరాబాద్, రెండోవన్డే జనవరి 21న రాయ్‌పూర్,మ ఊడో వన్డే జనవరి 24న ఇండోర్‌లలోజరుగుతాయి. తొలి టి20 జనవరి 27న రాంచీ, రెండో టి20 జనవరి 29న లక్నోలోను, మూడో టి20 ఫిబ్రవరి ఒకటిన అహ్మదాబాద్‌లోను జరుగుతాయి. ఇక ఆస్ట్రేలియాతో తొలిటెస్టు ఫిబ్రవరి తొమ్మిదినుంచి 13వరకూ నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండోటెస్టు ఫిబ్రవరి 17నుంచి 21వరకూ ఢిల్లీ, మూడో టెస్టు మార్చి 1నుంచి ఐదువరకూ ధర్మశాల, నాలుగోటెస్టు మార్చి 9నుంచి 13వరకూ అహ్మదాబాద్‌లోజరుగుతాయి. అలాగే తొలివన్డే మార్చి 17న ముంబైలోను, రెండో వన్డే 19వ తేదీ విశాఖలోను, మూడోవన్డే మార్చి 22న చెన్నైలోనూ నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది.

# వేలంలోకి రాలేని ఐపిఎల్ స్టార్స్



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ కొత్తసీజన్ నిర్వహణకు సిద్ధం అవుతున్న బిసిసిఐకు వచ్చే ఐపిఎల్ సవాలుగానే మారుతోంది. మొత్తం 991 మంది ఆటగాళ్లలో కేవలం 87 మందిని మాత్రమే ఎంపికచేసుకోవాల్సిన పది ఫ్రాంచైజీలు ఇపుడు ఎవరెవరిని ఎంపికచేసుకుంటాయన్నదే ఉత్కంఠగా మారింది. ఇద్దరు టెస్టు ప్లేయర్లు మాత్రం మినీ వేలానికి రిజిస్టరుచేసుకోలేదు. గత సీజన్‌లో రూప.50 లక్షల కనీసధరకు ఛతేశ్వరపుజారాను సిఎస్కే కొనుగోలుచేసింది కానీ ఆసీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఛాన్స్ ఇవ్వలేదు. ఐపిఎల్ 2022 సీజన్‌కోసం జరిగిన మెగా వేలంలో మాత్రం పుజారాను చెన్నై పట్టించుకోలేదు. పుజారా చివరిసారిగా 2014 ఐపిఎల్‌లో ఆడాడు. గత రెండుసీజన్లలో వేలంలో కోటి కనీసధరతో వేలంలో పాల్గొన్న హనుమ విహారిని కూడా ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. చివరిసారిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున 2019లో ఆడాడు. మినీ వేలం కావడం, ఫ్రాంచైజీలవద్ద తక్కువ సొమ్ములుండటంతోపాటు యువ ఆటగాళ్లకు ఎక్కువప్రాధాన్యత ఇస్తుండటంతో వేలంలో పాల్గొనకపోవడమే మంచిదని ఈ టెస్టు స్పెషలిస్టులు భావించారు. వేలంలో పాల్గొని అమ్ముడుపోనిజాబితాలో చేరి పరువు నష్టపోవడంకంటే దూరంగా ఉండటమే మంచిదని పుజారా, విహారిలు నిర్ణయించుకున్నట్లు తేలింది. మొత్తం 991 మందిలో 200మందిని క్రోడీకరించి జాబితాచేస్తారు. డిసెంబరు 9 లోపు వేలంలో పాల్గొనే ఆటగాళ్ల తుదిజాబితాను సిద్ధంచేసి ఫ్రాంచైజీలకు అందచేస్తారు. టి20 ప్రపంచకప్ 2022లో సత్తాచాటిన బెన్‌స్టోక్స్, సామ్‌కరన్; కామెరూన్‌గ్రీన్ వంటి ఆటగాళ్లకు భారీ ధరపలికే అవకాశం లభిస్తోంది.

# డెట్ ఫండ్స్‌లోకి సిపిఎస్‌ఇల మిగులు నిధులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 8:** కేంద్ర ప్రభుత్వ సంస్థలు (సిపిఎస్‌ఇ) తమ దగ్గర ఉండే మిగులు నిధులను ప్రైవేట్ రంగ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలోని డెట్ స్కీముల్లో ఇన్వెస్ట్ చేసేందుకు కేంద్ర ఆర్థిక శాఖ అనుమతినిచ్చింది. సిపిఎస్‌ఇలు తమ పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యాన్ని పాటించేందుకు ఇది తోడ్పడనుంది. ఇప్పటి వరకూ ప్రభుత్వ రంగ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన స్కీమ్‌ల్లోనే సిపిఎస్‌ఇలు తమ మిగులు నిధులను ఇన్వెస్ట్ చేసేందుకు అనుమతులున్నాయి. తాజాగా దీనికి సంబంధించి మార్గదర్శకాలను పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం (దీపం) సవరించింది. మహారత్న, నవరత్న, మినీరత్న, సిపిఎస్‌ఇలు సెబి నియంత్రిత ఫండ్స్ నిర్వహించే డెట్ స్కీముల్లో పెట్టుబడులు పెట్టొచ్చని పేర్కొంది.



సిపిఎస్‌ఇలు, ఫండ్‌లు, ప్రైవేట్ రంగ బ్యాంకుల నుంచివచ్చిన అభ్యర్థనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు దీపం వివరించింది. నిర్వహణ వ్యయాలు, పన్నుల చెల్లంపులు, వర్కింగ్ కేపిటల్, వడ్డీలు, పెట్టుబడి వ్యయాలు మొదలైనవన్నీ పోగా సిపిఎస్‌ఇ దగ్గర ఉండే నిధులను మిగులు నిధులుగా పరిగణిస్తారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం మ్యూచువల్ ఫండ్స్‌తో పాటు ట్రేజరీ బిల్స్, గవర్నమెంట్ సెక్యూరిటీస్, టర్మ్ డిపాజిట్లు మొదలైన వాటిలో సిపిఎస్‌ఇలు ఇన్వెస్ట్ చేయొచ్చు.

# ఎరువుల సబ్సిడీ రూ.2.5 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ప్రభుత్వ ఎరువుల సబ్సిడీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.3- 2.5 లక్షల కోట్లకు పెరుగుతుందని పరిశ్రమల సంఘం ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఐ) అంచనా వేసింది. అయితే 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఈ బిల్లు 25శాతం తగ్గవచ్చని పరిశ్రమల సంఘం ఎఫ్ఎఐ తెలిపింది. గ్లోబల్ ధరల్లో తగ్గుదల దీనికి కారణం అవుతుందని పేర్కొంది. యూరియా స్థిర ధరను పెంచకపోవడంతో ఈ కర్మాగారాల మనుగడపై ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. పరిశ్రమ చాలా తక్కువ మార్జిన్‌లో నడుస్తోందని, ఇది ఈ రంగంలో కొత్త పెట్టుబడులకు ఆటంకం కలిగిస్తోందని కూడా సూచించింది. ప్రస్తుతం జరుగుతున్న రబీ సీజన్‌కు యూరియా, డిఎపితో తగినంత ఎరువులు అందుబాటులో ఉన్నాయని కూడా పరిశ్రమల సంఘం తెలిపింది. ఎఫ్ఎఐ ప్రెసిడెంట్ కెఎస్ రాజు పరిశ్రమకు సంబంధించి విలేకరుకు కొన్ని అంశాలు చెప్పారు. అవి ప్రభుత్వ ఎరువుల సబ్సిడీ ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2.3-25 లక్షల కోట్ల స్థాయికిపెరుగుతుందని అంచనా. అంతర్జాతీయంగా ఎరువులు, ముడిసరుకు ధరలు విపరీతంగా పెరగడం వల్ల అన్ని ఎరువుల ధరల పెరుగుదల ప్రభావం నుంచి దేశీయ రైతులను రక్షించేందుకు ఈ స్థాయి సబ్సిడీలు దోహదపడుతున్నాయి. 2021-22లో సబ్సిడీ భారం రూ.1.62 లక్షల కోట్లు. గత రెండేళ్లలో సహజవాయువు, ఎల్ఎన్‌జితో పాటు ఎరువులు, ఎరువుల ముడి పదార్థాలకు అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. కొన్ని ధరలు ఇటీవలి నెలల్లో తగ్గుముఖం పట్టాయి. అయితే మహమ్మారికి ముందు కాలం కంటే ఇప్పటికీ చాలా ఎక్కువగా ఉన్నాయి. డిఎపి అంతర్జాతీయ ధర ఏప్రిల్ 2021న టన్నుకు 555 డాలర్లు ఉంది. అయితే ఈ ధర జులై 2022 నాటికి 945 డాలర్లకు పెరిగింది. ఇది 2022 అక్టోబర్‌కు మళ్లీ 722 డాలర్లకు తగ్గింది. అలాగే ఫాస్ఫోరిక్ యాసిడ్ ధర ఏప్రిల్ 2021లో టన్నుకు 876 డాలర్లు ఉంది. 2022 జులై నాటికి టన్నుకు 1718 డాలర్లకు పెరిగింది. అయితే ఇది 2022 అక్టోబర్‌కు 1355 డాలర్ల స్థాయికి తగ్గింది. యూరియా విషయానికి వస్తే 2021 ఏప్రిల్‌లో టన్నుకు 400 డాలర్లు ఉంది. 2021 డిసెంబర్ నాటికి 1000 డాలర్లకు చేరింది. తాజాగా టన్నుకు 600 డాలర్లకు తగ్గింది. యూరియా స్థిర ధర, ఇంధన వినియోగ నిబంధనలు వంటి అంశాల్లో యూరియా పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రతికూలతలను పరిష్కరించాలి.



# ఫార్మాకు ఎగుమతి ప్రోత్సాహకాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** ఫార్మా తదితర ఉత్పత్తుల ఎగుమతులను ప్రోత్సహించే దిశగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పన్ను రీఫండ్ స్కీం ఆర్‌వొడిటిఇపిని రసాయనాలు, ఫార్మా, ఇనుము, ఉక్కు ఉత్పత్తులకు కూడా నిర్ధిష్టకాలం పాటు వర్తింపచేయాలని నిర్ణయించింది. ఈ యేడాది డిసెంబర్ 15 నుంచివచ్చే యేడాది సెప్టెంబర్ 30 వరకు ఈ రంగాలకూ ఆర్‌వొడిటిఇపి వర్తిస్తుంది. కొత్తగా చేర్చినవి కూడా కలిపితే పన్ను రీఫండ్ ప్రయోజనాలు దక్కు ఎగుమతి ఐటమ్‌ల సంఖ్య 8,731 నుంచి 10,342కు చేరుతుంది. స్కీమ్‌ను విస్తరించడం వల్ల 1000 కోట్ల రూపాయల మేర ఆర్థిక భారం ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. అక్టోబర్‌లో ఎగుమతుల వృద్ధి 16.65 శాతం మేర మందగించిన నేపథ్యంలో కేంద్రం నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.



# వివాదంలో చిక్కుకున్న జెట్ ఎయిర్‌వేస్!

**ముంబై, డిసెంబర్ 8:** నష్టాల ఊబిలో కూరుకుని వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు డబ్బు లేక దేశీయ విమానయాన సంస్థ జెట్ ఎయిర్‌వేస్ కుదేలైంది. జెట్ ఎయిర్‌వేస్ ఆస్తులను లిక్విడేషన్ చేయాలని కోరుతూ గత నెల చివర్లో నేషనల్ కంపెనీ ట్రిబ్యునల్‌ను జెట్‌ఎయిర్‌వేస్ క్యాబిన్ క్రూ అసోసియేషన్ ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది. కంపెనీని లిక్విడేషన్ చేయాలని అసోసియేషన్ తన దరఖాస్తును దాఖలు చేసింది. ఎయిర్‌లైన్‌కు చెందిన సుమారు 700 మంది క్యాబిన్ క్రూ సభ్యులు ఇందులో ఉన్నారు. రిజల్యూషన్ ప్లాన్ ఆమోదించబడినప్పటికీ, రూ.113 కోట్ల వేతన బకాయిలు తమకు ఇంకా అందలేదని అసోసియేషన్ ట్రిబ్యునల్‌కు తెలిపింది. ఈ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే అప్పుల ఊబిలో కూరుకుపోయిన విమానయాన సంస్థ ఆస్తులు విలువ మరింతగా క్షీణిస్తుందని వారు ట్రిబ్యునల్‌కు తెలిపారు. కొత్త యజమానులు జలాన్-కల్రాక్ కన్సార్టియం, రుణదాతల మధ్య మాజీ ఉద్యోగుల పెన్షన్ ఫండ్‌లలోకి ఎక్కువ డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉందా అనే దానిపై వివాదం తలెత్తిన తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. మాజీ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ఎన్‌సిఎల్‌ఎటి గతంలో ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కొత్త యాజమాన్యం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చని తెలుస్తోంది. అయితే ఈ వివాదంలో డిసెంబర్ 12న మరిన్ని విషయాలపై విచారణ జరుగుతుందని ఎన్‌సిఎల్‌ఎటి తెలిపింది. ఈ వివాదం తర్వాత కంపెనీ పునరుద్ధరణ ముందుకు సాగుతుందా లేక లిక్విజేట్ చేయబడుతుందో తెలియాల్సి ఉంది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 8:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. కీలక రాష్ట్రమైన గుజరాత్‌లో బిజెపి వరుసగా ఏడో సారీ అధికారాన్ని నిలబెట్టుకోవడం స్టాక్ సూచీలకు కలిసొచ్చింది. దీంతో వరుస నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ చివరికి 160 పాయింట్లు లాభపడి 62,570.68 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 48.85 పాయింట్లు పెరిగి 18,609.35 పాయింట్ల వద్ద నిలిచింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.41 వద్ద స్థిరపడింది. యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రాబ్యాంకు, విప్రో, బజాజ్ ఫైనాన్స్, డాక్టర్ రెడ్డీస్, టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కల్యాణ్ జ్యుయెల్లర్స్ 2023లో 52 కొత్త షోరూంలను తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. సంస్థ షేరు గురువారం 1.96 శాతం క్షీణించి రూ.107.70 వద్ద నిలిచింది. ఎల్ఐసికి ప్రైవేట్ వ్యక్తిని సిఇఒగా నియమించే యోచనలో ప్రభుత్వం ఉందన్న వార్తల నేపథ్యంలో స్టాక్ 1.05శాతం పెరిగి రూ.661.05కి చేరింది.



# రైల్వేల్లో భారీగా తగ్గిన డీజిల్ వాడకం..


**న్యూఢిల్లీ, డిసెంబరు 8:** రైల్వే లైన్ల విద్యుదీకరణతో రైళ్లలో డీజిల్ వినియోగం భారీగా తగ్గుతోందని కేంద్రం వెల్లడించింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 2020-21 ఆర్థిక సంవత్సరంలో 50 శాతానికిపైగా వినియోగం తగ్గినట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో ఆయన పేర్కొన్న వివరాల ప్రకారం, 2018-19లో రైల్వేల డీజిల్ వినియోగం 26,41,142 కిలో లీటర్లు ఉండగా, 2019-20 నాటికి అది 10.44 శాతం మేర తగ్గింది. అలాగే 2020-21 ఆర్థిక యేడాదికి దీని వినియోగం దాదాపు 50.29 శాతంమేర తగ్గడంతో 11,75,901 కిలో లీటర్లుగా ఉంది. ఈఇంధనం కోసం 2018-19లో రూ.18,587.14 కోట్లు ఖర్చు చేయగా, 2019-20లో రూ.16,377.60 కోట్ల ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. అయితే గత ఆర్థిక సంవత్సరం నాటికి డీజిల్ వినియోగానికి అయిన మొత్తం 11,435.70 కోట్ల రూపాయలకు తగ్గిందని మంత్రి పేర్కొన్నారు. విద్యుదీ కరణ ప్రాజెక్టులు పూర్తి కావడం రాష్ట్ర ప్రభుత్వాలు లేదా కేంద్ర మంత్రిత్వ శాఖల సంబంధిత విభాగాల నుంచి అనుమతులపై ఆధారపడి ఉంటుందని, అందువల్ల ఈ ప్రాజెక్టులు కచ్చితమైన సమయానికి పూర్తవుతాయని చెప్పడం సాధ్యంకాదన్నారు.



# వాణిజ్యం

## ట్విట్టర్ బ్లూ ఖాతాలకు 11 డాలర్లు !

**వాషింగ్టన్, డిసెంబర్ 8:** ట్విట్టర్ అధికారిక ఖాతాలకు ఇచ్చే బ్లూ టిక్ కోసం తీసుకొచ్చిన ప్రీమియం వెర్షన్ ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను సవరించనున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంస్థ అధిపతి ఎలాన్ మస్క్ తన బృందంతో సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఐఫోన్‌లో ట్విట్టర్ యాప్ ద్వారా చెల్లించే వారికి 11డాలర్లు, వెబ్‌సైట్ ద్వారా చెల్లించే వారి నుంచి 7 డాలర్లు వసూలు చేయాలని భావిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలను ఉటంకిస్తూ కథనం వెలువడింది. అయితే ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫామ్ ధరల మార్పుపై ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టతలేదు. ఐఒఎస్ ఆపరేటింగ్ సిస్టమ్ ద్వారా



డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌లకు చేసే చెల్లింపులపై 30 శాతం రుసుము విధించాలని యాపిల్ నిర్ణయించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలోనే ఐఫోన్ ద్వారా ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ తీసుకునే వారి నుంచి అధికంగా వసూలు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఛార్జీ ఎనిమిది డాలర్లుగా ఉంది. ప్రస్తుతానికి ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ సేవలు అందుబాటులో లేవు. ఎలాంటి తనిఖీ ప్రక్రియ లేకుండానే దీన్ని అందుబాటులోకి తీసుకురావడంతో చాలా మంది డబ్బు చెల్లించి మరీ ఇతర వ్యక్తులు, సంస్థల పేరిట నకిలీ ఖాతాలు తెరిచారు. దీన్ని అరికట్టడానికి కొన్ని మార్పులు చేయాలని ఎలాన్ మస్క్ నిర్ణయించారు. అప్పటి వరకు సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియను నిలిపివేశారు. తిరిగి ఎప్పుడు పునరుద్ధరిస్తారనే అంశాన్ని ఇంకా స్పష్టంగా వెల్లడించలేదు. మరోవైపు ఎలాన్ మస్క్ ఇటీవల ఆపిల్‌పై పలు ఫిర్యాదులను తెరపైకి తెచ్చిన విషయం విదితమే. ముఖ్యంగా ఇన్-యాప్ చెల్లింపులపై 30శాతం రుసుము విధించాలనే నిర్ణయంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.